




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 13-5-2025 పేజీలు: 19



## కోటిన్నర ఖర్చు చేస్తున్నా..

# కరుస్తున్నాయ్

- దాడులు చేస్తున్న శునకాలు
- భయాందోళనలో నగర వాసులు
- సుప్రీం నిబంధనల మేరకే పనిచేస్తున్నామంటున్న అధికారులు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

నగరంలో కుక్కలు చెలరేగుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట శునకాల దాడిలో పదుల సంఖ్యలో గాయపడుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. అయినా గ్రామ సింహాల దూకుడుకి జీవీఎంసీ అధికారులు మాత్రం అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కంటికి కనిపిస్తే చాలు కండలు పీకేస్తున్నాయి. చిన్నపిల్లలపై దాడి చేస్తూ తీవ్రంగా గాయపరుస్తున్నాయి. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్న పరిస్థితి ఏర్పడుతోంది. కొద్ది రోజుల క్రితమే అగనంపూడిలో బాలుడిపై కుక్కలు దారి చేసి గాయపరిచిన ఘటన భయభ్రాంతులకు గురిచేసింది. నగరంపై శునకం దాడి చేస్తోంది. రాత్రి పూట అయితే.. జనావాసం కంటే శునకాలే అధికంగా కనిపిస్తున్నాయి. పాఠశాలకు వెళ్లాలన్నా.. ఆరుబయట ఆడుకోవాలన్నా చిన్నారులు బిక్కుబిక్కుమంటున్న పరిస్థితి దాపురించింది. చీకటి పడితే చాలు పాదచారులు, ద్విచక్ర వాహనదారుల వెంటపడి మరీ తరుముతున్నాయి. వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందనీ వాటిని తొలగించాలని కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదులు ఇబ్బడి ముబ్బడిగా వస్తున్నా పట్టించుకోవడం



లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### నగరంలో ఇదీ పరిస్థితి

జీవీఎంసీ అధికారుల లెక్క ప్రకారం నగరంలో 2012లో ఉన్న వీధి కుక్కల సంఖ్య సుమారు 70 వేలు. ప్రస్తుతం ఇవి సుమారు లల న్నర ఉంటాయని చెబుతున్నా.. మొత్తం సంఖ్య రూ.2 లక్షలకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే వీటిలో 70 వేల కుక్కల వరకూ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. అంటే.. అధికారికంగా మరో 1.3 లక్షల కుక్కల వరకూ శస్త్ర చికిత్సలు చెయ్యాల్సిన అవసరం ఉంది. (తరువాయి 2వ పేజీలో)

## మంత్రి లోకేశ్‌ను కలిసిన

# వీఎంఆర్డీఏ ఛైర్మన్



**విశాఖపట్నం, మే 12, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ సోమవారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, బృహత్ ప్రణాళిక, ఎంఐజి బడ్జెట్ అపార్ట్మెంట్ హౌసింగ్ స్కీమ్ గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పలు సూచనలు చేశారు. భోగాపురం విమానాశ్రయం పూర్తయ్యే నాటికి విశాఖను అనుసంధానం చేసే రహదారులు అందుబాటులోకి తీసుకురావాలని, నగరంలోని పార్కులన్నీ అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.



**చిత్తశుద్ధితో అర్జీలను పరిష్కరించాలి** 8వ పేజీలో



# ప్రభుత్వ స్థలంలో 'ప్రైవేట్' కట్టడం

## నకిలీ పత్రాలతో సాగుతున్న నిర్మాణ పనులు?

- ఈ నిర్మాణం వెనకున్నది 'జనసేన' నేతలా?
- చోద్యం చూస్తున్న రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు

**విశాఖపట్నం, మే 12, మేజర్ న్యూస్:** విశాఖ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. అయితే అంతే వేగంతో అవినీతి కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున సాగిపోతున్నాయి. కూటమి ప్రభుత్వం ఆండతో గుట్టు చప్పుడు కాకుండా భూ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. అడ్డువచ్చిన అధికారులపై అధికార ధర్పాన్ని ప్రదర్శించి, భయపెట్టి వారిని వెనక్కి పంపిస్తున్నారు. దీంతో అధికారులు చేష్టలుడిగి మౌనం వహించాల్సి వస్తోంది. తాజాగా పెందుర్తి నియోజకవర్గంలోని చినముసిడివాడ గ్రామం సర్వే నంబర్ 113 లో సుమారు 250 చదరపు గజాలకు పైగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఒక వ్యక్తి ఆక్రమించుకొని అతిపెద్ద భవంతిని నిర్మిస్తున్నాడు. ఈ భూమికి సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటి ఆధారంగా నిర్మాణాన్ని నిర్భయంగా కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భూమి పూర్తిగా ప్రభుత్వ స్థలమని రెవెన్యూ , జీవీఎంసీ అధికారులు ధృవీకరిస్తున్నప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా భవన నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. నిర్మాణ పనులు ఆపేయమని అధికారులు ఇచ్చిన ఆదేశాలను కూడా నిర్మాణదారుడు పట్టించుకోకపోవడం గమనార్హం దీన్నిబట్టి ఈ భవనం నిర్మాణం వెనక పెందుర్తి నియోజకవర్గంలోని కొంత మంది పెద్ద తలకాయల జోక్యం ఉన్నట్టు తెలుస్తోంది. సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన ఈ స్థలాన్ని సదరు నిర్మాణదారుడు చేజిక్కించుకున్నాడు అంటే, ఆయనకున్న రాజకీయ పలుకుబడి ఎంత ఉందో అర్థమవుతోంది. అంతే కాదు ఒకరిద్దరు అధికారులు కూడా ఈ కబ్జా పర్వంలో నిర్మాణదారునికి సహాయ సహకారాలు అందిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. నిర్మాణదారుడు చూపిస్తున్న పత్రాలు చెల్లవని తాసిల్దార్ రికార్డులను పరిశీలించి మరీ చెప్పారు. అలాగే టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ఆ పత్రాలను పరిశీలించి అవి నకిలీవని నిర్ధారించారు. ఇద్దరు అధికారులు నకిలీ పత్రాలు అని నిర్ధారించిన తర్వాత కూడా బిల్డరు నిర్మాణ పనులకు కొనసాగిస్తున్నాడంటే ఆయన వెనుక పెందుర్తి నియోజకవర్గానికి చెందిన ఓ పెద్ద (తరువాయి 2వ పేజీలో)

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి: మేయర్ పీలా



**విశాఖపట్నం, మే 12, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 88 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను నిర్వహించాలన్న ఆదేశాల మేరకు జీవీఎంసీలో ప్రతి సోమవారం అధికారులు ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీను/ఫిర్యాదును క్షుణ్ణంగా అధికారులు పరిశీలించి ప్రజల సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవిఎంసి ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో స్వీకరించిన అర్జీలలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజా సమస్యల కు పరిష్కారం లభించడం లేదనే ఫిర్యాదులు ప్రజల నుండి రాకుండా అధికారులు, ఉద్యోగులు విధులు నిర్వహించాలని మేయర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 88 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 08, 3వ జోన్ కు 16, 4వ జోన్ కు 08, 5వ జోన్ కు 12, 6వ జోనుకు 11, 7వ జోన్ కు 01, 8వ జోన్ కు 08, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 23 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ద% అకౌంట్సు విభాగమునకు 09, రెవెన్యూ విభాగమునకు 07, ప్రజారోగ్య విభాగమునకు 07, పట్టణ ప్రణాళిక విభాగమునకు 43, ఇంజినీరింగు విభాగమునకు 18, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 03 కలిపి మొత్తంగా 88 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనరు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు పి.శివప్రసాదరాజు, చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి,డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, కృష్ణారావు, గోవిందరావు, శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, యుసిడి డిపిఓలు ఎం.వీ.డి ఫణి రామ్, ఎల్.సురేష్, విజయశంకర్, సివిఒ డా.ఎన్.కిషోర్, ఎ.ఎమ్.ఒ.హెచ్ డా.సునీల్ కుమార్, బయాలజిస్ట్ సాంబమూర్తి, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, ఆర్.ఎఫ్.ఒ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హిందీ సలహా సంఘం సభ్యునిగా

# ఆచార్య యార్లగడ్డ



**విశాఖపట్నం, మే 12, మేజర్ న్యూస్:** పద్మభూషణ్, ప్రఖ్యాత రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కేంద్ర వైద్య మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న హిందీ సలహా సంఘం సభ్యునిగా ఎంపికైనట్లు తెలిపారు.. హిందీ సలహా సంఘం కేంద్ర మంత్రిత్వ శాఖల హిందీ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తూ, భాషా పరంగా సమతుల్యతకు దోహదపడే విధంగా పని చేస్తుంది. ఇందులో మొత్తం పదిహేడు మంది సభ్యులు ఉండగా, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ఒక్కరు మాత్రమే దక్షిణ భారత దేశం నుంచి నియామకమయ్యారు.

## మేయర్‌ను సత్కరించిన జనసేన కార్పొరేటర్లు



**విశాఖపట్నం, మే 12, మేజర్ న్యూస్:** విశాఖ నగర మేయర్ గా ఎన్నికైన పీలా శ్రీనివాసరావును జీవీఎంసీ జనసేన ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి ఆధ్వర్యంలో జనసేన కార్పొరేటర్లందరూ జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో సోమవారం కలిసి ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా పూర్తి చేసి విశాఖ నగరాన్ని అభివృద్ధి పరచాలని వారు మేయర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అందరి సహకారంతో విశాఖ నగర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని అందుకు కార్పొరేటర్లు అందరూ సహకరించాలని జనసేన కార్పొరేటర్లకు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గోవిందరెడ్డి, పీతల మూర్తి యాదవ్, కందుల నాగరాజు, సాదిక్, లీలావతి, ఉషశ్రీ, సూర్య కుమారి, మేరీ జోన్స్, వంశీ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి వారం పురోగతి కనిపించాలి

## కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం, మే 12, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో చేపట్టే క్యాస్కెడింగ్, చెక్ డ్యాములు, కోకోనట్ ప్లాంటేషన్ పనుల్లో ప్రతి వారం పురోగతి కనిపించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నీటిపారుదల శాఖ ఈఈలు, డీఈఈలు, ఏఈఈలతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలో క్యాస్కెడింగ్, చెక్ డ్యాములను నిర్మిస్తున్నామని, చెరువులను చెక్ డ్యాములకు అనుసంధానించడం ద్వారా నీటి వనరులు అందుబాటులో ఉంటాయని అన్నారు. చెరువులు, చెక్ డ్యాములకు సంబందించిన పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 122 క్యాస్కెడింగ్ పనులతో పాటు చెక్ డ్యాములను మంజూరుచేసినప్పటికీ ఇంతవరకు పనులు ప్రారంభించక పోవడం పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్పంచుల తీర్మానంతో స్థానిక శాసనసభ్యులతో చర్చించి క్యాస్కెడింగ్, చెక్ డ్యాముల పనులు ప్రారంభించాలని తేల్చిచెప్పారు. ఈ పనులు చేపట్టడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ఇంత మంచి కార్యక్రమానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏఈఈల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని పనులు ప్రారంభమయ్యేలా చొరవ చూపాలని,ఈఈలు, డీఈఈలు సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఇకపై ప్రతి సోమవారం వీటిపై సమీక్షిస్తానని, ఆలోగా ప్రగతి కనిపించాలని తెలిపారు. ప్రతివారం పురోగతి సాధించాలని, రానున్న ఆరు వారాల్లోగా పనులు పూర్తిచేయాలని ఇంజినీర్లను కలెక్టర్ ఆదేశించారు. ఇచ్చిన లక్ష్యాలను నాలుగు వారాల్లో పూర్తిచేసిన వారికి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతిని ఇస్తామని కలెక్టర్ వివరించారు. ఈ ఏడాది నరేగాలో ఎకరాకు 60 కొబ్బరి మొక్కలు చొప్పున 5వేల ఎకరాల్లో కొబ్బరిని పెంచేందుకు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని, వాటికి సంబంధించి రిజర్వాయర్లు, ట్యాంకులను గుర్తించి కొబ్బరి ప్లాంటేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ కె.రామచంద్రరావు, నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్.అప్పల నాయుడు, ఇతర ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# కరుస్తున్నాయ్

### ఏటా రూ.కోటిన్నర కుక్కల కోసమే

ఐదేళ్ల క్రితం 70 వేల కుక్కలుండగా.. ప్రస్తుతం 2 లక్షలకు పైగా ఉన్నట్లు అంచనా. ఏటా 10 నుంచి 12 వేల వరకూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నప్పుడు ఐదేళ్లలో కుక్కల సంఖ్య పెరగకుండా తగ్గుతుంది. కానీ ఏకంగా రెంట్టింపు సంఖ్యలో పెరిగాయలంటే.. జీవీఎంసీ అధికారులు నియంత్రణ విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. జీవీఎంసీతో పాటు మరో సంస్థ కూడా ఈ యానిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమం నగరంలో జరుగుతోంది. ఒక్కో కుక్కకు శస్త్ర చికిత్స చేసేందుకు రూ.1200 వరకూ ఖర్చవుతుందని గ్రేటర్ అధికారులు లెక్కలు చెబుతున్నారు. ఇలా.. ఏడాదికి కుక్కల కోసం సుమారు రూ.కోటిన్నర ఖర్చు చేస్తున్నారు. ఇంత మొత్తంలో ఖర్చు చేస్తున్నా.. నగరంలో మాత్రం శునకాల బెడద తీరకపోవడం గమనార్హం.

### ఇలా చేస్తే ఎలా తగ్గుతాయ్..?

సాధారణంగా ఒక కుక్క కాన్పులో సుమారు 8 పిల్లల్ని కంటుంది. ఏటా టార్గెట్ పేరుతో 15 వేల కుక్కల వరకూ ఆపరేషన్లు చేస్తున్నారు. మిగిలిన కుక్కల్లో సగానికిపైగా ఆడకుక్కలు ఉంటున్నాయి. వచ్చే ఏడాది నాటికి వీటిలో సగం కుక్కలు పిల్లల్ని కంటున్నాయి. అంటే.. ఏడాది తిరిగేలోపు సుమారు 25 నుంచి 30 వేల కుక్కల వరకూ పెరుగుతున్నాయి. ఈ లెక్కన టార్గెట్ల పేరుతో సగం సగం ఆపరేషన్లు చేస్తున్నే కొద్దీ మరో 30 వేల కుక్కలు అదనంగా పెరుగుతూ వస్తున్నాయి. దీని ఫలితంగా కార్పొరేషన్ ఖజనాలో ఏటా కోటి రూపాయలు ఖర్చవుతుంటాయి. మరోవైపు శునకాల సంఖ్య పెరుగుతుంటుంది.

### సుప్రీంకోర్టు నిబంధనల మేరకు

శునకాల సమస్య తగ్గాలంటే వాటిని చంపాల్సిందేనన్న విధానాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. కుక్కల్ని చంపకుండా వాటికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసి పట్టుకున్న చోటే తిరిగి విడిచిపెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఏళ్ల తరబడి అలవాటు పడిన ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి కుక్కల్ని తీసుకెళ్లి విడిచిపెడితే.. అక్కడి పరిస్థితులకు అలవాటు పడక వాటి మానసిక స్థితి గతితప్పి పిచ్చికుక్కలా ప్రవర్తించి మనుషుల్ని కరిచే ప్రమాదముందని వైద్య నిపుణులు వెల్లడించడంతో.. సుప్రీంకోర్టు ఈతరహా ఆదేశాల్ని జారీ చేసింది. దీంతో.. వీధుల్లో కుక్కల్ని పట్టుకొని శస్త్ర చికిత్సలు నిర్వహించి తిరిగి అక్కడే పెడుతున్నారు. మరోవైపు... జంతు ప్రేమికులు సైతం తమకు అడ్డు తగులుతున్నారని జీవీఎంసీ సిబ్బంది చెబుతున్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు అక్కడి కుక్కల్ని తరిమేసేందుకు యత్నిస్తుంటే.. వివిధ జంతు ప్రేమికుల సంఘాలు తమ పనికి అడ్డుతగులుతున్నాయనీ ఫలితంగా ఏమీ చెయ్యలేని పరిస్థితిలో ఉన్నామని జీవీఎంసీ వెటర్నరీ సిబ్బంది చెబుతున్నారు.

# ప్రభుత్వ స్థలంలో 'ప్రైవేట్' కట్టడం

హస్తమే ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఈ బిల్డర్ కోర్టుకు వెళ్లి తన భవనాన్ని ఎవరు కూల్చడానికి వీలులేదని, ఈ భవనం జోలికి ఎవరు రావద్దని, ఫోటోలు తీయకూడదు అన్న ఆదేశాలతో కూడిన బోర్డును బిల్డింగ్ ముందు ఉంచారు. ఈ విషయాన్ని జీవీఎంసీ రెవెన్యూ అధికారుల వివరణ కోరగా, తాము కోర్టులో కౌంటర్ దాఖలు చేస్తామని చెప్తున్నారు. అయితే ఈ విషయమై బిల్డర్ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు. అత్యంత విలువైన స్థలాన్ని కబ్జా చేస్తూ నిర్మాణ పనులు సాగిస్తున్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధి ఎందుకు నిలువరించలేకపోతున్నారు? ఇటువంటి చర్యలు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తాయి అన్న ఆలోచన కూడా లేకపోవటం శోచనీయం. కొంతమంది జనసేన పేరు చెప్పుకొని ఇటువంటి నిర్మాణాలు సాగిస్తున్నారు. ఈ విషయాలు జనసేన అధినేతకు తెలిస్తే ఆయన స్పందన ఎలా ఉంటుందో కూటమిలోని చాలామంది నాయకులకు తెలిసే ఉంటుంది. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలను, ప్రభుత్వ స్థలాల కబ్జాలను ప్రోత్సహించకుండా రాజకీయ అధినేతలు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.




## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 26 ఫిర్యాదులు

**- భూమి సమస్యలను తక్షణం పరిష్కరించాలని అధికారులకు ఆర్డీవో ఆదేశం**



**నర్సీపట్నం టౌన్ , మే 12, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, భూమి ఇతర సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని నర్సీపట్నం ఆర్డీఓ వి వి రమణ అధికారులను ఆదేశించారు. ప్రజలు అందించే వినతులను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా భూ సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని కార్యాలయ సిబ్బంది తెలిపారు . కాగా సోమవారం నాటి కార్యక్రమంలో 26 ఫిర్యాదులు అందాయి. భూమి రీ సర్వే . సరిహద్దు తగాదాలు కొలతలలో తేడాలు వంటి అన్ని ఫిర్యాదులు దాదాపుగా భూ సమస్యలకు సంబంధించినవే కావడం విశేషం. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై జోనల్ కమిషనర్‌కి వినతి



**గాజువాక, మే 12 ,మేజర్‌న్యూస్:** గాజువాక జోన్ ప్రజా సమస్యలు పరిష్కరించాలని గ్రీవెన్స్ లో జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. సోమవారం నాడు జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో మంచినీటి, కుక్కలు, పందులు, లైట్లు , టిట్కో ఇల్లు తదితర సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి ఎం రాంబాబు మాట్లాడుతూ 65 వార్డు బాపూజీ కాలనీలో త్రాగటానికి మంచినీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రతిరోజు పావుగంటే మంచినీరు ఇస్తున్నారని ఈ సమస్య వెంటనే పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధముగా 69 వ వార్డు షీలా నగరంలో కుక్కల సమస్య తీవ్రంగా ఉందని ఆ సమస్య , అదేవిధంగా 72వ వార్డు 70 వార్డు 69 వ వార్డు 68వ వార్డు వీధిలైట్లు వెలగట్లేదని చీకట్లో ఉన్నారని దానివల్ల ముసలివారు చిన్న పిల్లలు ప్రమాదం జరుగుతున్నాయని తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కమిటీ కార్యదర్శి ఎం రాంబాబు ,జోన్ కమిటీ నాయకులు ఎల్ బంగారం నాయుడు, కెపి కుమార్ ,ఎస్ గణేష్, కె.వి రమణ, ఎం నాగేశ్వరావు, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## మారేపల్లిలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ సమావేశం



**దేవరాపల్లి, మే 12, మేజర్‌న్యూస్:** మండలం లోని మారేపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఆవు గడ్డ కన్నతల్లి ఆధ్వర్యంలో సోమవారం ప్రకృతి కార్యక్రమంలో భాగంగా ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కన్నతల్లి మాట్లాడుతూ ప్రతి రైతు వేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఉత్తమ రైతులు ఇద్దరికీ ఈ సమావేశంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ప్రభాకర్, సి సి, వి ఏ ఏ, ఎన్ఎఫ్ఏ నాగమణి, డివిజన్ ఇంచార్జ్ ఏ నాయుడు బాబు, యూనిట్ ఇంచార్జ్ చెల్లయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ద్వారా కీ శే. లాలం సూరిబాబుకు ఘననివాళి

**- రక్త దానం చేయండి మరొకరి ప్రాణం కాపాడండి: స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, మే 12, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీ 1వ వార్డులో టిడిపి సీనియర్ నాయకుడు స్వర్గీయ లాలం సూరిబాబు గారి మొదటి వర్ధంతిని పురస్కరించుకొని, 1వ మరియు 2వ వార్డుల తెలుగుదేశం పార్టీ వార్డ్ ఇంచార్జ్‌గానూ, తెలుగు యువత అధ్యక్షుడిగానూ సేవలందిస్తున్న లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, "పుట్టినరోజులు, మరియు ఇతర కార్యక్రమాలకు అనవసర ఖర్చులు చేయకుండా, ఇటువంటి సమాజపరమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశముంటుంది. ఇది ప్రతి ఒక్కరికి ఉన్న బాధ్యత" అని తెలిపారు. లాలం మురళీకృష్ణ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని, ఒకే వార్డులో 80 మంది యువకులు పాల్గొనడం అభినందనీయమని స్పీకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల రాజేష్ బాబు. కౌన్సిలర్ డబ్బిరు శ్రీకాంత్. కన్నూరు మోహన్. తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి వేతన అవకతవకలపై ధర్నా



**రావికమతం, మే 12, మేజర్‌న్యూస్:** మండలంలో చీమల పాడు పంచాయతీ లో ఉపాధి హామీ పథకం పనులలో అవకత వకలకు నిరసనగా వేతనదారులు మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. చీమలపాడు పంచాయతీలో వివిధ గ్రామాలకు చెందిన గిరిజన ఉపాధి కూలీలు మాట్లాడుతూ నిప్పులు చెరిగే ఎండలో చెమటలు కక్కుతూ పనిచేసినా రోజుకు 150 రూపాయలు మించి వేతనం గిట్టుబాటు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రోజుకు 300 రూపాయలు పైగా కూలి నిర్ణయిం చినప్పటికీ తమకు తక్కువ వేతనం రావడం వెనుక వి ఆర్ పి అవకతలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇళ్ల వద్ద కూర్చున్న బంధు వులకు,మిత్రులుకు కూడ పని ప్రదేశంలో పాల్గొన్నట్లు మస్టర్లు వేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయమై గ్రామంలో బహిరంగ విచారణ చేపట్టి వాస్తవాలు వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. వేతన దారుల నిరసనకు స్పందించిన , ఎండిఓ వెంకన్న బాబు, ఏపీవో చిన్నారావులు మాట్లాడుతూ గ్రామంలో విచారణ చేపట్టి వాస్తవాలు గుర్తిస్తామని తెలిపారు. అవకతవకలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు




**అచ్చుతాపురం, మే 12, మేజర్‌న్యూస్:** ఎలమంచి నియోజక వర్గం అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేక్ కటింగ్ చేసి, కార్యకర్తలకు స్వీట్లు పంచడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ రాజాన రమేష్ కుమార్, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు ఆడారి మంజు, జనపరెడ్డి నరసింగ రావు , లాలం రాము, వెదురువాడ గ్రామ సర్పంచ్ కొయ్య శ్రీను, లాలం రాజు,కర్రి రమణ,రాజన విజయ్, కాళ్ళ రాజబాబు, పతివాడ చిన్నయ్య నాయుడు,ఉల్లింగల సంతోష్, అడారి జగన్నాథరావు,దాసరి నర్సింగరావు,కట్టుమూరి చిట్టేశ్వరావు,రాయి శ్రీను, ధర్మిరెడ్డి రఘు, లాలం సురేష్,నియోజవర్గంలో నాలుగు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపర్తిలో ప్రభుత్వ భూములు ఆక్రమణలు తొలగింపు



**మునగపాక, మే 12, మేజర్‌న్యూస్:** మండలంలో గణపర్తి రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు 133 లో 2.59 సెంట్లు ప్రభుత్వ భూమిపై ఉన్న ఆక్రమణలు సోమవారం మండల తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ వి శేషుబాబు, రీ సర్వే డిటి పడాల్ రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలగించారు, ముందు జాగ్రత్తగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై పి ప్రసాదరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు, మండల తహసిల్దార్ ఆది మహేశ్వరరావుమాట్లాడుతూ ప్రభుత్వ భూములు కాపాడుకోవాల్సిన బాధ్యత మన రైతులు, ప్రజలు, పంచాయతీ, మీ అందరిపై ఉందని , ఈ ప్రభుత్వ భూమి కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలందరిది అని అన్నారు, ఈ కార్యక్రమంలో వీఆర్వోలు అశోక్, పవన్, వెంకట అప్పారావు, రాము, బిందు, సింహాచలం, రమణ, రమేష్, వీఆర్ఏలు శాంతి, సన్యాసిరావు, చిన్నా, పద్మ, శంకర్, గణేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుని బోధనలు ప్రపంచాన్ని మేల్కొల్పాయి

**దేవరాపల్లి, మే 12, మేజర్‌న్యూస్:** బుద్ధుడు బోధనలు ప్రపంచాన్ని మేల్కొల్పాయని, మానవుడు మానవుడిగా మనగలగాలంటే ఏం చేయాలో ఆయన బోధించాడని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అన్నారు. మండల కేంద్రంలోని రైవాడ అతిథి గృహం వద్ద సోమవారం మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో 2569వ సిద్ధార్థ గౌతమ బుద్ధుడు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుడు చిత్రపటం వద్ద రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రునాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం డిఈ ఆర్. సత్యం నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి బుద్ధ వందనం చేశారు. బుద్ధుడు తాత్విక చింతనలోనూ, మనోవిజ్ఞాన శాస్త్రంలోనూ, సమాజ సంక్షేమంలోనూ, మూలాలకు వెళ్లి, అంతకుముందు ఎవరూ చూడని, ఆలోచించని ఎన్నో విషయాలను మానవ కళ్యాణం కోసం అందించిన మహనీయుడు బుద్ధుడు అన్నారు. మనిషికే మహనీయుడుగా పట్టం కట్టిన ఆ మానవతావాది ప్రతిపాదించిన మార్గాన్ని అనుసరించడమే ఆయనకు అర్పించే అసలైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాలిబాబు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, దొగ్గ దేముడు నాయుడు, పూడి సత్యారావు, కాటిపాం సామాల



నాయుడు, అల్లు అబద్ధం, శెట్టి మంగరాజు, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నాయకులు సబ్బవరపు మాలిబాబు, కంచిమాల అప్పారావు, మచ్చ రామారావు, తెరపల్లి శ్రీరామ్, డేగల సుదర్శన్, సబ్బవరపు కొండలరావు, కాటపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూమి పరిరక్షణకు పిఎండిఎస్ కిట్లు పంపిణీ



బాడంగి, మే 12, మేజర్ న్యూస్: మండలంలోని భీమవరం గ్రామంలో "నవధాన్యాలు సాగు - నేలతల్లి బాగు" అనే నినాదంతో ఖరీఫ్ పంటల సాగుకు ముందు ప్రత్యేక కార్యక్రమం ను సోమవారం ఎం ఏ ఓ కే శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా రైతుల చేత భూమిని సారవంతంగా మార్చేందుకు పి ఎం డి ఎస్ (పలేకర్ మల్టీ డైమెన్షనల్ సీడ్) కిట్లు తయారు చేసి వాటిని పంపిణీ చేసారు ఒక ఎకరం భూమిలో వేయటానికి 10 కేజీల విత్తనాలు అవసరమవుతాయి అని ఆమె అన్నారు ఈ కిట్లలో తొమ్మిది రకాల ధాన్యాల విత్తనాలు ఉండగా, ఇవి భూమిలో సూక్ష్మ జీవాల పెరుగుదలకు తోడ్పడతాయని, భవిష్యత్తులో వేయబోయే పంటలకు మెరుగైన దిగుబడులు సాధించేందుకు సహాయపడతాయని మండల వ్యవసాయ అధికారిణి శిరీష వివరించారు. వానపాముల వృద్ధికి ఇది మంచి ఆహారంగా పనిచేస్తుందని, భూమికి గుడ్ ఫుడ్ ఇస్తే మన ఆరోగ్యం మెరుగుపడినట్లే భూమి ఆరోగ్యమూ మెరుగవుతుందన్నారు.రైతులు భూమిని పరిరక్షించుకోవడానికి, భవిష్యత్ తరం కోసం ఆరోగ్యవంతమైన వ్యవసాయం కొనసాగించేందుకు తప్పకుండా ఈ కిట్లను ఉపయోగించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు రాంబాబు, ఏపీ సీ ఎన్ ఎఫ్ స్టాఫ్ వి. తులసి , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై. ఈశ్వరావు గారు, ఐ సి ఆర్ పి సభ్యులు టి. కుమారి , ఇందిరా పాల్గొన్నారు.

## మూలనపడ్డ యస్‌డబ్లూ పీసీలు.!

**లక్షలాది రూపాయలు వృధా.. పర్యవేక్షణా లోపమే కారణం..**

**స్వచ్ఛాంధ్ర నిర్వహణ పై నీలి మేఘాలు.!**



మెరకముడిదాం, మే 12, మేజర్ న్యూస్: గ్రామాల్లో అమలు జరుగుతున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా యస్ డబ్లూ పీ సీ ల లో చెత్త సేకరణ పై నీలి మేఘాలు అలుముకున్నాయి. ఆ యస్ డబ్లూ పీ సీ లు ఇప్పుడు కంపు మొక్కలుతో వెక్కిరిస్తున్నాయి. యస్ డబ్ల్యూ పీ సీల్లో సంపద సృష్టి అంతా మిధ్య గానే మిగిలింది. అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. పేరు గొప్ప- ఊరు దిబ్బ అన్నట్లు యస్ డబ్ల్యూ పీ సీ ల్లో సంపద సృష్టి అన్నది ఉత్తుత్తి మాటలే అని తేలిపోయాయి. అధికారులు ఆర్భాటం తప్ప పనితనం లేదని ప్రస్తుత పరిస్థితులు రుజువు చేశాయి. మండలంలో గల 18 సచివాలయాల్లో కనీస సచివాలయాల్లో చెత్తను యస్ డబ్లూపీ సీ లకు తరలించే పనులు జరగడం లేదు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కు ప్రత్యేక విభాగం ఉండి కూడా ఈ కార్యక్రమం వెల వెల బోతుందంటే అధికారులు పని తీరు ఎట్లా ఉందో, ఇట్టే అర్థమయి పోతుంది. సమస్యలు రావడమే తరువాయి ఆ సమస్య ను సరి చేసే దాఖలాలు కనబడ లేదు. లక్షలు వెచ్చించి కట్టిన యస్ డబ్లూ పి సి లు వెల వెలా పోతున్నాయి. దానిపై చర్యలు తీసుకునే తీరిక సమయం మండల అధికారులకు లేకపోయింది. పారిశుద్ధ్యం పడకేసిన కారణంగా, స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర పేరుతో గ్రామాల్లో చెత్త లేకుండా, యస్డబ్ల్యూ పీ సీ లకు చెత్తను తరలించే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఖర్చు పెడుతున్న ప్రతి రూపాయి కూడా వృధా అవుతుంది. అన్నీ తెలిసే పారిశుధ్య కార్యక్రమంను నీరు గారుస్తున్న ఈ పథకంపై అధికారులు దృష్టి సారించాలని కోరుకుందాం.

## నేటి నుండి 3వ జాతీయ స్థాయి తైక్వాండో స్పారింగ్ టెక్నిక్ సెమినార్



నేటి నుండి 3వ జాతీయ స్థాయి తైక్వాండో స్పారిం గ్ టెక్నిక్ సెమినార్ విజయనగరం రాజీవ్ ఇండోర్ స్టేడియం నందు జరుగుతున్నదని నప్తా రాష్ట్ర కార్యదర్శి సి.ఎచ్.వేణుగోపాల్ రావు అన్నారు. ఇది న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ నిర్వహణలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ సెమినార్ కు ఆంధ్రా తమిళనాడు కేరళ మరియు తెలంగాణ నుంచి మొత్తంగా 120 మంది క్రీడాకారులు పాల్గొం టున్నట్లు తెలిపారు. ఈ సెమినార్ కు కోచ్ గా ఇరాన్ దేశం నుంచి అబ్బాస్ షేకి అనే వరల్డ్ ఛాంపియన్ షిప్ ప్లేయర్ రావడం జరిగిందని ఈ కార్యక్రమం 12 నుంచి 15 వ తారీకు వరకు నిర్విరామంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ కె పురుషోత్తం, తెలంగాణ తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి కె శ్రీహరి, నాప్తా వైస్ ప్రెసిడెంటు ఎస్ కే నాయబ్ రసూల్ , జాయింట్ సెక్రటరీ జగన్ మోహన్ రావు, ఈ సి మెంబెర్స్ శ్రీనివాసులు, సాయి బాబా పాల్గొంటున్నట్లు తెలిపారు.




# దద్దరిల్లిన మండల పరిషత్ కార్యాలయం

## జనసేన, తెదేపా నాయకుల తోపులాటలు, ఆహాకారాలు





- **రహదారి ఆక్రమణలతో అక్రమ కట్టడాలను తొలగించాలని జనసేన పట్టు**
- **మీరు కూడా ఆక్రమించలేదా అంటూ వైకాపా ప్రతిదాడులు**
- **ఎంపీపీ చాంబర్లో ఎంపీపీ కుర్చీని దిగజార్చి వారి కుటుంబ సభ్యులు ఆసీను రావడం పై ఎంపీడీవోకి ఫిర్యాదు చేసిన జనసేన**

పూసపాటిరేగ, మే12,మేజర్ న్యూస్: మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం జనసేన, వైకాపా నాయకులు మధ్య జరిగిన మాటల తోటలు చివరకు తోపులాట వరకు దారితీసింది. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎమ్మెల్యే లోకో నాగ మాధవి సమక్షంలో జరగగా సమావేశం చివరలో రెల్లివలస సర్పంచు అప్పలరాజు వైకాపా నాయకుడు పతివాడ అప్పలనాయుడు ఆర్ అండ్ బి రహదారిని ఆక్రమించారంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో అందుకు పతివాడ అప్పలనాయుడు ప్రతిస్పందించి ఆక్రమణ విషయంలో నేనే తప్పు చేయలేదని మిగిలి ఆక్రమణలు చూపించమంటూరా అంటూ మాట మాట పిరికి చివరికి తోపులాటకు దారితీసింది. సభ నుంచి ఎమ్మెల్యే వెళ్ళిపోతుండగా వారు వెనుక నుంచే జనసేన నాయకులు సమావేశ మందిరం నుంచి కిందకి దిగే సమయంలో ఎంపీపీ చాంబర్ వద్ద వైకాపా నాయకుడు పతివాడ శ్రీనివాసరావు కేకలు వేయడంతో జనసేన నాయకులు కూడా గొడవకు దిగారు. ఇక్కడ మాటలాడడానికి మీరెవరు అంటూ శ్రీనివాస రావు కోపంతో ఊగిపోతుండడంతో జనసేన నాయకులకు కూడా ఇక్కడ మాట్లాడటానికి నీకే అధికారం ఉందంటూ పతివాడ శ్రీనివాసరావు ఆవేశంతో ఊగిపోయారు. చివరికి తోపులాటకు దారి తీయడంతో మండల పరిషత్ అధికారి యంత్రంతో పాటు పోలీసులు రంగంలోకి దిగి శాంతింప చేసేందుకు నానా అవస్థలు పడాల్సి వచ్చింది. అప్పటికి ఇరువురి నాయకులు మధ్య ఆవేశం తగ్గకపోవడంతో జనసేన నాయకులను వేరే చోటుకు తరలించేందుకు మండల పరిషత్ యంత్రాంగం ప్రయత్నించగా ఎంపీపీ చాంబర్లో ఎంపీపీ మినహా ఎంపీపీ సీట్లో కూర్చునేందుకు వారి కుటుంబ సభ్యులు అనరులని, ఆ సీటులో కూర్చొని అధికారం ఎంపీపీ కుటుంబ సభ్యులకు ఎవరిచ్చారు అంటూ ఎంపీడీవోను జనసేన నాయకులు నిలదీశారు. అలాగైతే తాము ఒప్పుకోమంటూ జనసేన ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో రాధిక పై ఒత్తిడికి తీసుకువచ్చారు. ఎంపీడీవో రాధికాకు జనసేన నాయకులు రాతపూర్వకంగా ఫిర్యాదు కూడా చేశారు.

# 'సూర్య' కథనాలకు స్పందించిన యంత్రాంగం.!

## ఎం.రావివలస వీధిలో మురికి గుంట పరిశీలన

మెరకముడిదాం, మే 12, మేజర్ న్యూస్: ఎం.రావివలస గ్రామంలో చెరువును తలపించే విదంగా కొత్త వీధి మధ్యలో దర్శనమిస్తున్న మురికి గుంట పై మేజర్ న్యూస్ లో ఈనెల 11న " ఇది వీథా ! చేపల చేరువా! 12 న ఎక్కడ చెత్త అక్కడే. ఎత్తితే ఒట్టు!" అనే వరుస వార్తా కథనాలు ప్రచురితం అయిన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే ఆ వార్తా కథనాలకు మండల మంచినీటి విభాగం ఇంజనీరింగ్ అధికారి శివకుమార్, మండల పంచాయతీ విస్తరణ అధికారి ఇద్దెబోని. విశ్వనాథం లు స్పందించారు. కొత్త వీధి మధ్యలో చెరువును తలపించే విధంగా ఉన్న మురికి గుంటను సోమవారం పరిశీలించారు. మురుకు గుంటను పరిశీలిస్తున్న ఫోటోలను మేజర్ న్యూస్ విలేకరికి పంపించారు. సమస్య పరిష్కారం కొరకు తదుపరి చర్యలకు గ్రామ పంచాయితీ కార్యదర్శి కి భాద్యతలు అప్పగించినట్లు పంచాయతీ విస్తరణ అధికారి ఇద్దెబోని. విశ్వనాథం మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఇకనైనా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేనా! లేదా!



కథ మరలా మొదటికి వచ్చేనా ! కొద్ది రోజులు వేచిచూడాల్సిందే.




# అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం,మే12, మేజర్ న్యూస్:** అర్జీలు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అర్జీలు స్వీకరించారు. 119 అర్జీలు స్వీకరించగా ఇందులో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సర్వే అండ్ లాండ్ రికార్డులు, ఎపి హౌసింగ్, ఎపిఈపీడిసియల్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విభిన్న ప్రతిభా వంతులు, గ్రామీణాభివృద్ధి, వాటర్ రిసోర్సెస్, ఎడ్యుకేషన్, వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ట్రెజరీ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, దేవదాయ, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం, తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉండగా, ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. పెండింగులో ఉన్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు అర్జీలపై సమీక్షించుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ లో ఆర్డీఓలు, తహసీల్దార్లుతో టెలికాన్ఫరెన్స్, జిల్లా అధికారులుతో జిల్లా పరిషత్ లో నిర్వహించిన పిజిఆర్ఎస్ లో ఆయన మాట్లాడుతూ ద్వారా బియాండ్ యస్ఎల్ఎ, పెండింగ్ లో ఉన్న అర్జీలు, రీ ఓపెన్, ఆడిట్ పెండింగ్ లో ఉన్న వాటి పై సమీక్షిస్తూ అర్జీ దారుతో నేరుగా జిల్లా అధికారులే మాట్లాడి



తెలుగులో ఎండార్స్ మెంట్ వేసి నాణ్యమైన సమాధానం అర్జీదారులకు ఇవ్వాలని ఆదేశించారు. అధికారులు ఇచ్చే సమాధానంతో అర్జీదారులు సంతృప్తి చెందాలన్నారు. టెలికాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, తదితరులు ఉన్నారు. అనంతరం వివిధ శాఖల వద్ద రెవెన్యూ భూముల సమస్యలపై జిల్లా కలెక్టర్ చర్చించారు. సమస్య ఉన్నదీ లేనిది తెలియజేసే రిపోర్ట్ తెలియజేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య, గిరిజన సంక్షేమం, పోలీసు, పంచాయతీ రాజ్, డిపిఓ, ఎపిఐఐసి, మున్సిపాలిటీ, జాతీయ రహదారి, రహదారులు మరియు భవనాలు, ఎపిఈపీడిసియల్, ఇరిగేషన్, వంశధార, క్రీడలు, తదితర శాఖల సమస్యలు పై ఆయన అడిగి తెలుసుకొని సమస్యలు, ఉన్న లేకపోయినా రిపోర్టు అందజేయాలన్నారు.

## కళలకు వేదికగా "శ్రీ వాణి కళాక్షేత్రం"

### – స్థానిక ఎమ్మెల్యే గొండు. శంకర్



**శ్రీకాకుళం, మే 12, మేజర్‌న్యూస్:** కళలకు వేదికగా "శ్రీ వాణి కళాక్షేత్రం" నిలుస్తుందందని ఎమ్మెల్యే గొండు.శంకర్ అన్నారు. స్థానిక బాపూజీ కళామందిరంలో శ్రీ తాళపాక అన్నమాచార్యుల 617 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ జయంతి వేడుకలను ప్రారంభించి మాట్లాడుతూ కళలకు ప్రతిరూపం, శ్రీ తాళపాక అన్నమాచార్యుల జయంతి వేడుకలలో నన్ను కూడా భాగం చెయ్యటం వర్ణితారాహిత్యమన్నారు. శ్రీ వాణి కళాక్షేత్రం వ్యవస్థాపకులు దుంపల. ఈశ్వర రావు శ్రీకాకుళంలో కళలకు ప్రొత్సాహం అందించటంలో అందవేసిన చేయని, కళలను ప్రోత్సాహిస్తే నవతరానికి, భవిష్యత్ తరానికి కళలపై ఆసక్తి పెరుగుతుందని, అప్పుడే నిజమైన ఔత్సహిక కళాకారులు బయటకు వస్తారని, వారంతా శ్రీకాకుళంఘనకీర్తిని ఇనుమడింపజేస్తారన్నారు. అనంతరం పాల్గొన్న కళాకారులకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అందించి, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించి, కళలకు నా వంతు సహకారం మెండుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో భాగముగా సంచలనాత్మక ఎమ్మెల్యే గొండు శంకర్ కు అతిరధ మహారధులచే ఘనముగాసత్కరించి, సమస్యలపై తక్షణ పరిస్కారమందించే ఎమ్మెల్యేగా గొండు. శంకర్ నిలుస్తున్నారని, ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాణి కళాక్షేత్రం అధ్యక్ష సభ్యుల బృందం, శ్రీ తాళపాక అన్నమాచార్యుల అభిమాన బృందంతోపాటు, గొలివి.రాణి మోహన్, చిన్నారుల కళా బృందం, స్థానికులు వక్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

### – మున్సిపల్ కమిషనర్ రామారావు



**పలాస, మే12, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన. రామారావు కోరారు.సోమవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ఎస్)కార్యక్రమంలో ఆస్థి పన్ను పేరు మార్పు,డెత్ సర్టిఫికెట్లు,వితంతు పెన్షన్లు మరియు స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం కొరకు వంటి పలు సమస్యలపై మొత్తం 13 దరఖాస్తులు రాగా అందులో డెత్ సర్టిఫికెట్లు కొరకు-06,పెన్షన్ లు కొరకు-3,ఆస్థి పన్ను పేరు మార్పు కొరకు-3, పద్మనాభపురంలో స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం కొరకు - 1 దరఖాస్తు అందాయని,ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్క రించడం జరుగుతుంది అని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు.

## సత్యన్నారాయణ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే శిరీష



**పలాస, మే12, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలుపొందిన అనంతరం గౌతు శిరీష అన్నవరం శ్రీ సత్యన్నారాయణ స్వామి పుణ్యక్షేత్రాన్ని పతి సమేతంగా సోమవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారి మొక్కలు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల కు చెందిన పలాస నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు.పలాస నియోజకవర్గం అభివృద్ధి ప్రగతి పథంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా స్వామి వారిని కోరుకున్నట్లు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, తెదేపా పలాస నియోజవర్గ సమన్వయకర్త వై వెంకన్న చౌదరి కోరుకున్నట్లు తెలియజేశారు.

## డెన్ 4 బెల్ట్ అవార్డును అందున్నకున్న గౌతమ్‌కుమార్



**కోటబొమ్మాళి, మే 12, మేజర్‌న్యూస్:** సీని హీరో సుమన్ చేతులు మీదుగా సోమవారం విశాఖఫట్నంలో కరాటేలో డెన్ 4బెల్ట్ అవార్డును కోటబొమ్మాళి విద్యుత్ నగర్‌కు చెందిన సోమ గౌతంకుమార్ అందుకున్నారు. వికాస్ చీఫ్ పౌండర్ మల్లికార్జున గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో హీరో సుమన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ అవార్డులను పంపిణీ చేశారు. సామ గౌతమ్‌కుమార్ స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు సామ సంజీవరావు కుమారుడు. గౌతమ్‌కుమార్ అవార్డును అందుకోవడంతో గ్రామపెద్దలు, పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ఆకట్టుకున్న హెచ్.ఐ.వి పై వీధి నాటిక



**శ్రీకాకుళం / లావేరు, మే 12, మేజర్‌న్యూస్:** హెచ్ఐవి పట్ల సమాజంలో అందరికీ అవగాహన కలిగి ఉన్నప్పుడే వ్యాధి నిర్మూలన సాధ్యపడుతుందన్న సందేశాన్ని ఇస్తూ కళాకారులు ప్రదర్శించిన వీధి నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలూ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా లెప్రసీ ,ఎయిడ్స్,టీబీ నియంత్రణ విభాగం అధికారి నేతృత్వంలో స్వచ్చంద సంస్థలు అయి నటు వంటి లింక్ వర్కర్స్, కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉదయం 7.00 గంటల నుండి 8.00 గంటల వరకు లావేరు మండలం, బుడుమూరు గ్రామంలో సంత వద్ద శ్రీనివాస కళా బృందం వారి చే వీధి నాటక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. హెచ్ఐవి సోకిన వ్యక్తుల పట్ల వివక్ష చూపకూడదని, వారిని ముట్టుకున్న, వారు తిన్న కంచంలో మనం తిన్నా, వారి బట్టలు మనం వేసుకున్న వారికున్న హెచ్ఐవి మనకి సోకదని కళాకారులు నాటికలో చూపించారు. అటువంటి వారిని మనలో ఒకరిగా చూడాలి తప్పితే వారికి పట్ల వివక్ష చూపకూడదన్నారు. హెచ్ఐవి ఏఏ విధంగా సోకే అవకాశం ఉందో కళాకారులు నాటికలో వివరించారు. అనుమానం ఉంటే ప్రతీ ఆస్పత్రిలో ఉన్న ఐసీటీసీ సెంటర్కు వెళ్లి రక్త పరీక్ష చేసుకోవడం ద్వారా మనకు హెచ్ఐవి సోకిందో లేదో తెలుసుకోవచ్చున్నారు. హెచ్ఐవి సోకిందని తెలిస్తే ఏఆర్టీ సెంటర్ కి వెళ్లి డాక్టర్ ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడి, ఎక్సర్సైజులు చేస్తూ, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా అందరిలాగే హ్యాపీగా ఎక్కువ కాలం జీవించవచ్చున్నారు. గర్భిణీ అయిన తల్లి తన బిడ్డకు హెచ్ఐవి సోకకుండా కాపాడుకోవాలంటే నెవర్ పిన్ సిరప్ ని వాడుతూ బిడ్డకు హెచ్ఐవి శోకకుండా కాపాడుకోవచ్చునని, అదే విధంగా 1097 టోల్ ఫ్రీ మరియు HIV/AIDS ACT 2017 విషయాలపై కళాకారులు నాటికలో చూపించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 400 మందికి HIVS పైన అవగాహన కల్పించారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 12, మేజర్ న్యూస్:** కురుపాం మండలం, ధర్మలక్ష్మీపురం గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువకులు తరచూ క్రికెట్, వాలీబాల్ ఆటలు ఆడాలని, వ్యాయామం చేయాలని సూచించారు. క్రీడల్లో గెలుపు, ఓటమిలు సహజమని, అందరు కూడా సోదర భావంతో మెలగాలని అన్నారు. ఆటలతో పాటు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అంతకుముందు ఇరు జట్లు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులకు ఎమ్మెల్యే 10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రదీప్, శంకర్, లోవరాజు, దుర్గారావు, నీలకంఠాపురం సబ్ ఇన్స్పెక్టర్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మె నోటీసు



**గుమ్మలక్ష్మీపురం, మే 12 మేజర్ న్యూస్:** ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భద్రగిరి ఐసిడిఎస్ అంగన్వాడి ఉద్యోగులు సోమవారం సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు టి. సత్యవతి, వై. కస్తూరి మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టి కి పలుమార్లు కనీసం పట్టించుకోవడంలేదని అన్నారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మెనూ చార్జీలు పెంచాలని, అదనంగా హెల్పర్ల నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండంగి రమణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియమకాలపై చర్యలు తీసుకోండి



**పాలకొండ, మేజర్ న్యూస్:** నగర పంచాయతీలో అవినీతి అక్రమాల నియమ కాలపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఆయన సబ్ కలెక్టర్ కు అందజేశారు ఈ సందర్భంగా రమేష్‌బాబు సబ్ కలెక్టర్ వారితో మాట్లాడుతూ పాల కొండ నగర పంచాయతీలో అడ్డగోలుగా ఔట్సోర్సింగ్ ఉద్యో గాలు నియమిస్తూ తప్పుడు ధ్రువపత్రాలను సృష్టించి పైగా కోర్టులో పెండింగ్లో ఉన్న ఉద్యోగానికి సంబంధించి లక్షలాది రూపాయలను బేరాలను కుదుర్చుకొని అమ్ముతున్నారని వీటి పై సమగ్రమైన విచారణ జరిపి అవినీతికి పాల్పడుతున్న అధికారులను విచారించి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు,అందుకు స్పందించిన సబ్ కలెక్టర్ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఉద్యోగాన్ని అమ్ముకున్నారు... చేతులు మారిన లక్షలాది రూపాయలు



- **నిబంధనలకు తిలోదకాలు**
- **కలెక్టర్‌కు ఫిర్యాదుతో వెలుగులోకి**

**పార్వతీపురం, మే 12, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా...పాలకొండ నగర పంచాయతీ అక్రమాలకు అడ్డాగా నిలయంగా మారింది ఏసీబీకి కమీషనర్లు,మరియు సిబ్బంది అవినీతి చేస్తూ పట్టుబడుతున్న నగర పంచాయతీలో పనిచేస్తున్న ఉద్యోగుల తీరు మాత్రం మారడం లేదు మరో అవినీతి వ్యవహారం బట్టబయలు అయింది పాలకవర్గానికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా ఔట్సోర్సింగ్ ఉద్యోగి నియామకంలో నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ లక్షల్లో అమ్ముకున్న ఘటన బయటపడింది సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ కు మరియు జెసి శోభికాకు పాలకొండకు చెందిన సామాజిక కార్యకర్త,ఆర్టిఐ యాక్టివిస్ట్,దుంపల రమేష్ బాబు(చిన్ని) గతంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తూ సస్పెండ్ అయిన కొనపల వీరభద్రరావు వేరువేరుగా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం బయటపడింది, లక్షలలో బేరం కుదుర్చుకుని పాలకొండ నగర పంచాయతీలో శానిటరీ వర్కర్ (అవుట్సోర్సింగ్) పోస్ట్ ఖాళీగా ఉన్నది 2022 సెప్టెంబర్ 22వ తేదీన సానిటరీ వర్కర్ గా పనిచేస్తున్న వీరభద్రరావు ఏసీబీకి చిక్కారు దీంతో ఉన్నత అధికారులు ఆయనను సస్పెండ్ చేశారు అప్పటినుంచి ఆయనపై కేసు కోర్టులో కొనసాగుతూ ఉన్నది ఈ ఉద్యోగం సైతం ఖాళీగానే ఉండడంతో,అక్రమార్కుల కన్ను పడింది అధికారులతో కలిసి ఇద్దరూ కౌన్సిలర్స్ ఈ పోస్టును అమ్మకానికి పెట్టారు పట్టణంలోని పదవ వార్డుకు చెందిన మాజీ వాలంటీర్ బలగ రాంబాబు ను ఈ పోస్టులో నియమిస్తూ నియామక పత్రాలు అన్ని సిద్ధం చేశారు ఆయన వద్ద నుంచి ఐదు లక్షల వరకు బేరం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది పాలకవర్గం ఆమోదం పొందినట్లు ఫైల్ సైతం తయారు చేసి నేడు రేపు ఉద్యోగం ఆర్డర్ ఇచ్చేందుకు సన్నద్ధం సైతం అయ్యారు వాస్తవానికి ముందుగా ఉద్యోగ నియమకానికి నోటిఫికేషన్ సైతం ఇవ్వాల్సి ఉంది అనంతరము కౌన్సిల్లో సభ్యుల ఆమోదం పొందాల్సి ఉంది ఇవి ఏమీ లేకుండానే ఫోర్జరీ ఫైలు తయారుచేసి ఉన్నత స్థాయి అధికారులకు నివేదించారు దీనితోపాటు గతంలో పనిచేసే ఏసీబీకి చిక్కిన వీరభద్రరావు సైతం కోర్టులో కేసు వేయడంతో అది పెండింగ్ లో ఉన్నది అవన్నీ పరిష్కారం కాకముందే లక్షల్లో బేరం కుదుర్చుకుని ఉద్యోగ నియామకం చేపడుతుండంతో నగర పంచాయతీ అవినీతి దండ మరో మారు వెలుగు చూసింది ఈ అక్రమ నియమకాన్ని నిలుపుదల చేసి ఇందులో చేతివాటం ప్రదర్శించిన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటే దుంపల రమేష్ బాబు తన ఫిర్యాదులో పేర్కొన్నారు, ఈ అంశంపై పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ స్పందించారు ఈ ఉద్యోగం నియమకంపై విచారణ చేపట్టాలని సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డికి నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్టు ఫిర్యాదు చేసిన వ్యక్తులకు సమాచారం అందింది దీంతో అవినీతి వ్యవహారం బట్టబయలు అయ్యే అవకాశం ఏర్పడింది ఈ అడ్డగోలు నియమకంపై రానున్న నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో పలువురు సభ్యులు అధికారులను ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## ఎంపీడీవో రాధికకు ఫిర్యాదు చేసిన జనసేన జనసేన ప్రజా ప్రతినిధులు



**పూసపాటిరేగ, మే12, మేజర్ న్యూస్:** మండల పరిషత్ ఛాంబర్ లో ఉన్న ఎంపీపీ కుర్చీని ఎంపీపీ కే పరిమితం చేయాలని, ఆ కుర్చీపై ఎంపీపీ కుటుంబ సభ్యులకు కూర్చుంటే తామెంత మాత్రము ప్రోత్సహించేది లేదని జనసేన ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో రాధికాకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో జనసేన నాయకులతో పాటు వైకాపా ప్రజా ప్రతినిధులకు మాట మాట పెరిగి చివరికి ఎంపీపీ కుర్చీ వరకు గొడవలు తారాస్థాయికి పెరిగాయి. దీనితో జనసేన ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో రాధిక ను కలిసి ఎంపీపీ చాంబర్లో ఎంపీపీ మినహా వారి కుటుంబ సభ్యులు కూర్చుంటే ఆ కుర్చీ కి కళంకితం తెచ్చినట్లేనని, ఆ కుర్చీకి తగిన గౌరవాన్ని కల్పించాలంటూ ఎంపీడీవో వద్ద జనసేన ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎంపీపీ చాంబర్లో ఎంపీపీ లేనప్పుడు ఆ గదికి తాళాలు వేసి ఉంచాలని, ఆ చాంబర్లో వారి కుటుంబ సభ్యులు వచ్చి ఎంపీపీ సీట్లో కూర్చున్న పాము ఎంత మాత్రము ఒప్పుకొనేదే లేదని ఈ సందర్భంగా ఎంపీడీవో వద్ద జనసేన ప్రజా ప్రతినిధులు తమ మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన ప్రజాప్రతినిధుల్లో కొవ్వాడ, వెంపడం, రెల్లివలస, బత్తివలస సర్పంచులు కోట్ల రఘు, పిన్నింటి కుమార్, ఇజ్రోతు అప్పలరాజు, వెంకటప్ప డు, జనసేన నాయకులు పతివాడ శ్రీనివాసరావు, ఇజ్రోతు ఈశ్వర రావు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## పిడుగుపాటుకు 11 గొర్రెల మృతి



**సీతానగరం మే 12 మేజర్ న్యూస్:** మండలంలోని సుభద్ర సీతారాంపురం గ్రామానికి చెందిన పి నిలయ్య చెందిన 11 గొర్రెలు సోమవారం సాయంత్రం పిడుగు పడడంతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది వివరాలకు వెళ్తే గొర్రెలను మేతల కొరకు పొలాలకు తోలుకొని వెళ్ళగా సాయంత్రం తిరిగి వచ్చే సమయంలో ఉరుములు మెరుపులతో ఒక్కసారిగా గొర్రెల మంద దగ్గర పిడుగు పడటంతో 11 గొర్రెలు మృతి చెందాయి . సుమారుగా 1,50,000 రూపాయల వరకు నష్టం వాటిని గొర్రె అయిన ఆయన తెలియజేశారు . మృతి చెందిన గొర్రెలకు ప్రభుత్వము ఆర్థిక సహాయం అందించాలని కోరారు. మృతి చెందిన గొర్రెలకు పశువైద్యాధికారి రామారావు శవపంచినామా నిర్వహించారు .

## ఆక్రమణలు తొలగింపునకు చర్యలు



**రామభద్రపురం, మే 12 ( మేజర్ న్యూస్):** మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు బుధవారం నుంచి ఆక్రమణలు తొలగించనున్నామని తహసీల్దార్ ఆకుల సఎలోచనారాణి తెలిపారు. ఇప్పటికే ఆక్రమణలు చేసుకున్న స్థలాల్లో రెడ్ మార్కు ఏర్పాటు చేశామని అన్నారు. రోడ్డు మధ్య నుంచి 50 అడుగులు ఇరువైపులా తొలగిస్తామని తెలిపారు. ఈ రోడ్లు ఆక్రమణ కారణంగా ట్రాఫిక్కు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న దృష్ట్యా ఆర్ అండ్ బి, పోలీసు అధికారులతో మాట్లాడి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దీనికి వ్యాపారులు సహకరించాలని కోరారు. ఇప్పటికే జేసీబీల ద్వారా తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# నేటి నుండి గ్రామ దేవత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**గుమ్మలక్ష్మీపురం, మే 12, మేజర్ న్యూస్:** భక్తుల కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే తల్లి. వత్తాడ దొరల ఇంట పుట్టిన కల్పవల్లి శ్రీ శ్రీ వేపారమ్మ తల్లి ఉత్సవాలు గుమ్మలక్ష్మీపురం గ్రామంలో సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు గ్రామ సర్పంచ్ బొత్తాడా గౌరీ శంకర్రావు, అలాగే గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు సుమారుగా 3 నెలల నుంచి విశ్వ ప్రయత్నాలు చేస్తూ అనేక సార్లు సమావేశాలు నిర్వహిస్తూ వివిధ కమిటీలు ఏర్పాటు చేస్తూ అనేక కోణాల నుంచి ఆలోచిస్తూ వివిధ వర్గాల ఆలోచనలను మిళితం చేస్తూ అందరి అభిప్రాయం మేరకు ఈ ఉత్సవాలను గుమ్మలక్ష్మీపురం లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఏడేళ్ల తర్వాత నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల నిర్వహణకై 12 నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మహిళలతో ఏడు కమిటీలను కూడా ఏర్పాటు చేయటం జరిగింది. ప్రతి కాలనీకి మహిళ ప్రతినిధులను ఎంపిక చేసుకొని వారి ద్వారా ఘటాల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగింది. ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించేందుకు వివిధ వర్గాల అభిప్రాయాలను తీసుకొని ఉమ్మడిగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇప్పటికే తల్లికి చల్లదనం కార్యక్రమం నిర్వహించి, అలాగే గ్రామంలో ఉజ్జీడితోలే కార్యక్రమం, గ్రామ కట్లు అదే విధంగా పోతురాజు ఆలయ ప్రతిష్ట తదితర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

అంతేకాకుండా హైదరాబాద్ కు చెందిన(గుమ్మలక్ష్మీపురం గ్రామ నివాసి) శ్రీమంతుడు శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో సుమారు ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేసి అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా ఊరి చివరన ఉన్న శ్రీ నూకాలమ్మ తల్లి ఆలయాన్ని కూడా నిర్మించటం దాదాపు పూర్తయింది.



**గ్రామదేవతగా తల్లి అవతరణ:** క్రీస్తుపూర్వం 1800 సంవత్సరంలో ఏజెన్సీకి ప్రధాన కేంద్రమైన గుమ్మలక్ష్మీపురం గ్రామంలో దొరల కుటుంబానికి చెందిన ఇద్దరు అమ్మాయిలు జన్మించారు. వారిలో పెద్దావిడ వేపారమ్మ, చిన్నామె లచ్చుమ్మ. అప్పటి బ్రిటిష్ వారి పరిపాలనలో జమీందారుగా ఉన్న శ్రీ బలభద్ర రాజును గుమ్మలక్ష్మీపురానికి పక్కనే ఉన్న వత్తాడ గ్రామానికి అప్పట్లో సామంత రాజుగా ప్రకటించారు. అనంతరం జరిగిన మార్పుల్లో దొరల కుటుంబంలో ఉన్న ఇద్దరు అమ్మాయిలలో వేపారమ్మ గుమ్మలక్ష్మీపురంలో, రెండవ అమ్మాయి లచ్చుమ్మ వత్తాడలో స్థిరపడ్డారు. కాలక్రమీన వీరిద్దరూ గ్రామ దేవతలుగా అవతరించి ఆయా గ్రామాల భక్తులతో దేవతలుగా కొనియాడ బడుతూ పూజింపబడుతున్నారు. ఇది చరిత్ర చెప్పిన ఒక మధురస్మృతిగా ఆనాటి కొందరు పెద్దలు చెప్తారు.

**ప్రథమ పూజ సాంప్రదాయం:** గ్రామ దేవత పండుగలు ప్రారంభించిన తొలి రోజు స్థానిక గ్రామ పెద్దలతో పాటు దొరల కుటుంబ సభ్యులను కలుపుకొని సాంప్రదాయ వాయిద్యాలను మోగించుకుంటూ అమ్మవారి పాదాలు తెచ్చేందుకు బయలుదేరుతారు. దానికి ముందుగా వారికి కబుర్లు అందించి ఆ రోజు అత్తవారింట్లో ఉన్న తల్లికి పిలుపు చేస్తారు. అనంతరం సాంప్రదాయ వాయిద్యాలను మోగించి అమ్మవారి పాదాలు తెచ్చేందుకు బయలుదేరుతారు. అనంతరం తొలి పండుగ పూజలు ప్రారంభమవుతాయి. గుమ్మలక్ష్మీపురం గ్రామంలో పుట్టి ఇక్కడే కాలం చేసి గ్రామ దేవతగా అవతరించిన వేపారమ్మను నాలుగు తరాలు నుండి తమ ఇలవేల్పుగా కింతల వారి కుటుంబం, అలాగే పెద పెంకి వారి కుటుంబం అమ్మవారిని కొలుస్తూ పూజలు జరిపిస్తారు. అందుకు ప్రధానంగా అమ్మవారికి ఒక నివాస స్థలం ఉండాలని భావించి 1890లో గుమ్మలక్ష్మీపురం గ్రామంలో కింతలి సాంబన్న గుడిని కట్టించారు. అప్పటినుండి చరిత్రలో వంశపారంపర్యంగా నాలుగవతరంగా ప్రస్తుతం అమ్మవారిని కింతల వారి కుటుంబాలు కొలుస్తూ వారి యొక్క స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమ్మ వారి పండుగలు మొదట తల కెత్తుకున్న పాల జంగిడి, ఘటాలు కింతల వారి ఇంటి నుండి బయలుదేరి అనంతరం గ్రామ బారికి ఇంటికి వెళ్లి పూజలు అందుకున్న అనంతరం తిరువీధి పర్యటనను ప్రారంభిస్తారు. ఇలా తొమ్మిది రోజులపాటు ఘటాలు కొనసాగడం ఆనవాయితీ గా వస్తున్న ఆచార సంప్రదాయం. అలాగే అమ్మవారి పూజ స్థలంగా పూర్వీకులు నిర్ణయించిన గ్రామ పెద్ద స్వర్గీయ పెద్ద పెంకి లక్ష్మనాయుడు గారి వంశస్తుల ఇంటి ఆవరణలో నిర్వహిస్తారు. ఎందుకంటే ఆ పరిసర ప్రాంతాల్లో తల్లి నివాసం ఉండేదని పెద్దలు చెప్తారు. అనేక సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ అమ్మవారి ఉత్సవాలను తిలకించేందుకు పరిసర గ్రామ ప్రజలుతో పాటు ప్రతి కుటుంబము నకు బంధువులు భారీగా తరలివస్తారు.

**ఈ ఏడాది పకడ్బందీగా ఏర్పాట్లు :** ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ తల్లి పండగలను పకడ్బందీగా నిర్వహించేందుకు గ్రామ సర్పంచ్ మరియు ఉత్సవ కమిటీ అనేక ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన స్థానిక కురుపామ్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోక జగదీశ్వరిని ప్రత్యేక అతిథిగా ఆహ్వానిస్తూ వారి యొక్క సూచనలు కూడా తీసుకుంటూ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.

గ్రామ సర్పంచ్ బి. గౌరీ శంకర్రావు ప్రజలందరిని కలుపుకుంటూ యువకుల అన్ని వర్గాల సహకారాన్ని తీసుకుంటూ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

## తోటపల్లి ప్రాజెక్టు వద్ద బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు



**గరుగుబిల్లి, మే12, మేజర్ న్యూస్ :** ముందస్తు భద్రత చర్యలలో భాగముగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధి లోని తోటపల్లి భారీ నీటి పారుదల ప్రాజెక్టు వద్ద సోమవారం బాంబు డిస్పోజల్ టీం మరియు డాగ్ స్క్వాడ్ తో స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు ఆధ్వ ర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా తోటపల్లి ప్రాజెక్టు మొత్తం తనిఖీ చేశారు. పదార్థాలు ఏమైనా ఉన్నాయా అని తనిఖీలు చేయడంతో పాటు, దేశ సరిహద్దుల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ ఐ రమేష్ నాయుడు వెల్లడించారు. భద్రతా కారణాలు దృష్ట్యా తోటపల్లి ప్రాజెక్టు తో పాటు పరిసర ప్రాంతాల్లో నిఘా పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. అనుమా నస్పద వ్యక్తులు తోటపల్లి ప్రాజెక్టు వద్ద ఎవరు సంచరించిన చట్టపర మైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఈసందర్భంగా ఎస్ ఐ రమేష్ నాయుడు హెచ్చరించారు.

## ఇంచార్జి ఇఓపి ఆర్‌డిగా కురిమినాయుడు



**గరుగుబిల్లి, మే12, మేజర్ న్యూస్:** మండల ఇన్చార్జి ఇ ఓ పి ఆర్ డి గా దళాయివలస గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతల వెంకట కురిమి నాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పని చేస్తున్న ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు సెలవుపై వెళ్లడంతో తాత్కాలిక ఈ వో పి ఆర్ డి గా కురిమినాయుడు ను నియమంచటం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి తెలిపారు. ఈసందర్భం గా ఇన్చార్జి ఇ ఓ పి ఆర్ డి గా బాధ్య తలు స్వీకరించిన కురిమినాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ప్రస్తుత వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఉండేలా గ్రామ పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొ న్నారు. అదే విధముగా పంచాయతీ ల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరచాల్సి ఉందని తెలి పారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచా యతీ కార్యదర్శులు బంటు అప్పా రావు,సూరు శ్రీనువాసరావు,బలగ వెంకట సాయి కృష్ణ, నీరస రవి కుమార్, తిరుపతి భాస్కరరావు, మరిశర్ల భార్గవ్, నారంశెట్టి కీర్తి,డి దిలీప్ కుమార్, బొంతల వైకుంత రావు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి లోకేష్ హామీ



**చీపురుపల్లి మే 12 మేజర్ న్యూస్:** చీపురుపల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి నారా లోకేష్ ని ఉండవల్లి లో ఆయన కలిసి చీపురుపల్లి నియోజకవర్గ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై మంత్రి తో చర్చించారు. నియోజకవర్గంలో గల 21 పాఠశాలల భవనాలు పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరాయని కొత్త భవనాలు ఏర్పాటుకు కృషి చేయాలని, తోటపల్లి కాలువ పూడిక తీతలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు చీపురుపల్లి ప్రజలకు ప్రతి ఒక్కటి చేసి పెట్టాలని, ముఖ్యంగా చీపురుపల్లిలో నిరుద్యోగ యువత ఎక్కువ గా ఉన్నందున చీపురుపల్లి నియోజకవర్గానికి పరిశ్రమలు కావాలని, తద్వారా యువతకు ఉపాధి కలుగుతుందని నారా లోకేష్ ని రామ మల్లిక్ నాయుడు గారు కోరారు. అలాగే నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై చర్చించారు.

## ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేసేందుకే వచ్చా..డబ్బు అధికారం కోసం కాదు: ఎమ్మెల్యే నాగ మాధవి



**పూసపాటిరేగ, మే 12, మేజర్ న్యూస్:** తాను డబ్బు సంపాదన కోసమో, అధికారం చలాయించడానికి కాదని ప్రజాసేవ చేసేందుకే ఎమ్మె ల్యేగా వచ్చానని ఇందుకు ప్రజా ప్రతినిధులు అంతా పారదర్శక పాలనకు సహకరించాలని ఎమ్మెల్యే లోకో నాగ మాధవి అన్నారు. మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ మహంతి కళ్యాణి అధ్యక్షతన ఎమ్మెల్యే లోకో నాగ మాధవి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. శాఖల వారీగా రివ్యూ నిర్వహించగా రహదారులకు ఇరువైపులా చెట్ల నరికివేతను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తప్పు పట్టారు. విద్యుత్ శాఖ అధికార యంత్రాంగం కూడా కొమ్మలను నరకాలే తప్ప చెట్లను పెకిలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పూసపాటిరేగ జాతీయ రహదారి కూడా అధ్వాన పరిస్థితిలో ఉందని దీనిపై అధికారులతో చర్చించడం జరిగిందని సమావేశంలో ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రధాన వీధిలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నందున రద్దీని నియంత్రించేందుకు సహకారంతో సరి చేయాలంటూ ఎంపీడీవో సమావేశంలోనే రాధికాకు ఆదేశించారు. అల్లాడ పాలెం లో 100 ఎకరాల విస్తీర్ణం గల చెరువు ఆక్రమణలకు గురవుతుందని ఆక్రములను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో చౌడువాడ ఎంపీటీసీ ఆర్ అండ్ బి రహదారికి బెర్ములు వేయలేదు అంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఆర్ అండ్ బి జె ఈ పట్నాయక్కు సభా వేదిక వద్ద పిలిపించి ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమస్యను తక్షణ పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆర్ అండ్ బి జేఏ కి ఆదేశించారు. రెల్లివలస లో ఉన్న రైతు భరోసా కేంద్రం భవనో అర్ధాంతరంగా నిలిచిపోయిందని పూర్తి చేయకపోతే దాని వెండర్నైనా మార్చాలంటూ అదే విధంగా ఓ నాయకుడు ఆర్ అండ్ బి రహదారినే కబ్జా చేస్తూ ఆక్రమించారంటూ సర్పంచ్ అప్పలరాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా అదే సమయంలో వైకాపా నాయకుడు అప్పలనాయుడు కూడా ప్రతిస్పందించడంతో ఇరువురిని శాంతింప చేసి ఎమ్మెల్యే సభ నుంచి వెళ్లిపోవడంతో సమావేశం కూడా ముగిసింది. ఈ సమావేశంలో ఎంపీడీవో రాధిక, జడ్పిటిసి సీతామహాలక్ష్మి, ఇంచార్జ్ తాసిల్దార్ రమేష్ పాల్గొన్నారు.

## ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలి: ఎస్పీ మాధవ్ రెడ్డి



**పార్వతీపురం, మే 12, మేజర్ న్యూస్ :** ఫిర్యాదుదారులు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి, సమస్యలను వివరించి, చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం12ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ ఆదాం సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీడీఏ గ్రీవెన్స్‌కు 22 వినతులు



**సీతంపేట మే 12 మేజర్ న్యూస్:** సీతంపేట ఐటీడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.సీతంపేట మండలం బిల్లమడ గ్రామ పరిధిలోని గిరిజనులు భూ వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.భామిని మండలం సన్నాయిగూడ గ్రామస్తులు వ్యవసాయ సాగు నిమిత్తం విద్యుత్ సౌకర్యం కొరకు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చారు.సీతంపేట మండలం టిటికుపాయిగూడ గ్రామానికి చెందిన ఆరిక శ్యామలరావు గ్రామానికి వరద గోడ మంజూరు చేయాలని,ఇదే మండలం మల్లి గ్రామానికి చెందిన సవర భూగన్న త్రాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు.సీతంపేట మండలం కుంబి గ్రామానికి చెందిన కూరంగి రామారావు అంగన్వాడి భవనం మంజూరు చేయాలని, చాకలిగూడ గ్రామానికి చెందిన సవర సింహాచలం గృహ నిర్మాణ బిల్లు మంజూరు చేయాలని, సరుబుజ్జిలి మండలం బక్రీపేట గ్రామానికి చెందిన సవర సావిత్రి కుట్టుమిషన్ మంజూరు చేయాలని వినతి పత్రాలు అందించారుహిరమండలం మండలానికి చెందిన గుడియపాడు గ్రామానికి చెందిన బిడ్డిక లచ్చయ్య వ్యవసాయం సాగు చేయుటకు బోరు మంజూరు చేయాలని, సీతంపేట మండలం గడిగుడ్డి గ్రామానికి చెందిన నిమ్మక లక్ష్మి తనకు ఐదు నెలల జీతం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. సీతంపేట మండలం సోయలగూడ గ్రామానికి చెందిన సవర జమ్మురాజు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నాకు తగిన వైద్యం ఇప్పించాలని ఇదే మండలం పొంజాడ గ్రామానికి చెందిన గేదెల కృష్ణవేణి తమకు హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేసి ఆరోగ్యశ్రీ కార్డు ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు.ఈతమానుగూడ గ్రామానికి చెందిన సవర భారతి తమ గ్రామానికి రోడ్డు నిర్మాణము పూర్తిచేయాలని, నారాయణగూడ గ్రామానికి చెందిన సవర గణేష్ ఇల్లు నిర్మించడానికి పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని వినతిపత్రం, నారాయణ గూడ గ్రామానికి చెందిన సవర బంగారయ్య నష్టపోయిన జీడి పంటకు నష్టపరిహారం ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, ఈఈ రమాదేవి, పీహెచ్ఓ వెంకట గణేష్, డిప్యూటీ డిఇఓ ప్రసన్న కుమార్, వెలుగు ఏపీడి,సిడిపిఓ రంగలక్ష్మి, తహసీల్దార్ అప్పలరాజు, ఉపాధిహామీ ఏపీడీ, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జయక్రిష్ణ



**సీతంపేట, మే 12, మేజర్ న్యూస్:** విజయవాడ జనసేన రాష్ట్ర కార్యలయంలో సోమవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమములో పాలకొండ ఎమ్మెల్యే శ్రీ నిమ్మక జయకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేకమంది ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే గారు దృష్టికి తీసుకువచారు. వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే గారు సంబందిత శాఖల అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కరణకు కృషిచేయాలని చెప్పారు.

## జంఝావతి కాలువల్లో పూడికలు తొలగించాలి



**గరుగుబిల్లి, మే 12,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొంకడివరం గ్రామం వద్ద జంఝావతి కాలువలో పూడికలు, తుప్పలు, డొంకలు తొలగించి పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కొంకడివరం గ్రామానికి చెందిన రైతులతో కలిసి జంఝావతి కాలువ ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల నుంచి కాలువలో పూడికలు,తుప్పలు డొంకలను తొలగించకపోవడంతో పూర్తిగా సాగునీరు అందక వర్షాధారం మీద ఆధారపడి పంటలు పండిస్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారన్నారు.కూటమి ప్రభుత్వం తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన నిధులను విడుదల చేసి ఖరీఫ్ సీజన్ కు ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని అప్పలనాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈమేరకు కొంకడి వరం గ్రామ సర్పంచ్ అల్లు అప్పల నాయుడు, వాలేటి జనార్దన నాయుడు,అల్లు సూర్య నారాయణ, మూడడ్ల వెంకట నాయుడు,వెలగాడ పైడితల్లి, రెడ్డి కృష్ణంనాయుడు, చల్లారపు రమేష్, ప్రజా సంఘాల నాయకులు తోట జీవ, గరుగుబిల్లి సూరయ్యలతో కలిసి కాలువలను పరిశీలన చేశారు. ప్రభు త్వం స్పందించి తక్షణమే కాలువలో ఉన్న పూడికలను, తుప్పలు, డొంక లను తొలగించేందుకు అవసరమైన నిధులను మంజూరు చేసి సాగు నీటికి ఆటంకం లేకుండా చూడాలని లేని యెడల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.




## చిత్తశుద్ధితో అర్జీలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, మే 12, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) ద్వారా అందిన అర్జీలను చిత్తశుద్ధితో మ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 92 మంది అర్జీదారుల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించగా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ఎస్డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, డీఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి భాగస్వామ్యమై వినతులను అందుకున్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, కావున అర్జీలను చిత్తశుద్ధితో త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి, నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని స్పష్టం చేశారు. విజ్ఞప్తులను ప్రతి రోజూ గమనించి పరిష్కారం చూపాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని అన్నారు. దిగువస్థాయి అధికారులకు అర్జీలను అప్పగించి, మొక్కుబడిగా పరిష్కారం చేస్తే ఉపేక్షించబోమని పేర్కొన్నారు.

అలాగే సరైన పరిష్కారం చేయకుండా, అర్జీ మరలా రీ ఓపెన్ అయ్యే పరిస్థితి తలెత్తరాదని అధికారులకు కలెక్టర్ తేల్చిచెప్పారు. ప్రజల నుంచి అందిన విజ్ఞప్తులలో కొన్ని ఇలా...జియ్యమ్మవలస మండలం డంగభద్ర నుంచి దొనక లక్షుము అర్జీని అందిస్తూ, తన తండ్రికి ఇచ్చిన డీ పట్టా భూమి ఖాతా నెం. 241–64–2లోని ఆరు ఎకరాల్లో 38 సెంట్లు భూమి ఆక్రమణకు గురైందని,కావున తన భూమిని తనకు ఇప్పించాలని కోరారు.సాలూరు మండలం ఎం.ఎం.గాదిపల్లి వలస నుంచి చొక్కాపు గంగులు దరఖాస్తును అందిస్తూ, తమ గ్రామంలోని సర్వే ఖాతా నెం.240లో తన పేరున సంపూర్ణ హక్కులు కలిగిన భూమిని ఇతరులు విక్రయించారని, కావున దానిపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని తెలిపారు.పాలకొండ నుంచి కొనపల వీరభద్రరావు వినతి పత్రాన్ని అందజేస్తూ, పాలకొండ నగర పంచాయతీలో పొరుగు సేవలు కింద శానిటేషన్ వర్కర్ గా పనిచేస్తూ ఏసీబీ పట్టుబడి హైకోర్టులో కేసు ఉందని, కాని తుది తీర్పు రాకమునుపే, ఆ పోస్టును భర్తీచేస్తున్నారని, కావున తీర్పు వచ్చేంతవరకు దాన్ని నిలుపుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఇతర అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తనాలు సిద్ధం: అవినాష్

**సీతానగరం మే 12 మేజర్ న్యూస్:** మండలంలో ఖరీఫ్ 2025 పంట కాలానికి సంబంధించి ఎరువులు. వివిధ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉంది అని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ తెలిపారు. ముందుగా అన్నదాత సుఖీభవ పథకం లో భాగంగా నిడగల్లు . బూర్జ గ్రామంలో రైతులకు రిజిస్ట్రేషన్ చేస్తున్న ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి రైతులు పచ్చిరొట్ట పంటలు వేసుకోవాలి అని వీటిని భూమిలో కలియదున్నడం వల్ల నేలకు పోషకాలు అందుతాయని, సేంద్రియ పదార్థం నేల నిర్మాణం మెరుగుపడతాయని. పచ్చి రొట్ట పంటల వల్ల నేల సారం . పచ్చి రొట్ట పంటలు ముఖ్యంగా పప్పుజాతికి చెందినవి గాలిలోని నత్రజనిని నేలలో స్థిరీకరిస్తాయి. వీటిని భూమిలో కలియదున్నడం వల్ల ఈ నత్రజని ఇతర పంటలకు అందుబాటులోకి వస్తుంది. సేంద్రియ పదార్థం పెరుగుతుంది: పచ్చి రొట్ట పంటలు కుళ్ళినప్పుడు నేలలో సేంద్రియ పదార్థం పెరుగుతుంది. ఇది నేల యొక్క నీటిని నిలుపుకునే సామర్థ్యాన్ని పెంచుతుంది మరియు పోషకాలను నిల్వ చేస్తుంది.నేల నిర్మాణం మెరుగుపడుతుంది: పచ్చి రొట్ట పంటల వేర్లు నేలను గుల్లబారుస్తాయి, దీనివల్ల నీరు మరియు గాలి సులువుగా ప్రసరించగలవు. ఇది నేల యొక్క భౌతిక లక్షణాలను మెరుగుపరుస్తుంది: పచ్చి రొట్ట పంటలు త్వరగా పెరిగి నేలను కప్పి ఉంచడం వల్ల కలుపు



మొక్కలు పెరగడానికి అవకాశం ఉండదు.నేల కోతను తగ్గిస్తుంది: పచ్చి రొట్ట పంటల వేర్లు నేలను బలంగా పట్టుకోవడం వల్ల వర్షం మరియు గాలి వల్ల నేల కోతకు గురికాకుండా ఉంటుంది. కొన్ని పచ్చి రొట్ట పంటలు నేలలోని హానికరమైన తెగుళ్లు . రోగాలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇందులో భాగంగా పచ్చి రొట్ట విత్తనాలలో జీలుగ పది కేజీల పాకెట్ సబ్సిడీతో 615 రూపాయలు. కట్టే జనుము పది కేజీల పాకెట్ సబ్సిడీ తో 545 రూపాయలు. అలానే పిల్లిపేసర 8 కేజీల పాకెట్ సబ్సిడీ తో 720 రూపాయలు కి మండలంలో అన్ని రైతు సేవ కేంద్రం నందు అందుబాటులో ఉన్నాయి అని తెలియచేశారు. అలానే పచ్చి రొట్ట పంటలు లో జీలుగ 4కేజీలు , కట్టెజనుము 4 కేజీలు అలానే పిల్లి పెసర 2 కేజీలు మొత్తంగా 10 కేజీల కిట్ 648 రూపాయలు అందుబాటులో ఉన్నాయి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు

## పీపుల్స్ కో - ఆపరేటివ్ సొసైటీ ప్రారంభం



**విజయనగరం టౌన్ , మే 12, మేజర్ న్యూస్:** మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక సేవలు అందిస్తూ, సమాజానికి తమవంతు సాయం చేయడమే ప్రధాన లక్ష్యమని పీపుల్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ ఏ.ఎల్లారావు అన్నారు. సోమవారం రాజాబజార్, కోట జంక్షన్ వద్ద 24వ శాఖ ప్రాంభోత్సవం సందర్భంగా చైర్మన్ ఎల్లారావు విలేఖర్లు సమావేశంలో మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, పీపుల్స్ కో ఆపరేటివ్ సొసైటీ శాఖను శ్రీ కృష్ణా బజాజ్ షోరూమ్ అధినేత ఎం. సుధాకర్ రిబ్బను కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విజయనగరం లో నమ్మకమే పెట్టుబడి గా సంస్థలు వ్యాపారాలు చేస్తున్నాయని, ఈ సంస్థ కూడా ప్రజలకు ప్రయోజనం కలిగించే విధంగా వుండాలని చెప్పారు. లాకర్ స్ట్రాంగ్ రూమ్ ను సోసైటీ వ్యవస్థపాక చైర్మన్ చుక్కపల్లి అరుణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వంద సంవత్సరంలుగా పాపులర్ షూమార్ట్ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. 2013 సంవత్సరం లో పీపుల్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి, నేడు 24వ శాఖను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 71వేల మంది సభ్యులు వున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాష్ కౌంటర్ మాచర్ల చంద్రశేఖర్ గుప్త, బ్రాంచ్ మేనేజర్ ఛాంబర్ ను చార్టెడ్ అకౌంటెంట్ మడిపల్లి రామారావు, కాన్ఫరెన్స్ హాల్ ను సన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ ప్రారంభించారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం



**బాడంగి,మే12, మేజర్ న్యూస్:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం 25 గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలానికి ఇప్పటివరకు 9198 మందికి సిటిజెన్ ఈ కేవైసీ అప్డేట్‌కు సంబంధించిన డేటా లభించగా, అందులో 2972 మంది పెండింగ్ ఉంది వారంతా త్వరగా పూర్తి చేసేటట్లు మీరంతా కృషి చేయాలని ఆయన అన్నారు మిగతా ప్రజలు తగిన సమయంలో స్పందించి, తమ ఈ కేవైసీ పూర్తి చేయాలని గ్రామస్తులను కార్యదర్శులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవలే ప్రారంభమైన మండలానికి వచ్చిన 416 వాహన డేటాకు సంబంధించిన ఆధార్ సీడింగ్‌ను శీఘ్రంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి సంబంధిత వ్యక్తులు తమ ఆధార్ వివరాలు సమర్పించి సహకరించాలని ఆయన కోరారు ఈ రెండు అంశాలు గ్రామీణ ప్రజలకు ఉపయోగకరమైనవని పేర్కొంటూ, వాటిని సమయానుకూలంగా పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని సమావేశంలో స్పష్టంగా ఎంపీడీవో రామకృష్ణ తెలియజేశారు.

## ట్రాఫిక్ రూల్స్ ప్రతివాళ్ళు విధిగా పాటించాలి



**బలిజిపేట మే 12 మేజర్ న్యూస్:** వాహన దారులు విడిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని బలిజిపేట ఎస్సై ఎ సింహాచలం వాహనదారులకు సూచించారు. ఈ మేరకు సోమవారం నాడు స్థానిక బలిజిపేట జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వాళ్ళు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ వల్ల అనుకోని ప్రమాదాల పరిస్థితులలో ప్రాణాలను కాపాడటానికి ఎంతో సహాయం పడుతుందని ప్రతి ఒక్క వాహనదారులు గుర్తుంచుకోవాల్సిన విషయం తమ కుటుంబాలు ఉన్నాయని తనకు ఏమైనా అయితే కుటుంబ పరిస్థితి ఏమిటి అని గుర్తుపెట్టుకోవాలని అందువల్ల వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలను తప్పకుండా పాటించాలని అలాగే మద్యం సేవించి వాహనం నడపడం కూడా మంచి పద్ధతి కాదని మరియు అధిక లోడుతో వాహనం నడప రాదని హెచ్చరించారు ఈయనతో సీతానగరం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## ఈ నెలాఖరులోగా కొత్త ఇళ్ల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలి



**రామభద్రపురం, మే 12 మేజర్ న్యూస్:** ఈ నెలాఖరులోగా కొత్త ఇళ్ల మంజూరుకు దరఖాస్తులు చేసుకోవాలని మండల హౌసింగ్ అధికారి మత్స వెంకటేష్ తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ భార్యాభర్తల ఆధార్, రే షన్కార్డు, ఇన్కం సర్టిఫికేట్లు తీసుకొని వెళ్లి సచివాలయంలో ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు మండలంలో స్వంత స్థలం ఉన్నవారు 1334 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అలాగే గత ప్రభుత్వం అసంపూర్తిగా వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం రూ. 50వేలు పెంచిందని, ఈ అవకాశాన్ని లబ్దిదారులు వినియోగించుకోవాలని కోరారు. జూన్ నెలలో కొత్త ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుక ఎంటుందని తెలిపారు. అలాగే తహసీల్దార్ ఆకుల సులోచనారాణి మాట్లాడుతూ 362 మంది స్థలంతోపాటు ఇళ్ల నిర్మాణాలనకు దరఖాస్తులు చేశారని, వీఆర్వో ద్వారా పొజిషన్ సర్టిఫికేట్లు మంజూరు చేస్తామని తెలిపారు.

## ఆర్తుల ఆదరణకు నర్సుల సేవలతో ఆదర్శం



**బాడంగి, మే 12, మేజర్ న్యూస్:** నర్సులు ఆర్తుల పాలిట ఆత్మ బంధువులు, ప్రేమ మూర్తులని రోటరీ జిల్లా చైర్మన్, కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జె.సి. రాజు అన్నారు. సోమవారం బాడంగి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని రోటరీ మరియు కారుణ్య సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాడంగి సిహెచ్సిలో విధులు నిర్వహిస్తున్న హెడ్ నర్స్ పి. భవానిని, మరో 8 మంది స్టాఫ్ నర్సులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.జె.సి. రాజు మాట్లాడుతూ"నర్సులు ఓర్పు, దయ, ప్రేమతో రోగులకు సేవలందిస్తూ, వారి ఆరోగ్య ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మనిషి పుట్టుక నుండి రుగ్మతల వరకు, నర్సుల సహకారం అభినందనీయం. వారి సేవలకు డాక్టర్ల కంటే తక్కువేమీ కాదు" అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో వారి తో పాటు డాక్టర్లు శ్రీకాంత్, రేవతి, ఏపీ ఎన్జీవో నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘతం కలిగిస్తే కఠిన చర్యలు



**రామభద్రపురం, మే 12 ( మేజర్ న్యూస్):** మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెలమల ప్రసాదరావు హెచ్చరించారు. ఆదివారం రాత్రి కొండకెంగువలో ఇరువర్గాల మధ్య కొట్లాట జరిగింది. ఈ సందర్భంగా వారందరిని స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ముఖ్యంగా యువత మద్యంకు బానిసై కొట్లాటల్లో పాల్గొంటే జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. ఇరువర్గాల మధ్య కేసులు నమోదు చేయడమే కాకుండా కఠినమైన సక్షన్లు విధించి కోర్టుకు పంపిస్తామని తెలిపారు. ముఖ్యంగా కొం = డకెంగువ గ్రామంలో యువత చెడు వ్యసనాలకు బానిపై తరచు ఘర్షణలకు దిగడంపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా గ్రామస్థులు ఐకమత్యంతో ఉండాలని సూచించారు.

## వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



**గరుగుబిల్లి, మే 12, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా సోమ వారం విద్యార్థులకు క్విజ్ పోటీలు, పాటల పోటీలు, నిర్వహించారు. రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరమును నిర్వహించడం జరుగుతోందని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు మధు సూదనరావు కోరారు.ఈకార్యక్ర మంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## తోటపల్లిలో ముగిసిన వార్షిక కళ్యాణ మహోత్సవాలు



**గరుగుబిల్లి, మే12, మేజర్ న్యూస్:** తోటపల్లి శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహించిన శ్రీకోదండ రామస్వామి వార్షిక కళ్యాణ మహెూత్సవాలు సోమవారంతో ముగిశాయి.ఈమేర కు శ్రీకోదండ రామస్వామి వార్షిక కల్యాణ మహెూత్స వము సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్ర మాలను నిర్వ హించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు. వైశాఖశుద్ధ ఏకాదశి నుండి వైశాఖ శుద్ధ పౌర్ణమి వరకు పాంచాణిక దీక్షతో ఆలయ అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీకోదండ రామస్వామి వార్షిక కళ్యాణ మహెూత్సవాలను నిర్వహిం చామని సూర్యనారాయణ తెలిపా రు.శ్రీకోదండ రామస్వామి వార్షిక కళ్యాణ మహెూత్సవములు సంద ర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాద ములు స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. శ్రీకోదండరామస్వామి వారి వార్షిక కళ్యాణ మహెూత్సవాలు సందర్భంగా శ్రీస్వామివారికి మరి యు రుత్వికులకు దీక్ష వస్త్రములను కిమిడి శ్రీరామ్మూర్తి, భాగ్యలక్ష్మి దంపతులు అందజేయడం జరిగింద న్నారు.ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పెడారపు పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ1లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్‌పై విద్యాశాఖ డైరెక్టర్ సానుకూల స్పందన హర్షణీయం



**గుమ్మలక్ష్మీపురం, మే 12 మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా విద్యా శాఖలో పనిచేస్తున్న ఎంఈఓ 1 లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తమ అసోసియేషన్ పక్షాన కోరగా విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయ్ రామరాజు సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంఈఓ 1 లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ లేనందువల్ల చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. హై స్కూల్లో 10 నుండి 20 మంది టీచర్లకు హెచ్ఎం గా పనిచేస్తున్న హెచ్ఎం లకు డ్రాయింగ్ పవర్స్ ను కల్పించిన ప్రభుత్వం మండలంలో 150 నుండి 200 మంది టీచర్లకు డ్రాయింగ్ ఆఫీసర్ గా, పరిపాలన అధికారిగా పనిచేస్తూ గెజిటెడ్ ఆఫీసర్స్ గా ఉన్న ఎంఈఓ 1 లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్సు కల్పించకపోవడం తమకు ఆత్మగౌరవ సమస్యగా మారిందన్నారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ విద్యాశాఖ డైరెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, సానుకూలంగా స్పందించారని, త్వరలోనే తమ అసోసియేషన్ తో మాట్లాడి తప్పనిసరిగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా..

# జనవాణి కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీ శ్రీకారం..

## నేడు 30, 36, 37, 38 వార్డు ప్రజలకు అందుబాటులో.. ఏవీఎన్ కళాశాల వద్ద వంశీ జనవాణి



(విశాఖపట్నం/మేజర్ న్యూస్)

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనవాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఏవీఎన్ కళాశాల సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక ప్రజలకు అందుబాటులో జనవాణి కార్యక్రమానికి వంశీ శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటి వరకు ప్రజా సమస్యలపై ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు ద్వారకానగర్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీ జనవాణి కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకుంటున్నారు. వారి నుండి వచ్చిన వినతులను స్వీకరించి ఆయా సమస్యల పరిష్కారానికి సంభందిత అధికారులకు వంశీ ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీంతో సమస్యలు పరిష్కారం అవుతుండటంతో జనవాణి కార్యక్రమానికి వచ్చే ప్రజల సంఖ్య ఘనీయంగా పెరిగింది. అయితే ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం పాతనగరంలో ఉన్న వారికి కొంత దూరభారం అవుతుంది.. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే జనవాణి కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్ళాలని నిర్ణయించుకున్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలోని మూడు నాలుగు వార్డులకు కలిపి సెంటర్ పాయింట్‌లో అందరికీ అందుబాటులో ఉన్న ప్రదేశంలో జనవాణి కార్యక్రమాన్ని ఇకపై నిర్వహించనున్నారు. తొలివిడతగా 30, 36, 37, 38 వార్డు ప్రజలకు దగ్గరగా ఉండే ఏవీఎన్ కళాశాల సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం మంగళవారం జరగనుంది. అలాగే మిగిలిన వార్డులకు కూడా త్వరలోనే ఎక్కడ ఏ ప్రాంతంలో జనవాణి నిర్వహిస్తారో తెలియజేయనున్నారు..

### జనవాణి కార్యక్రమంపై ఎప్పటికప్పుడు వంశీ సమీక్ష...

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనవాణి కార్యక్రమంపై దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు వీలైనంత త్వరగా పరిష్కరించే ఆలోచనలతో ఆయన ముందుకు వెలుతున్నారు. ఇప్పటి వరకు ఆయనకు ప్రజల చెప్పిన సమస్యలు.. వారి నుంచి వచ్చిన వినతులకు సంభందించి ఎంతవరకు పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడు అధికారుల నుంచి ఆరా తీస్తున్నారు. అలాగే జనవాణికి వచ్చిన సమస్యలల్లో ఎన్ని పరిష్కారం అయ్యాయి.. ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి.. ఎప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్నాయి.. సమస్య పరిష్కారం కానివాటికి గల కారణాలు ఏమిటి? వాటికి ఉన్న అడ్డంకులు ఏమిటి? సమస్య పరిష్కారానికి తీసుకోవల్సిన చర్యలు ఏమిటి అనే అంశాలపై వంశీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండటంతో సమస్యలు వేగంగా పరిష్కారం అవుతున్నాయి.. అలాగే చిన్న చిన్న సమస్యలు సంభందించి వచ్చిన ఫిర్యాదులను ఆయా వార్డులోని వంశీ తన అనుచరులకు చెప్పి దగ్గరుండి పరిష్కారం చేయించి ఆయా వివరాలు తనకు వాట్సప్‌లో పంపించాలని సూచిస్తున్నారు. దీంతో సమస్యలు మరింత వేగవంతంగా పరిష్కారం అవుతున్నాయి..

### ప్రజలకు మరింత చేరువకావలనే లక్ష్యంతోనే..

విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజలకు తాను మరింత చేరువ కావాలనే ఉద్దేశంతోనే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజల వద్దకే జనవాణి కార్యక్రమాన్ని తీసుకువెలుతున్నారు.. వాస్తవానికి విశాఖ దక్షిణ నియోజకవర్గంలో తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసిన వంశీ కృష్ణ శ్రీనివాస్ ని 64వేల పైచిలుకు ఓట్లు మెజార్టీతో ఇక్కడ ప్రజలు గెలిపించారు. ఓటింగ్ షేర్ మెజార్టీ చూసుకుంటే రాష్ట్రంలో మొదటి స్థానంలో వంశీ నిలిచారు. వంశీ రాజకీయ నేత అయినప్పటికీ దక్షిణ నియోజకవర్గ రాజకీయాలకు కొత్తగా వచ్చిన తనను ఇంతటి అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి.. వారికి మరింత చేరువ కావడానికి. భవిష్యత్‌లో పలు కార్యక్రమాలు చేపడతానని గతంలో వంశీ ప్రకటించారు.. ఇందులో భాగంగానే ప్రజలకు చేరువగా జనవాణి కార్యక్రమాన్ని ఆయన నిర్వహిస్తున్నారని పార్టీ వార్గాలు చెపుతున్నాయి..

### దీర్ఘకాళిక సమస్యలపై దృష్టి సారిస్తున్న వంశీ..

మరోవైపు దక్షిణ నియోజకవర్గంలోని గత కొన్ని దశాబ్దాలుగా అపరిష్కృతంగా దీర్ఘకాళిక సమస్యలపై ఎమ్మెల్యే వంశీ దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఇప్పటికే పోర్టు కాలుష్యంపై అసెంబ్లీలో ఆయన తన గళాన్ని వినిపించారు. ఎన్నికైన అనతికాలంలోనే పలుమార్లు పోర్టు అధికారులతో కాలుష్యంపై సమీక్షించారు.. కాలుష్య నివారణకు పోర్టు ట్రస్టు చేపడుతున్న చర్యలుపై అధికారులతో ఎప్పటికప్పుడు అరా తీస్తున్నారు. అలాగే గత కొన్ని దశాబ్దాలుగా పరిష్కారం కాని పలు వార్డుల్లో ఉన్న ఇళ్ళ సమస్య తెలుసుకున్న ఆయన ఆ దిశగా చర్యలు చేపట్టారు. అల్లిపురం వేంకటేశ్వర మెట్టతోపాటు పలు దేవాదాయ శాఖకు సంభందించిన ఉన్న సమస్యల పరిష్కారానికి వంశీ దృష్టి సారించారు.

### అభిప్రాయాలు..

#### ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటా..



నా దక్షిణ నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా మా పార్టీ ఎమ్మెల్యేలంతా పయనిస్తూ.. ప్రజలకు అందుబాటులో, ప్రజల అండగా, ప్రజా సమస్యల పరిష్కార దిశగా పనిచేయడం జరుగుతుంది. ప్రస్తుతం పార్టీ కార్యాలయంలో ప్రతి రోజూ నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుంచి విశేష స్పందన వస్తుంది. సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది. జనవాణి కార్యక్రమం నిరంతర ప్రక్రియ.. నియోజకవర్గ ప్రజలకు వీలుగా ప్రాంతాల వారీగా జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. అలాగే నియోజకవర్గంలో ఎన్నో దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. కూటమి పాలనలో ఎన్నడూ లేని విధంగా మత్య్సకారులకు లబ్ధిచేకూరింది. వేట నిషేధ సమయంలో ఫిషింగ్ హార్బర్‌లో 6562 మంది మత్య్సకారులకు 13.12 కోట్ల రూపాయలను అందజేయడం జరిగింది. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుంది. రానున్న కాలంలో ప్రజలకు అనేక సంక్షే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపట్టనుంది.

**సి.హెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్,**
ఎమ్మెల్యే., విశాఖ దక్షిణ నియోజకవర్గం.

#### మా ఎమ్మెల్యే ఆలోచనలు అన్నీ ప్రజల సంక్షేమానికే..



మా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ నిరంతరం నియోజక వర్గ ప్రజల సంక్షేమానికే ఆలోచిస్తారు. ప్రజల వద్దకే పాలన అనేవిధంగా ఆయన ఏవీఎన్ కళాశాల అంబేద్కర్ విగ్రహం వద్ద జనవాణి కార్యక్రమం నిర్వహించడానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం. గత పాలకులు తూతూ మంత్రంగా ఇటువంటి కార్యక్రమాలు జరిపించినప్పటికీ సమస్యలు పరిష్కారం అయ్యేవికావు.. అందుకే అప్పటి పాలకులకు ఘట్టిగా బుద్దిచెప్పడానికి ప్రజలు వంశీ కృష్ణ శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఆయన ఒకవైపు నియోజకవర్గం లోని దీర్ఘకాళిక సమస్యలపై దృష్టిపెడుతూనే... మరోవైపు ప్రజా సమస్యల పరిష్కారానికి జనవాణి కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో తొలి విడతగా నాలుగు వార్డుల ప్రజలకు అందుబాటులో ప్రజల వద్దనే జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించడానికి మా ఎమ్మెల్యే నిర్ణయం తీసుకోవడం ఆనందనీయం.. జనవాణి కార్యక్రమంకు వచ్చిన ప్రతి ఒక్కరితోనూ ఎమ్మెల్యే ఓపికగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తున్నారు. అందుకే మా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నిర్వహించే జనవాణికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుంది..

**బోదిలపాటి ఉమా, మాజీ కార్పొరేటర్,**
దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు

#### ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం..



ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనవాణి కార్యక్రమం.. ఇది ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమం.. తాడేపల్లిలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో.. విశాఖ దక్షిణ నియోజక వర్గంలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు జనవాణి కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు.. ఆయన వద్దకు వచ్చిన సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. అయితే దూరం నుంచి వచ్చే వారికి ఒకింత ఇబ్బంది కలిగినప్పటికీ సమస్య వెను వెంటనే పరిష్కారం కావడంతో వారు ఆనందంగా తిరిగి వెలుతున్నారు. ప్రజలకు మరింత చేరువై వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రాంతాల వారీగా జనవాణి కార్యక్రమం నిర్వహించడానికి మా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ఏర్పాట్లు చేయడం అభినందనీయం..

**మన్యాల శ్రీనివాస్,**
జనసేన నాయకులు

## జర్నలిస్టుల సంక్షేమమే ఏపీయూడబ్ల్యూజే యూనియన్ లక్ష్యం

**- చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ (సతీష్).**



**చింతపల్లి, మే 12, మేజర్‌న్యూస్:** జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘంలో నూతన సభ్యత్వ నమోదు, పాత సభ్యత్వ రెన్యువల్ లను చింతపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులంతా విధిగా పొందాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్య నారాయణ (సతీష్) అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో చింతపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు ఆయన చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని నిర్వహించారు.పలువురు పాత్రికేయులకు ఆయన స్వయంగా యూనియన్ సభ్యత్వాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నిత్యం జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద జర్నలిస్టుల సంఘంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సేవలు అందిస్తుందన్నారు. ఈ యూనియన్ ద్వారా జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా అందవలసిన అనేక సంక్షేమ పథకాల అమలు కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పి శ్రీనివాసరావు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు

**- ప్రమాదకర మలుపులు వద్ద వున్న తుప్పలు తొలగింపు**

**- లోతుగెడ్డ సర్పంచ్ సునీల్ కుమార్**



**చింతపల్లి, మే 12, మేజర్‌న్యూస్:** మండలంలోని లోతుగెడ్డ గ్రామ సమీపంలో ప్రమాదకరమైన మలుపు దగ్గర ఉన్న తుప్పలను తొలగించే కార్యక్రమం చేపట్టినట్లు లోతుగెడ్డ సర్పంచ్ చింతర్ల సునీల్ కుమార్ తెలిపారు ఈ మేరకు లోతుగెడ్డ గ్రామ సమీపంలో ప్రమాదకరమైన మలుపు ఉందన్నారు. ఈ మలుపు వద్ద తుప్పలు బాగా పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదన్నారు .ఈ సమస్య ను గుర్తించిన నేపథ్యంలో మలుపుల వద్ద ఉన్న తుప్పులను సోమవారం ట్రాక్టర్ సహాయంతో తొలగించినట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు స్కిప్పింగ్ పోటీలు



**డుంబ్రిగుడ, మే 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థులకు స్కిప్పింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారిని శెట్టి. సునీత మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా ఉండాలంటే క్రీడల్లో పాల్గొవాలని ఆమె చెప్పారు.విద్యార్థులు గ్రంథాలయాన్ని ఆశ్రయించి విజ్ఞానం పెంచుకోవాలని ఆమె చెప్పారు. ఈ ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బావ మరుదులను హత్య చేసిన బావ

**- మరొకరికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు**

**- చింతపల్లి క్యాంప్ లో ఘటన**





**చింతపల్లి, మే 12, మేజర్‌న్యూస్:** చింతపల్లి ఏజెన్సీ లోనీ సీలేరు పంచాయతీ చింతపల్లి క్యాంపు లో (జి డి సి క్యాంప్ ) ఆదివారం రాత్రి జరిగిన సంఘటన లో బావ చేతిలో బావ మరుదులు ఇరువురు హత్యకు గురయ్యారు.ఘర్షణను నిలువరిం చేందుకు వెల్లిన మరొక వ్యక్తికి తీవ్ర గాయాలై, ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు..ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం సీలేరు సమీపం లోని చింతపల్లి క్యాంపు గ్రామంలో బంధువులు మృతి చెందడం తో ఆ కార్యక్రమం నకు హాజరయ్యేందుకు, ఒరిస్సా లోని ఇంద్రావతి గ్రామానికి చెందిన కిముడు కృష్ణ, విశాఖలో ఉన్న కిముడు రాజు,ఇరువురు, అంత్యక్రియలలో పాల్గొనేందుకు చింతపల్లి క్యాంపు గ్రామం నకు వచ్చారు. అంత్యక్రియలు అనంతరం మృతులు కిముడు కృష్ణ, రాజు, నిందితుడు వంతల గెన్ను, సీలేరు లో మద్యం తాగినట్లు సమాచారం. అక్కడ నుంచి చింతపల్లి క్యాంపు గ్రామం నకు వెల్లిన తర్వాత నిందితుడు గెన్ను, కృష్ణ, రాజులకు మద్యం తాగించాడు. మాటల సందర్భంలో వంతల గెన్ను భార్యతో గొడవ పడి, కొట్టాడు.మా అక్కను ఎందుకు కొడు తున్నావు?అంటూ అడిగే సరికి,బావ, బావమరుదుల మద్య మాట మాట పెరిగి ,ఘర్షణ చోటు చేసుకుంది.ఈ సంఘటన లో కోపోద్రిక్తుడైన గెన్ను, ఇంటి లోనికి వెళ్ళి బరిసె తీసుకుని వచ్చి,బావ మరుదులు అయిన కిముడు కృష్ణ ,కిముడు రాజు లపై దాడి చేశాడు.ఈ సంఘటనలో కృష్ణ ,,రాజు ఇరువురు అక్కడి కక్కడే మృతిచెందగా, ఘర్షణను వారించేందుకు వెళ్ళిన మరొక వ్యక్తి రాజు కు తీవ్ర గాయాల య్యాయి.గాయాలతో ఉన్న రాజును, వైద్యం నిమిత్తము ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మెగా డీఎస్సీ పై ఎమ్మెల్సీ కు పి ఆర్ టి యు వినతి పత్రం



**డుంబ్రిగుడ, మే12, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో గిరిజన ప్రాంత పోస్టులను మినహాయించి గిరిజనులకే పోస్టులు భర్తీ చేయాలని పి ఆర్ టి యు అల్లూరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గిరి, ఎస్ అప్పలరాజులు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాస నాయుడుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. జీవో నెంబర్ 3కు సమంతరముగా కొత్త జీవో తెచ్చి గిరిజన ప్రాంతంలో గిరిజన డీఎస్సీ నిర్వహించాలని వినతి పత్రంలోపేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న మైదాన ప్రాంత ఉపాధ్యాయులను మైదాన ప్రాంతానికి బదిలీ చేయాలని పేర్కొన్నారు. స్టడీస్ లీవ్ లో ఉన్న ఉపాధ్యాయుల స్థానాలను బదిలీలో ఖాళీలుగా చూపించకుండా వారి స్థానంని కొనసాగించాలని చెప్పారు. ఆ ధర్మ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుల పోస్టులను ఎస్ జి టి లచె పదోన్నతులు ద్వారా భర్తీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.స ఈ విషయంపై మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**అరకులోయ, మే 12, మేజర్‌న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అరకులోయ నియోజకవర్గ శాసన సభ్యుడు రేగం.మత్స్య లింగం పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గ్రామస్థాయి నాయకుల ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని,ఈ మేరకు గ్రామస్థాయిలో పటిష్టమైన నాయకత్వాన్ని బలపరుచుకోవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ప్రకటన విడుదల చేయకమునుపే గ్రామాల్లో పార్టీని పటిష్ట పరచాలని శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం సూచించారు. అంతకుముందు అరకులోయ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సాదరంగా స్వాగతం పలికారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులైన తర్వాత మొట్టమొదటిసారిగా బొడ్డేడ. ప్రసాద్ అరకులోయకు విచ్చేశారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ కు శాసనసభ్యుడు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు,వైసీపీ మండల అధ్యక్షులు,ఎంపీపీలు, జెడ్పీటీసీలు, గ్రామ పంచాయతీ సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి మన్యప్రాంత సమస్యలు

**- అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం**



**చింతపల్లి, మే 12, మేజర్‌న్యూస్:** మన్య ప్రాంతంలో నెలకొని ఉన్న ప్రధాన సమస్య ల పరిష్కారానికై తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లినట్టు అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం తెలిపారు. వృత్తిపరంగా కార్పెంటర్ అయిన నాగ భూషణం తన ప్రతిభతో చెక్కతో తయారుచేసిన నేమ్ ప్లేట్ కలిగిన మెమొంటో ను తెదేపా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కు బహు కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు మన్య ప్రాంతంలో అపరిష్కృతంగా నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, మన్య ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ బలోపేతంగా ఉన్నా, సార్వత్రిక ఎన్నికలలో సమన్వయ లోపం కారణంగా అరకు పార్లమెంట్ , పాడేరు శాసనసభ స్థానాలను కోల్పోవడం మన్యం ప్రాంత అభివృద్ధికి తీరని నష్టంగా తయారయ్యిందని వివరించినట్లు తెలిపారు. మన్య ప్రాంతంలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ పరిస్థితి, మన్య ప్రాంత అభివృద్ధి తదితర సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వివరించారు ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించారని నాగ భూషణం తెలిపారు. అంతే కాకుండా మన్య ప్రాంతంలో తెదేపా బలోపేతానికి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయానికి సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని అప్పుడే సత్ఫలితాలు సాధించవచ్చునని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు తనకు సూచించినట్లు నాగ భూషణం తెలిపారు.

## అంతర్ల శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు

**చింతపల్లి, మే 12, మేజర్‌న్యూస్:** చింతపల్లి గ్రామ సమీపం లో ఉన్న అంతర్ల గ్రామం కొండపై కొలువై యున్న శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఈ మేరకు వైశాఖ పూర్ణిమ పర్వదినం పురస్కరించుకుని ఆలయాన్ని సుందరంగాఅలంకరించారు. అనంతరం పూర్ణ మాస స్థాలీ పాక సావిత్రి యజ్ఞము నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ,యజ్ఞంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పండితులు యజ్ఞ నిర్వాహకులు కీర్తి వాసన్ మాట్లాడుతూ, ఈ పూర్ణమాస స్థాలీ పాక సావిత్రీ యజ్ఞము ద్వారా అందరికి శుభం కలుగు తుందన్నారు. తరచూ ఇటువంటి యాగాలు చేయడం ద్వారా ప్రజలు, మన్య ప్రాంతం సుభిక్షంగా ఉంటుందన్నారు.



## మాజీ మంత్రి విడుదల రజనీపై పోలీసులు తీరు దారుణం

**- కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరువు**

**- వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఈర్లే అనురాధ ధ్వజం**



**దేవరాపల్లి, మే 12, మేజర్‌న్యూస్:** బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి, మహిళా నాయకురాలు విడుదల రజని పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరు సరికాదని వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఈర్లే అనురాధ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కొరవడిందని, మాజీ మంత్రి రజనీపై పోలీస్లు వ్యవహరించిన తీరే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ మేరకు దేవరాపల్లి మండలం తారువలో సోమవారం ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. మాజీ మంత్రి రజనీ పట్ల పోలీస్లు వ్యవహరించిన తీరును అనురాధ తీవ్రంగా ఖండించారు. తన కారు వద్దకు వచ్చిన సిఐను... సిఐ గారు ఏమిటి విషయమని మర్యాద పూర్వకంగా అడిగిన మాజీ మంత్రిపై సదరు సిఐ దురుసుగా ప్రవర్తించడంతో పాటు నీపై కూడా కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగడం అత్యంత దారుణమన్నారు. మాజీ మంత్రి పట్ల పోలీస్ లు ఇలా వ్యవహరిస్తే.. రాష్ట్రంలో సాధారణ మహిళల పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు. తమ పది నెలల పాలనలో వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే కూటమి ప్రభుత్వం ప్రశ్నించే వారిని అణిచివేస్తుందని ఆరోపించారు.

## మాడుగులలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి



**వి మాడుగుల, మే 12, మేజర్‌న్యూస్:** మాడుగుల లో జూన్ 3 తేదీన శ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండగ సందర్భంగా మాడుగుల గ్రామంలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ స్థానిక హైస్కూల్ గ్రౌండ్ లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ స్థానిక శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు క్రీడా కారులును పరిచయం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటమిలు ముఖ్యం కాదని క్రీడాకారులో దాగి ఉన్న నైపుణ్యాన్ని ఈ విధంగా ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యమని కాబట్టి క్రీడాకారులు స్ఫూర్తితో ఆడాలన్నా రు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు స్థానిక సర్పంచ్ ఎడ్ల కళావతి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అద్దిపల్లి జగ్గారావు ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు పుప్పాల రమేష్ రో బ్బా మహేష్ ఉప సర్పంచ్ వరహాలు స్కూల్ కమిటీ చైర్మన్ మరియు టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన ఐదు బైకులు స్వాధీనం

**- సిఐ కోటేశ్వరరావు**



**రావికమతం, మే 12, మేజర్‌న్యూస్:** వివిధ జిల్లాలో చోరీకి గురైన ఐదు బైక్ లను సోమవారం స్వాధీనం చేసుకున్నామని కొత్తకోట సీఐ కోటేశ్వరరావు సోమవారం తెలిపారు.గత నెల 6న గర్నికం వద్ద యువకుడు హత్యకు గురైన విషయం తెలిసిందే.ఈ కేసులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న నరేంద్ర కుమార్, దుర్గాప్రసాదులు ఆనాడు దర్యాప్తులో భాగంగా బైక్‌లు కూడా చోరీ చేసినట్లు అంగీకరించిన విషయం తెలిసిందేనన్నారు. వీటిని రికవరీ కోసం రెండు రోజులపాటు ఖైదీలు ఇరువురును పోలీస్ కస్టడీకి కోరేమన్నారు.అనుమతి రావడంతో సోమవారం ఇక్కడకు తీసుకువచ్చి వారు ఇచ్చిన సమాచారం మేరకు తూర్పుగోదావరి జిల్లాలో చోరీకి పాల్పడిన మూడు బైకులు,కాకినాడ జిల్లాలో చోరీ చేసిన ఒక బైకు, గాజువాక పరిధిలో దొంగిలించిన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.తదుపరి చర్యల కోసం వీటిని ఆయా పోలీస్ స్టేషన్లకు పంపుతామని చెప్పారు.

## పాడి రైతులకు నగదు, దాన గిన్నెలు అందజేత



**కశింకోట, మే 12, మేజర్‌న్యూస్:** మండలంలోని తాళ్ళపాలెం పాల ఉత్పత్తి దారుల సంస్థ నందు గల 2024-25 సం. లో సుఖీభవ కార్డులు కలిగిన 145 మంది పాడి రైతులకు విశాఖ డెయిరీ ద్వారా దాణా గిన్నెలు పంపిణీ కార్యక్రమాన్ని యలమంచిలి యూనిట్ ఆఫీసర్ ఎఫ్ ఓ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. అనంతరం ఈ మధ్య కాలంలో గ్రూపు ఇన్స్యూరెన్స్ పథకం లో ఉండి మరణించిన కర్రి గోవింద తోరం చిన్నాయుడు వారి కుటుంబ సభ్యుల నామిని లకు 1.00.000/- చొప్పున మొత్తం -2,00,000/- రూ. అందజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు- గుమ్మిడి నారాయణ రావు, ఏరియా సూపర్ వైజర్ కాయల సత్యనారాయణ, వేతన కార్యదర్శి విరోతుల శ్రీను ,పాలక వర్గ సభ్యులు , పాడి రైతులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ తవ్వకాలు చేసిన వ్యక్తికి 50వేలు ఫైన్



**రావికమతం, మే 12, మేజర్‌న్యూస్:** మండలంలో గుడివాడ పంచాయతీ కొండపై అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్న వ్యక్తికి 50 వేల రూపాయలు ఫైన్ విధించినట్లు తాసిల్దార్ బి వెంకటరమణ సోమవారం తెలిపారు గత నెల 23న గుడివాడ రెవెన్యూ పరిధి కొండపైన అనుమతులు లేకుండా బ్లాక్ మెటల్ తవ్వకాలు జరుగుతున్నయన ఫిర్యాదు మేరకు తన ఆదేశాల తో ఎమ్మార్వై సతీష్ కొండపైకి చేరుకొని తవ్వకాలకు ఉపయోగించిన యంత్రాన్ని సీజ్ చేసిన విషయం తెలిసిందే అన్నారు. తదుపరి చర్యలకు ఈ కేసునూ మైనింగ్ శాఖ ఏడికి తెలియజేశానని తాసిల్దార్ వివరించారు. మైనింగ్ శాఖ అధికారులు విచారించిన పిమ్మట యశ్వంత్ అనే వ్యక్తి అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నారని నిర్ధారించారు. మొదటి తప్పుగా భావించి 50 వేల రూపాయలు అపరాధ రుసుము ధించారని చెప్పారు. ఈ మొత్తం చెల్లించడంతో యంత్రాన్ని యశ్వంత్ కు అప్పచెప్పమని తాసిల్దార్ వెంకటరమణ తెలిపారు.

## మురళి నాయక్ సంతాపం తెలిపిన విశాఖ ఫార్మా ఉద్యోగులు సిబ్బంది



**పరవాడ, మే 12, మేజర్‌న్యూస్:** ముధవత్ మురళి నాయక్ మన యువ జవాన్ వీర మరణం పట్ల విశాఖ ఫార్మాసిటీ ఉద్యోగులు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ ఆయన చేసిన సేవలు గురించి ఆయన వీరోచిత పోరాటం గురించి కొనియాడారు. ఉద్యోగులందరూ కామన్ ఎఫ్లూఎంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రెండు నిమిషాల మౌనం పాటించి చారు. మురళి నాయక్ కుటుంబానికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. మురళి నాయక్ అమర్ రహే అనే నినాదాలతో హొరెత్తించారు. ఈ కార్యక్రమం సంస్థ డీజీఎం హెచ్ఆర్ గిరిధర్ రావు బక్షి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ మన దేశం ఒక యువ జవాన్ ను మరియు వారి కుటుంబం ఒకే ఒక సంతానమైన మురళి నాయకుని కోల్పోవడం తీరనిలోటని అన్నారు. రామ్కీ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**- ఇంచార్జి జిల్లా కలెక్టరు ఎమ్. జాహ్నవి**



**అనకాపల్లి ప్రతినిధి, మే, 12, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని, అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టరు, జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టరు మరియు జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, హౌసింగు పి.డి. వై.శ్రీనివాసరావు, ఎస్.డి.సి. ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో ప్రజల నుండి తీసుకున్న అర్జీల పరిష్కారం గూర్చి సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు జారీచేసారు. పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అర్జీలు పెండింగు లేకుండా సకాలంలో పరిష్కరించాలని, అర్జీలో తెలిపిన సమస్యకు సంబంధించి వివరణ స్పష్టంగా తెలపాలని, అర్జీదారునికి సమస్య పరిష్కారం గూర్చి అర్ధమయ్యేవిధంగా తెలియజేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టరు తెలిపారు. ాఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వెన్నెల పాలెం గ్రామ టిడిపి సభ్యులు ఎన్నిక



**పరవాడ ,మే 12, మేజర్‌న్యూస్:** గ్రామ కమిటీ పదవులు తీసుకున్న నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు సోమవారం మండలంలో గల వెన్నెల పాలెం లో నిర్వహిస్తున్న పార్టీ గ్రామ కమిటీ సభ్యుల ఎంపిక కార్యక్రమమును నిర్వహించారు. వెన్నెల పాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడుగా బోజంకి అప్పలనాయుడు ,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి బండారు వీరు నాయుడు, ఉపాధ్యక్షులుగా వెన్నెల గిరి,కార్యనిర్వాహక కార్యదర్శిగా వెన్నెల అప్పారావు, కొంద్రపు అప్పారావు, మఠం అచ్చిబాబు,కార్యదర్శిగా రొంగలి సత్తిబాబు, పెదపాటి మహేష్, జంగాల త్రినాథ్, కోశాధికారులుగా గోపి కనకరాజు, పైలా సన్యాసిరావులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పైల రతాల సన్యాసిరావు, గొంప మారు నాయుడు, పైల వరలక్ష్మి , పైల సన్యాసిరావు (చిన్న), పైల కనకరాజు, భోజంకి గోపి, పైల అప్పారావు , పైల సత్యవతి, ఎలమంచిలి కిషోర్, ఎస్ అయ్యబాబు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి చెట్టుపల్లిలో ప్రజలకు అవగాహన సదస్సు

**నర్సీపట్నం, మే 12, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మైత్రి సమావేశం, అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజల మద్దతుతో విజయవం తంగా అవగాహన సదస్సు ద్విజువంతంగా జరిగిందని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. డిఎస్పి మాట్లాడుతూ, రోడ్ యాక్సిడెం ట్లకు ప్రధాన కారణాలైన వాహనదారుల నిర్లక్ష్యం, మైనర్ డ్రైవింగ్,హెల్మెట్ లేకుండా ప్రయాణిం చడం, ఓవర్ లోడింగ్ వంటివి ప్రమాదాలకు దారితీస్తాయని వివరించారు. రోడ్ యాక్సిడెంట్ల వల్ల కుటుంబాలు ఎదుర్కొనే నష్టాలను ప్రస్తావిస్తూ, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలనే సందేశాన్ని ఇచ్చారు. అలాగే, భారతీయ కొత్త చట్టాలు, సైబర్ క్రైమ్ వల్ల కలిగే నష్టాలు, గంజాయి రవాణా నివారణ వంటి అంశాలపై సమగ్రమైన విషయాలను డీఎస్పీ తెలియజేశారు. సుమారు 200 మంది గ్రామస్థులు పాల్గొన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్



రేవతమ్మ. ఎస్సై రాజారావు. చెట్టుపల్లి గ్రామ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## చోడపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం-డ్రైనేజ్, సీసీ రోడ్ నిర్మాణాలకు శంకుస్థాపన

**- సర్పంచ్ గండిబోయిన భాను వెంకట్**



**అచ్చుతాపురం, మే 12, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం చోడపల్లి పంచాయతీలో గల బుడగ జంగాల కాలనీ వద్ద రూ.5 లక్షల ఎంపీపీ నిధులతో డ్రైనేజ్ మరియు పెద్ద చౌడపల్లి గ్రామంలో సిసి రోడ్లు రూ.2.50 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఎంపీపీ కోన బుజ్జి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పనులకు శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గండి బోయిన భాను వెంకట్, మాజీ ఎంపీపీ వడిసెల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కర్ర అప్పారావు, కాకి నూకరాజు, ఎల్లా నూకనాథం, సింహాచలం రామస్వామి, బయన్న, ముత్తయ్య, వడిసెల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కోన బుజ్జి మాట్లాడుతూ – "గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పారిశుధ్యం కోసం డ్రైనేజ్, ప్రజల రాకపోకలకు అనువుగా సీసీ రోడ్ పనులకు నిధులు కేటాయించాం. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని భావిస్తున్నాం" అని తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కలిసి చోడపల్లిని అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తున్నారని సర్పంచ్ భాను వెంకట్ అన్నారు.

## అరకు పార్లమెంట్ పరిధిలో బొడ్డేడ ప్రసాద్ పర్యటన



**మునగపాక, మే 13, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అరుకు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్ సోమవారం అరుకు, పాడేరు ప్రాంతాలలో అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనుజరాని, అరుకు శాసనసభ్యులు, రేగం మత్స్యలింగం, మాజీ శాసనసభ్యులు శెట్టి పాల్గొణ, లను కలిసి బొడ్డేడ ప్రసాద్ సాలువాతో సత్కరించి, అభినందించారు, అరకు పార్లమెంటు,నియోజకవర్గం పరిధిలో ఉన్న జడ్పిటిసిలు, ఎంపీటీసీలను,కార్యకర్తలు, ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, సూచించారు, నియోజకవర్గంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శనం చూసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎన్టీఆర్ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ సరళను సస్పెండ్ చేయాలి

**- ఆశా కార్యకర్తలు డిమాండ్**




**రావికమతం, మే 12, మేజర్‌న్యూస్:** కసింకోట ఆశా కార్యకర్త మాధవి పై భౌతిక దాడికి పాల్పడిన ఎన్టీఆర్ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ ను సస్పెండ్ చేయాలని మండలంలోని ఆశా కార్యకర్తలు సోమవారం పిహెచ్సి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘ ప్రతినిధి వజ్రపు సత్యవతి మాట్లాడుతూ కసింకోట ఆశా కార్యకర్త తన విధుల్లో భాగంగా శనివారం రాత్రి గర్భిణీని ఎన్టీఆర్ ఆసుపత్రికి ప్రసవానికి తీసుకెళ్ళిందన్నారు. ఈ సమయంలో డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్స్ సరళ కు విషయాన్ని తెలియపరచి ప్రసవం చేయాలని కోరిందన్నారు.ఆమె ఎటువంటి వైద్య చర్యలు చేపట్టకపోవడంతో గర్భిణీ కి ప్రసవం జరిగిందని చెప్పారు. దీనికి ఆగ్రహానికి గురైన స్టాఫ్ నర్స్ సరళ ఆశా కార్యకర్తపై దాడికి పాల్పడిందన్నారు. అకారణంగా ఆశా కార్యకర్తపై చేయి చేసుకున్న స్టాఫ్ నర్స్ సరళను సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## 'సింధూర్ సైనికులు' ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక పూజలు



**అచ్చుతాపురం, మే 12, మేజర్‌న్యూస్:** జనసేన అధినేత, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు భారత్ పై పాకిస్తాన్ చేస్తున్న యుద్ధ దాడిని ఎదుర్కొనే భాగంగా జరుగుతున్న ఆపరేషన్ సింధూర్ యుద్ధ మందు మన సైనికులకు దైవ బలం , వీరమరణం పొందిన మన సైనికుల ఆత్మలకు శాంతి కలగాలని ప్రత్యేక పూజలు చేసేందుకు షష్ట షణ్ముఖ ముఖ్య క్షేత్రాలు సందర్శనలో భాగంగా మధురై దగ్గరలో గల తిరుపరంకుండ్రామ క్షేత్రం నందు పూజలు చేయ నిమిత్తం ఎలమంచిలి నియోజకవర్గంలో నుండి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు వందమంది ఆదివారం ఎలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం నుండి ప్రారంభమై రోడ్డు మార్గము గుండా బస్సులు, కారుల తో బయలుదేరి వెళ్ళు చున్నారు.

## ఉడపి పాలిమర్ హెూటల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీలు

**- కల్తీ ఆహార పదార్థాలుతో వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**- ఫుడ్ సేఫ్టీ అధికారి రవికుమార్**



**నర్సీపట్నం, మే 12, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో ప్రముఖ హెూటల్ గా పేరుగాంచిన ఉడిపి పాలిమర్ హెూటల్‌లో టిఫిన్ భోజనాలు చేస్తున్నారా జాగ్రత్త సుమీ.. ఉడిపి హెూటల్‌లో ఆహార పదార్థాలలో ఏమైనా బొద్దింక సాలి పురుగు చిట్టి ఎలుక వంటివి ఉండొచ్చు జాగ్రత్త సుమీ ... ఉడిపి పాలిమర్ హెూటల్ ల కల్తీ ఆహార పదార్థాలతో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవల కాలంలో ఆహార పదార్థాల్లో బొద్దింక. చిట్టెలుక. సాలి పురుగులు వంటివి కనబడటంతో ప్రజలు వాంతులతో అనారోగ్యం చెందడం తెలిసిందే. వీరు నిర్వహించే హెూటల్స్ లో నిల్వ ఉన్న ఆహార పదార్థాలు అమ్మకం ద్వారా ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురుదవుతున్నారని పలువురు అంటున్నారు. కల్తీ ఆహార పదార్థాలతో వ్యాపారం నిర్వహించి కోట్ల సొమ్ము సంపాదిస్తున్నారని ఇన్కమ్ టాక్స్. సేల్ టాక్స్ వంటి టాక్సులు కట్టకుండా ప్రభుత్వాన్ని కూడా మోసం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ హెూటల్‌పై ఫిర్యాదులు అందుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని. హెూటల్ యజమాని వ్యవస్థలను మేనేజ్ చేయడం అతనికి బాగా అలవాటని అంటున్నారు. ఈ విషయమై సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయాన్ని బట్టి అనకాపల్లి జిల్లా డివిజన్ స్థాయి ఫుడ్ సేఫ్టీ అధికారి పి .రవికుమార్ హెూటల్ లో తనిఖీలు నిర్వహించారు. హెూటల్ నిర్వహణ బాగోలేదని ఫుడ్ సేఫ్టీ పాకించటం లేదని. ఆహార పదార్థాలు పై



మూతలవి లేకపోవడంతో సిబ్బందిని నిలదీశారు. చట్నీలు. పులిహార వంటి ఆహార పదార్థాలను శాంపిల్స్ తీసుకొని రిపోర్టు తయారుచేసి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి రవికుమార్ మాట్లాడుతూ. నర్సీపట్నంలో ఆహార పదార్థాలు కల్తీ చేస్తూ వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని. కల్తీ ఆయిలు కల్తీ సరుకులు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని కొంతమంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎటువంటి సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఆహార పదార్థాలు కల్తీ చేయడం వలన ఎంతోమందికి ప్రాణనష్టం జరుగుతాదని వ్యాపారస్తులు కాకుండా న్యాయంగా వ్యాపారాలు నిర్వహించాలని రవికుమార్ పిలుపునిచ్చారు. ఎక్కడైనా ఫుడ్ కల్తీ జరిగినట్లు తెలిస్తే ఎనీ టైం కంప్లైంట్ చేయవచ్చని ఆయన తెలిపారు. ప్రజారోగ్యం కాపాడడం మా బాధ్యతని ఆయన అన్నారు. ఈ దాడులలో నర్సీపట్నం శానిటరీ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.వా

## ఫిలడాల్ఫియా చర్చ్ వ్యవస్థాపకులు అలుగు ప్రభాకర్ జయంతి ఘనంగా నిర్వహించారు



**అచ్చుతాపురం, మే 12, మేజర్‌న్యూస్:** ంమంచిని బోధించి, మంచి మార్గంలో నడవడానికి విశేష కృషి చేసిన సంఘ సేవకుడు, ఫిలడెల్ఫియా చర్చ్ వ్యవస్థాపకుడు పాస్టర్ అలుగు ప్రభాకరరావు చిరస్మరణీయుడని ప్రముఖ క్రైస్తవ మత బోధకుడు చికిలే ప్రకాష్ అన్నారు. సోమవారం ఆయన జయంతి సందర్భంగా ఫిలడెల్ఫియా చర్చ్ లో వేడుకలు జరిగాయి. పేదల కోసం అనేక గుప్త దానాలు చేసేవారని అన్నారు. అనేక మందికి ఉచితంగా విద్య, వైద్యం అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన ద్వారా సహాయం పొంది నేడు ఉన్నతమైన స్థితిలో ఉన్న వారు కార్యక్రమం లో పాల్గొని ఆయన విశిష్టతను పొగిడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జయరాజు, యేసుదాసు, సుధీర్, జయకుమార్, తిమోతి నాయుడు, ఆయన సతీమణి సుజాత, కుమారుడు శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బి. కింతాడలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- 116 మందికి ఉచిత వైద్య పరీక్షలు**



**దేవరాపల్లి, మే 12, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో అనిల్ నీరుకొండ ఆసుపత్రి (తగరపువలస) సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు, భానోదయ గ్రామీణాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రాపేటి రామ కొండారావు మాస్టర్ ప్రోత్సాహంతో చోడవరం చక్కెర కర్మాగార చెరుకు అభివృద్ధి మండలి మాజీ డైరెక్టర్ (సీడీసీ) అన్నం రామునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించింది. మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ బూరె బాబురావు ముఖ్య అతిధులుగా ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. రోగులకు పలు వైద్య సేవలు అందించి వారికి అనిల్ నీరుకొండ ఆసుపత్రి యాజమాన్యం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 116 మందికి సాధారణ రోగులు హాజరై పలువైద్య సేవలు పొంది 26 మంది పలు అవసరమైన వివిధ ఉచిత శాస్త్ర చికిత్సలుకు ఆసుపత్రికు సిపార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం చక్కెర కర్మాగార చెరుకు అభివృద్ధి మండలి డైరెక్టర్ అన్నం రాము , మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాము ,గ్రామ మాజీ ఉప సర్పంచ్ కోమార బాబురావు ,గ్రామ పాలసంఘ మాజీ అధ్యక్షులు అన్నం సాంబమూర్తి ,వైద్య శిభిరంలో పలు విభాగ డాక్టర్లు స్త్రీవైద్య నిపుణులు శ్రావ్య ,ఏముకుల వైద్య నిపుణులు తేజ్ నారాయణ,సాధారణ వైద్య నిపుణులు కీర్తి , కళ్ళు వైద్య నిపుణులు అనూషా , చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు వర్ష , ఆసుపత్రి వైద్య శిభిర సమన్వయ కర్త ఈశ్వరి , సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ మేయర్ పీలా శ్రీనుని అభినందిస్తున్న ఆడారి మంజు



**మునగపాక, మే 12, మేజర్‌న్యూస్:** విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా పీలా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం ఆయన ఛాంబర్‌లో అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు పుష్పగుచ్ఛంతో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు, మన కూటమి ప్రభుత్వంలో విశాఖపట్నం ప్రథమ పౌరుడిగా బాధ్యత స్వీకరించిన పీల శ్రీను సారధ్యంలో విశాఖ ప్రగతి పథంలో నడిపించాలని ఆడారి మంజు కోరారు.

## నేడు అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం



**సరుబుజ్జిలి, మే 12, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురంలో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. వేద పండితులు ఆరవెల్లి భాస్కర శర్మ, ఆలయ అర్చకులు మురపాక రాంబాబు శర్మ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన,అభిషేకాలు,హొమాలు వేద పండితులు జరుపుతామన్నారు. అనంతరం ఆలయం ఆవరణలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

## పట్టణంలో త్రాగునీటికి కటకట..

**- రెండు నెలలుగా త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు.**

**- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు అధికారులు..**



**నరసన్నపేట, మే 12, మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణంలో త్రాగునీటి కష్టాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. పట్టణంలో అనేక వీధులలో త్రాగునీటి సరఫరా అంతంతమాత్రంగా జరుగుతుంది. గత నెల రోజుల నుండి పట్టణంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమస్య తీవ్రతను పట్టించుకోవడంలేదనే భావన ప్రజల్లో ఉంది. కనీసం రివ్యూ నిర్వహించి సమస్యను పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టడం లేదని స్థానిక పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస సౌకర్యమైన త్రాగునీటి కల్పనలో గ్రామపంచాయతీ విఫలమైందని బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. స్థానిక మారుతినగర్ ప్రాంతంలో నీటి సమస్యపై బోయిన నరసింహమూర్తి ఈ ఓ కు విజ్ఞప్తి చేయగా ట్యాంకర్ పంపించారని ఒక్కొక్కరికి రెండు బిందులు దగ్గరుండి సరఫరా చేసినట్లు తెలియజేశారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు త్రాగునీటి సమస్యపై దృష్టి సారించి సరఫరా మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని నరసన్నపేట పట్టణవాసులు వేడుకుంటున్నారు.

## సినీనటుడు సుమన్ సందడి..



**నందిగాం, మే 12, మేజర్‌న్యూస్:** ప్రముఖ బహు భాష సినీ నటుడు, దాదా సాహెబ్ ఫాల్కే బిరుదాంకితుడు సినీ హీరో సుమన్ సోమవారం టెక్కలి,నందిగాం లో సందడి చేసారు. టెక్కలి నియోజకవర్గంకి చెందిన తెలుగుయువత నాయకులు లబ్బా శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానం మేరకు ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన యాక్టర్ సుమన్ నీ టెక్కలి హై వే రోడ్డు లో అభిమానులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రస్తుత దేశ పరిస్థితులు కోసం కూడా అభిమానులు తో చర్చించారు. మొన్నను జరిగిన యుద్ధం లో పాకిస్థాన్ ను చాలా నష్ట పరిచినప్పటికి, యుద్ధం లో పాకిస్థాన్ విజయం సాధించింది అని సంబరాలు చేసుకోవడం చూస్తే చాలా నవ్వేస్తుంది అని అన్నారు. ఏది ఏమైనా దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ఇతర దేశాల మద్దతు తీసుకొని దేశానికి కంటికి రెప్పలా కాపడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రావివలస గ్రామ మాజీ సర్పంచ్ బడే జగదీష్, డాంకన మోహనరావు, ఈశ్వర్ రావ్, లబ్బ.అప్పన్న, అప్పోజి,నందిగాం వైన్ షాప్ అధినేత లబ్బ నర్సింహులు, కోళ్ల వేణుగోపాల్, ఐతం మధు మరియు ఇతర ప్రముఖులు అభిమానులు పాల్గొన్నారు.

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ సమస్యలు పరిష్కరించాలి యుటిఎఫ్



**నరసన్నపేట, మే 12, మేజర్‌న్యూస్:** పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, బదిలీలు మరియు ఉపాధ్యాయుల ప్రమోషన్లకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై జిల్లా విద్యాశాఖ కార్యాలయము ఎదుట యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్ బాబురావు అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ చేపడుతున్న పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియతో పాటు ఏ విధమైన స్పష్టమైన జీవో లేకుండానే రోజుకు ఒక ఆలోచనతో జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ అందరిలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని, సమస్యలపై ఉపాధ్యాయుల ఆందోళన ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పటికీ అవి నేటికీ పరిష్కారం కానందున ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు . అప్పటికి సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఈ నెల 15వ తేదీన డైరెక్టర్ ఆ స్కూల్ ఎడ్యుకేషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. జీవో 117 రద్దుచేసి దాని స్థానే కొత్త జీవో విడుదల చేసి దాని ఆధారంగా మాత్రమే పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేయాలని, అన్ని ప్రాథమిక పాఠశాలలో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులు నియమించాలని, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల స్థాయిని దిగజార్చవద్దని వారిని ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలల్లో మాత్రమే నియమించాలని ,ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియంలో కొనసాగించాలని, ఉన్నత పాఠశాలలో తరగతిలో 45 మించినప్పుడు రెండవ సెక్షన్ ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ మూర్తి మాట్లాడుతూ ఎస్జీటీలకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీ ప్రక్రియ చేపట్టాలని ,ఉర్దూ మైనర్ మీడియం బోధించే ఉపాధ్యాయులను తెలుగు మీడియం ఎస్జిటి,ఎస్ఎలతో కలిపి లెక్కించి పోస్టులు కేటాయించడం సరికాదని, అన్ని ప్రాథమిక పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ మరియు నాన్ లాంగ్వేజ్ పోస్టులు కేటాయించాలని ,అన్ని మోడల్ ప్రైమరీ స్కూల్లో 5 తరగతులు బోధించడానికి ఐదుగురు ఉపాధ్యాయులని నియమించాలని విద్యార్థుల సంఖ్య 75 మించితే పి ఎస్ హెచ్ఎం పోస్ట్ అధనంగా కేటాయిం చాలని అట్లే విద్యార్థుల సంఖ్య 120 మించితే ఆరవ ఎస్జీటీ ఆ పైన ప్రతి 30 మందికి ఒక ఎస్జీటీ చొప్పున కేటాయించాలని హైస్కూల్లో విద్యార్థుల సంఖ్య 300 దాటితే రెండవ పీడీ పోస్టు కేటాయించాలని బదిలీల జీవో తక్షణమే విడుదల చేసి వేసవి సెలవుల్లో బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని బదిలీ ప్రక్రియకు ముందే ప్లస్టు హై స్కూల్స్ ఇంటర్మీడియట్ తరగతుల బోధించడానికి అర్హులైన ఉపాధ్యాయులు నియమించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్ బాబురావు మాట్లాడుతూ 2021 తర్వాత వరుసగా రెండుసార్లు రేషనైజేషన్ గురైన ఉపాధ్యాయులకు అదనపు పాయింట్లు ఇవ్వాలని ప్రిఫరెన్షియల్ క్యాటగిరి ఉపాధ్యాయులను 50% భర్తీ చేయాలని నిబంధన కేటగిరి ఒకటి రెండు పాఠశాలలకు మాత్రమే వర్తింపజేయాలని జిల్లాలో ప్రమోషన్ సీనియా రిటీకి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు జిల్లా గౌరవ అధ్యక్షులు కే వైకుంఠ రావు మాట్లాడుతూ 610 ఉత్తర్వులతో వచ్చిన ఉపాధ్యాయుల సీనియారిటీ రక్షణ కల్పించాలని స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ పోస్టుల్లో గౌరవ హైకోర్టు తీర్పు అమలు చేసిన తర్వాత మిగిలిన పోస్టుల్లో లాంగ్వేజ్ పండితులు లభ్యం కానప్పుడు అర్హులైన ఎస్జీటీలకు ప్రమోషన్ ఇచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు యుటిఎఫ్ కోశాధికారి బి రవికుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కే రమేష్ కుమార్ అన్నజీ రావు జి నారాయణరావు వై వాసుదేవ రావు టివి టి భాస్కరరావు జి సురేష్ స్వర్ణ కుమారి,బి.శంకర్రావు,జి.కోదండరావు,బి గౌరీశ్వరరావు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దాతల ద్వారా దూర ప్రాంతాల అర్జీ దారులకు మజ్జిగ, భోజనాలు ఏర్పాటు

**- ప్రతీ సోమవారం ఒక దాత ముందుకు రావాలి**



**- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, మే 12, మేజర్‌న్యూస్:** జిల్లాలోని దూర ప్రాంతాల నుండి పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీ దారులకు దాతల ద్వారా మజ్జిగ, భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరం ఆవరణలో సియంఆర్ వారు ఏర్పాటు చేసిన మజ్జిగ, భోజనాలను కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు అర్జీ దారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని దూర ప్రాంతాల నుండి జిల్లా పరిషత్ లో ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికకు అర్జీలు తీసుకొని వచ్చే అర్జీ దారులకు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అర్జీ దారులకు ప్రతీ వారం ఒక దాత ముందుకు వచ్చి 150 లేదా 200 మందికి మజ్జిగ, భోజనాలు ఏర్పాటు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, సియంఆర్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సియంఆర్ సిబ్బంది అర్జీదారులకు మజ్జిగ, భోజనాలు అందజేశారు.ా

## అతని నేత్రాలు సజీవం



**శ్రీకాకుళం, మే 12, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లా టెక్కలి గ్రామం చిన్నబజార్ కు చెందిన కింతలి.చిట్టిబాబు 69 సంవత్సరాలు మృతి చెందారు. వారి నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకున్నారు ( కుమారులు: కింతలి .తిరుమలకుమార్ ,కింతలి. సురేష్ కుమార్,అల్లుడు డి.నేతాజీ గుప్తా) డి.శ్రీనివాసరావు(అభయ సేవ సంఘం) రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావుగారికి తెలియజేసారు. దాంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి .సుజాత , నంది .ఉమ శంకర్(ఎపిఆర్ఓ) ల ద్వారా అతని కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు,సెక్రటరీ %దీ%.మల్లేశ్వరరావు , ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్ మరియు ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన,చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని అన్నారు.నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

## నేటి నుండి రెండు పూటలా త్రాగునీరు...



**నరసన్నపేట, మే 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని త్రాగునీటి సమస్యపై గ్రామపంచాయతీ పాలకవర్గం కదిలింది. దేవాది పంప్ హౌస్ వద్ద నీటిని తోడే మోటర్లు పాడవడం వల్ల గత కొద్ది రోజులుగా పట్టణంలో త్రాగునీటి సమస్య ఏర్పడిందని, పాడైన అన్ని మోటర్లు రిపేర్ చేయించి సోమవారం పనులు పూర్తి చేసినట్లు సర్పంచ్ తెలియజేశారు . మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లీ శంకర్, ఉప సర్పంచ్ కృష్ణబాబు, వార్డు సభ్యులు రఘుపాత్రుని శ్రీధర్ దేవాది పంప్ హౌస్ వద్ద జరుగుతున్న పనులను సోమవారం పర్యవేక్షించారు. పట్టణంలో గత కొద్దిరోజులుగా త్రాగునీరుకు ప్రజలు ఇబ్బందులు గురయ్యారని, మంగళవారం నుండి ఎటువంటి ఆటంకము లేకుండా పూర్తిస్థాయిలో త్రాగునీటి సరఫరా నిర్వహిస్తామని సర్పంచ్ శంకర్ తెలియజేశారు.

## బీజేపీ పటిష్టతకు సిరిపురం విస్తృత స్థాయి పర్యటన

**- కొత్తూరు మండలంలో పలుగ్రామాల్లో పర్యటించిన జిల్లా అధ్యక్షులు సిరిపురం**

**కొత్తూరు, మే 12, మేజర్‌న్యూస్:** జిల్లా లో భారతీయ జనతా పార్టీ పటిష్టత కు ఇటీవల బాధ్యతలు చేపట్టిన సిరిపురం తెజేశ్వరరావు, శక్తి వంచన లేకుండా విస్తృతం గా పర్యటిస్తున్నారు. ఒక ప్రక్క పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తూ , మరో ప్రక్క హిందుత్వం పరిరక్షణ కు విశేషం గా కృషి చేస్తున్నారన్నది జిల్లా నగ్న సత్యం. ఇందులో భాగంగా ఆదివారం సోమవారం కొత్తూరు మండలం లో ఒక ప్రక్క పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటు మరోప్రక్క పార్టీ అభివృద్ధి కి గ్రామ స్థాయి నేతలతో చర్చలు జరుపుతున్నారు. మండలం లోని వసప గ్రామంలో మండా రామ్మూర్తి, సర్పంచ్ వలు రౌతు ఆఫీసు ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ కమిటీ అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తల పార్టీ సమావేశంలో తెజేశ్వరరావు ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోవాలో బూత్ కమిటీ అధ్యక్షులు, కార్య కర్తలకు సిరిపురం దశా నిర్దేశం చేశారు. మండలంలో ఉనికి లేని బీజేపీ పురుడు పోసుకొని బుడి బుడి అడుగులు వేసే స్థాయికి చేరుకొంది. మండల స్థాయిలో సుమారు ఎనభై బూత్ కమిటీలు వేసి, మండల కమిటీ నిర్మాణం వరకు పార్టీ చేరుకొంది.మండలం లో బీజేపీ అంటే తెలియని స్థితి లో ఉన్న పార్టీలో చేరితే మంచిదన్న అభిప్రాయానికి తీసుకొని వచ్చిన ఘనత జిల్లా అధ్యక్షులు సిరిపురానిదే నని చెప్పవచ్చు. అంబేద్కర్ శత జయంతి ఉత్సవాలు సందర్భంగా బమ్మిడి గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డిపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిరిపురం పాల్గొన్నారు.నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం హయాంలో లో వాజపేయ్ మద్దతు తో భారత రత్న ఇచ్చి గౌరవించిందని అన్నారు. అంబేద్కర్ పార్లమెంట్ సభ్యునిగా పోటీచేస్తే కాంగ్రెస్ ఓడిస్తే జనసంఘ్ పార్టీ రాజ్యసభ కు పంపించిందని అన్నారు.అదే విధంగా జిల్లా స్థాయిలో అత్యాధునిక వసతుల తో కూడిన పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశారు. కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధి కి పటిష్ట వంతమైన చర్యలు తీసుకొంటుంట్లు పార్టీ వర్గాల సమాచారం.మండల, గ్రామ స్థాయి కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోనికి తీసుకొని వెళ్లేందుకు కృషి చేస్తున్నారు. జిల్లా పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత జిల్లాకు చెందిన సీనియర్ నేతలు కొంతమంది తెర వెనుక తీవ్ర అసంతృప్తి తో ఉన్నట్లు సమాచారం. ఐతే సిరిపురం మాత్రం అవేవి పట్టించుకోకుండా తనదైన శైలిలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇటీవల బీజేపీ సీనియర్ నాయకుడు జిల్లా సీనియర్ నాయకులపై విడుదల చేసిన వీడియో సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది. పార్టీ అభివృద్ధి తో సహా హిందుత్వం ప్రజల్లో పెంపొందించేందుకు తన కృషి ముమ్మరం చేశారు, జలుమూరు మండలం లో హిందూ దేవాలయం పై క్రైస్తవ స్లోగన్స్ రాయడం పై సిరిపురం ఆందోళన చేపట్టారు. జిల్లా దేవాలయాల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరై హైందవ సంస్కృతి వ్యాప్తి కి ముమ్మర కార్యక్రమాలు చేపడుతున్నారు. కొత్తూరు మండలంమహాసింగి వరహాలక్ష్మి నరసింహ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరమ పవిత్ర త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**శ్రీకాకుళం, మే 12, మేజర్‌న్యూస్:** ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" శ్రీకాకుళం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లి చిన్నబజార్ ప్రాంతంలోలి త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. గ్రామస్తులకు గురువు గారు రచించిన 101 త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలు గురించి వివరించి వారి జీవితం లో జ్ఞానమార్గం ను అనుసరించ వలసిందిగా కోరడం జరిగింది. .శ్రీకృష్ణుడి ని విశ్వసిస్తే పౌర్ణమి వైపు నడచి జ్ఞానం తెలుసుకుని మోక్షం లభిస్తుందని తెలపడం జరిగింది. శ్రీ కృష్ణుడిని మరియు భగవద్గీత ను విశ్వశించకపోతే అమావాస్య వైపు నడచి అజ్ఞానం లో మునిగి మోక్షం పొందలేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక శ్రీకాకుళం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు సంతోష్ కుమార్ ఈశ్వర్ లాలు, సుధాకర్, రాంబాబు, అప్పన్న, దుర్గారావు, లక్ష్మి, సంతోషి, లావణ్య, రమ్య లు పాల్గొన్నారు.

## మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం/గార, మే 12, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం గార మరియు శ్రీకాకుళం నగరం గొంటి వీధి కేంద్రలలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే శంకర్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఇది గొప్ప అవకాశం అని అన్నారు.మూడు నెలల పాటు శిక్షణ పొందిన తర్వాత ఉచితంగా కుట్టు మిషన్లు అందించబడతాయి. అనంతరం మహిళలు టీం సభ్యులుగా ఏర్పడి పారిశ్రామికంగా అభివృద్ధి చెందవచ్చు" అని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగుతుంది.రోజుకు నాలుగు గంటల పాటు టైలరింగ్ శిక్షణ అందించనున్నారు.శిక్షణ పూర్తి చేసిన మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా ఇవ్వనున్నారు.ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుస్తకాల (అమ్మకాలు) దోపిడీపై చర్యలు చేపట్టండి

**- ఏబీవీపీ డిమాండ్..**



**నరసన్నపేట, మే 12, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు అమ్ముతున్న వారిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క పాఠశాల యాజమాన్యాలు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, బట్టలు, బూట్లు పేర్లతో వేలది రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రులు మోసం చేస్తున్నారని అన్నారు. ఒక్కొక్క విద్యార్థినుండి సుమారు 7వేలు నుండి 15వేలు రూపాయలు పుస్తకాలు రూపంలో వసూలు వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రుల కు పుస్తకాలు కొనుగోలు చేయాలని ఇబ్బంది పెట్టడం అన్యాయమని ఆయన అన్నారు. వెంటనే ఇటువంటి విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని, జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే విచారణ జరిపించాలని కోరారు. పుస్తకాల అమ్మకాలు ఆపకపోతే ఎబివిపి ఆధ్వర్యం లో విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతుందని తెలిపారు.

## మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం



**ఆమదాలవలస, మే 12, మేజర్‌న్యూస్:** మహిళలకు అన్ని రంగాల్లో స్వయం ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం మండల పరిషత్ ఆవరణలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారముతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో తొలి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వివరించారు. ఈ కుట్టు మిషన్లో ద్వారా మహిళలు ఆర్థికంగా బాధపడి మరికొందరికి ఉపాధి ఇచ్చే విధంగా ఉండాలని మహిళలకు సూచించారు. మహిళల అభ్యున్నతికి ఆర్థిక బలోపేతానికి అవసరమైన అన్ని పథకాలను ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. నియోజవర్గంలో 500 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లకు అవకాశం కల్పిస్తుందని అన్నారు. అందులో భాగంగా మొదట విడుదల 150 కుట్టుమిషన్లు లబ్ధిదారులకు 90 రోజులు ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా అందజేయడం జరుగుతుందని వివరించారు. అర్హత ఉన్న మహిళలందరికీ ఆన్లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకుంటే కుట్టుమిషన్లు ఉచితముగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. పేదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని వివరించారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత, తమ్మినేని విద్యాసాగర్, రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మండల పార్టీ నాయకులు నూకరాజు, తమ్మినేని శ్రీనివాసరావు, నాగళ్ళ మురళి, సూర్యం, అన్నెపు భాస్కరరావు, హనుమంతు బాలకృష్ణ, ఎంపీడీవో రోణింకి వెంకట్రావు, ఏవో వాసుదేవరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఆర్ గడ్డెమ్మ, కార్పొరేషన్ సిబ్బంది మెట్ట చంద్రశేఖర్, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ సైనికుల క్షేమానికి జనసైనికుల పూజలు..

**- నేడు కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు.**
**: ఇన్చార్జి బలగ ప్రవీణ్ కుమార్ పిలుపు**



**నరసన్నపేట, మే 12, మేజర్‌న్యూస్:** దేశ రక్షణ కొరకు భారత వీరసైనికులు పోరాడుతున్న తరుణంలో దేశప్రజలు అందరూ వీరసైనికుల క్షేమాన్ని, విజయాన్ని కోరుతూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఆ భగవంతుడిని ప్రార్థించాలని జనసేనపార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 13 వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు కోటబొమ్మలిలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మతల్లి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ ,10 నియోజకవర్గ జనసేన ఇంచార్జ్‌లు నేతృత్వంలో జరుగుతున్న ఈ పూజా కార్యక్రమాల్లో జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.నియోజకవర్గ జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొని దేశ రక్షణ కొరకు భారత వీరసైనికులు క్షేమాన్ని,విజయాన్ని చేకోరేలా కొత్తమ్మ తల్లి దీవెనలు అందేలా ప్రార్థిద్దామని అందరూ తప్పకుండా హాజరు కావాలని జనసేన నరసన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.

## రామకోటి పుస్తకం వ్రాసిన కృష్ణ కుమారికి ఘన సన్మానం



**టెక్కలి, మే 12, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని టెక్కలి వలస గ్రామానికి చెందిన కృష్ణ కుమారి పుష్కర కాలం పాటు వ్రాసినందుకు ఎన్. బూర్జ వలస గ్రామ బొంగి చిన్నం నాయుడు తవిటి నాయుడు ఘనంగా సన్మానించారు. చాతుర్మాస యజ్ఞం చేయడం వల్ల కలిగే ఉపయోగాలు ఆధ్యాత్మికతతో పాటూ అన్ని రకాల సేవా గుణాల పైన ప్రవచనాలు జరిపించారు..అలాగే కామన్న వలస రామానంద పరమ హంస ఆశ్రమ సద్గురువు స్వామి పలు శ్లోకాల ద్వారా భావ ప్రకటన చేశారు. కార్యక్రమంలో వారితో పాటు ఇతర ఆశ్రమ నిర్వాహకులు పలువురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బైదలాపురం బాధలు తీర్చిన బగ్గ

**: మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ**



**సారవకోట, మే 12, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం బైదలపురం-కరకవలస గ్రామాల మధ్య వంశధార ఎడమ ప్రధాన కాలువ పై ఉన్న వంతెన గత వైకపా ప్రభుత్వంలో 2020 వ సంవత్సరంలో కూలిపోయి, ఐదేళ్లు గడిచినా అప్పటి స్థానిక శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పూర్తి చేయలేకపోయారని, కనీసం పట్టించుకోలేదని, బైదులాపురం వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కత్తిరి వెంకటరమణ అన్నారు. బైదలాపురం వంశధార ఎడమ కాలువ దాటే ప్రయత్న'లో ఒక నిండుప్రాణం గాలిలో కలిసిపోయిందని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి అధికారంలోకి రాగానే వంతెనా నిర్మాణం'కు ప్రణాళికలు సిద్ధం చేసి అధికారులుకు ఆదేశాలు ఇవ్వటమే కాకుండా, నిరంతరము పర్యవేక్షించి బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టి స్థానిక ప్రజల బాధలు తీర్చారని, నేడు శరవేగంగా పనులు జరుగుతున్నాయని కత్తిరి అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేందుకు అడ్డగంగా అనకట్టు వేసి పనులు ఊపు అందుకున్న తరుణంలో రెండో పంట వరి సాగునీటీ సరఫరా సమస్యతో రైతులు శాసనసభ్యులు దృష్టికి తీసుకొని వెళ్ళిన పిదప బైదాలపురం గ్రామస్తులు, ఆయకట్టు రైతులను, అధికారులను సమన్వయం చేసుకొని సొంత నిధుల'తో వెనువెంటనే పైపులు పంపి రైతులకు సాగు నీరు అందించి వేలాది ఎకరాలు వరి పంటలు కాపాడిన అపారభగీరధుడు బగ్గ ఖ్యాతిని ఆర్జించారని, ప్రజల కొరకు అవసరమైన అభివృద్ధి పనులు నిర్వహించడంలో శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి పార్టీలకు అతీతంగా పనిచేసే నాయకుడని, అభివృద్ధి అంటే బగ్గ అనే నినాదం పొందిన నాయకుడు రమణమూర్తి అని కత్తిరి వెంకటరమణ అన్నారు. బ్రిడ్జి పూర్తి చేయటం ద్వారా బైదాలాపురం గ్రామస్తులు శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి'కు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారని వెంకటరమణ తెలియజేశారు.

# ఘనంగా ముగిసిన వరహాలక్ష్మి నరసింహా స్వామి ప్రతిష్ట

**- కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు**





**కొత్తూరు, మే12, మేజర్ న్యూస్:** పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలం మహాసింగి గ్రామం లో గోగుల ప్రసాద నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వరహాలక్ష్మి నరసింహా స్వామి విగ్రహ ప్రతిష్ట కార్య క్రమం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమం ప్రసాద నాయుడు, సర్పంచ్ భగవాన్ దాస్ నాయుడు పర్యవేక్షణలో జరిగిన మహో త్సవం సోమవారం ముగిసాయి. స్వామివారి కళ్యాణం అనంతరం సోమవారం వైశాఖ సుద్దపౌర్ణమి సందర్భంగా మహాసింగి గ్రామస్తులు గత కొన్నేళు గావస్తున్న ఆనవాయితీగా అమ్మవారికి సీర సారె కానుకగా సమర్పించారు. అనంతరం ప్రముఖ ప్రవచనాల వక్త యాలాల శ్రీనివాసరావు చెప్పిన ప్రవచనాలకు భక్తులు పరవశించారు. ముగింపు కార్యక్రమానికి జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తెజేశ్వర రావు హాజరయ్యారు. స్వామివారిని సందర్శించు కొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సిరిపురం తో సహా రిటైర్డ్ ఉద్యోగులు సంఘం మాజీ అధ్యక్షులు శెట్టి భానోజీరావు శ్రీనివాసరావు కు ఆలయ కమిటీ సభ్యులు గోగుల వర ప్రసాద నాయుడు, సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు , కర్లెమ్మ సర్పంచ్ యల్ భగవాన్ దాసు నాయుడు సన్మానించారు. ఆలయ మహోత్సవాలు అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాదం కార్యక్రమం భక్తులు హాజయ్యారు. ముగింపు రోజున పేదల కు వస్త్రాలను కమిటీ సభ్యులు అందజేశారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ, తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్ పలువురు నేతలు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, పడాల లక్ష్మణ రావు, శెట్టి భానోజీరావు, యల్ జనార్ధనారావు, పొగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

# జీడి కార్మికులకు వేతనాలు పెంచాలి

**- 30 శాతం పెంచుతూ వేతన ఒప్పందం చేయాలి**

**- చట్ట ప్రకారం కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి**



**పలాస, మే 12, మేజర్‌న్యూస్:** జీడి కార్మికులతో ప్రతి రెండేళ్లకు జరిగే వేతన పెంపు ఒప్పంద నిబంధనలో భాగంగా ఈ ఏడాది కూడా వేతనాలు పెంచేందుకు జీడి పరిశ్రమ దారులు అంగీకరించే విధంగా నిర్ణయం తీసుకోవాలని పలాస క్యాజు లేబర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం పలాస జీడి ఉత్పత్తిదారుల సంఘం (పిసిఎంఎ ) అధ్యక్షులు మల్లా శ్రీనివాసరావును కలిసి జీడి కార్మికుల సమస్యలు వివరించి వాటిని పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం క్యాజు లేబర్ అసోసియేషన్ అధ్యక్షులు అంబటి ఆనంద్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన ఒప్పందాలు జరుగుతూ వస్తున్నాయని,గతంలో కార్మికులు ఎటువంటి సమ్మెకు వెళ్లకుండానే వేతన ఒప్పందం పూర్తిచేసినట్లుగానే 2025-2027కు వేతన సవరణ యధావిధిగా 30 శాతం పెంచుతూ ఆమోదించి వేతన సవరణ ఒప్పందంలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందం ప్రకారం వేతన సవరణ ఖచ్చితంగా జరగాలని కోరారు. కార్మికులు పొందే వేతనాలకు సంబంధం లేకుండా ప్రభుత్వం పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు అమలు జరగాలని డిమాండ్ చేశారు. ఇ. ఎస్ ఐ, మరియు పి ఎ ఫ్ ప్రతి కార్మికుడుకు మరియు కార్మికరాలకు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించి, జీడి పరిశ్రమల్లో కార్మికులకు త్రాగడానికి మంచి నీరు, టాయ్ లెట్ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయుకులు శిష్టు. గోపి,అంబటి. ఆనందరావు, సిఐటియు నాయకులు నెయ్యల. గణపతి, గజ్జి. బాలయ్య, కొవిరి. జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనముగా శ్రీ కోదండ రామ ఆలయ ప్రతిష్ట మహోత్సవం



**మెలియాపుట్టి, మే 12, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని గొప్పిలి గ్రామంలో శ్రీ కోదండరామ ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం నుండి ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమాలు గ్రామ సర్పంచ్ పల్లి జయసుధ, యోగి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు . శ్రీరాముడు ,లక్ష్మణుడు, సీత, ఆంజనేయస్వామి విగ్రహాలను రథాలుపై ఇచ్చి గ్రామములో జై శ్రీరామ్ అంటూ భక్తులు నినాదాలు చేస్తూ తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. రూ. కోటితో నిర్మాణం చేపట్టిన కోదండ రామా లయం ప్రారంభ మహోత్సవం కార్యక్రమాలు సోమవారం నుంచి బుధవారం వరకు నిర్వహిస్తు న్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు .అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ట జరిగిన రోజున ఆలయ నిర్మాణం ప్రారంభించి పనులు పూర్తిచేశారు. కాకినాడ నుంచి ప్రత్యేకంగా శిల్పులతో చెక్కించిన సీతా రాములు, లక్ష్మణుడు ఆంజనేయుడి విగ్రహాలు తెప్పించినట్లు తెలిపారు. వేద పండితులు నగరంపల్లి విశ్వనాథ శర్మ , అంపోలు రాంప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు శ్రీ కోదండరామ ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడురోజుల పాటు, పూజలు, హెూమాలు, అన్నదాన కార్యక్రమాలు,భరతనాట్యం, సత్యహరిశ్చం ద్ర, సీతాస్వయంవరం నాటకాలు, భజనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలి




**టెక్కలి, మే 12, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు అమ్ముతున్న వారిపై విద్యాశాఖ అధికా రులు చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క పాఠశాల యాజమాన్యాలు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, బట్టలు, బూట్లు పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రులు మోసం చేస్తున్నారని ఆయన అన్నారు ఒక విద్యార్థినుండి సుమారు 7000 నుండి 15000 రూపాయల వరకు పుస్తకాలు రూపంలో వసూలు వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రుల కు పుస్తకాలు కొనుగోలు చేయాలని ఇబ్బంది పెట్టడం అన్యాయమని ఆయన అన్నారు. వెంటనే ఇటువంటి విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సంఘటనలపై విచారణ జరిపించాలని కోరారు. పుస్తకాల అమ్మకాలు ఆపకపోతే ఎబివిపి ఆధ్వర్యం లో విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతుందని తెలిపారు.

# అంగన్వాడి సెంటర్లను తనిఖీ



**మెలియాపుట్టి, మే 12, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని గొప్పిలి సెక్టార్ పరిధిలో భరణికోట, భరణికోట కాలనీ ,భావనాపురం, చొంపాపురం తదితర గ్రామాలలో అంగన్వాడి సెంటర్లను సిడిపిఓ విములరాణి సోమవారం తనిఖీలు చేశారు. అంగన్వాడి సెంటర్ల లో భోజనాలు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. జూన్ 10 వరకు బాల వికాస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల సంజీవిని యాప్ లో అంగనవాడి టీచర్లు హెల్పర్లు, ప్రీస్కూల్ హాజరు నమోదు చేయాలన్నారు. ఆధార్ కార్డులు లేని పిల్లలకు ఆధార్ ఎన్రోల్మెంట్ చేయించాలన్నారు. అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వం ఇస్తున్న పోషకాహారాలు భోజనాలు సక్రమంగా అందజేయాలన్నారు. ఆమెతోపాటు సూపర్వైజర్లు ఉన్నారు.

# రైతు హక్కులు మా నినాదం

**- ఉత్తరాంధ్ర సాధన సమితి (యు ఎస్ ఎస్)**




**బొబ్బిలి, మే 12, మేజర్‌న్యూస్:** బొబ్బిలి ఆర్. టి.సి .కాంప్లెక్స్ దరిలో ఎన్. జి. ఓ. హోం. హాల్ లో సోమవారం సమావేశం జరిగింది. ఉత్తరాంధ్ర సాధన సమితి వ్యవస్థాపకులు, అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మినాయుడు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. అనేక మంది రైతు నాయకులు పాల్గొని జై జవాన్ అంటూ పాకిస్తాన్, భారత్ యుద్ధం కారణంగా మన భారత్ సైనిక బిడ్డలు అమర వీరులకు ముందు 3 నిమిషాలు శ్రద్ధాంజిలి ఘటంచారు. జై కిసాన్ అంటూ రైతు దేశానికి వెన్నెముక రైతు పండించేది వరి లేకుంటే మన పని హరి. అన్నం పెట్టే రైతన్నకు ప్రభుత్వం సాగు ,త్రాగు నీరు కు త్వరితగతిని ప్రాజెక్టులు పూర్తిచేసి రైతు సంక్షేమానికి పెద్దపీట వేయాలి అని ప్రభుత్వాన్ని కోరుతూ. రైతులు అందరు ఐక్యతగా మన హక్కులు కి పోరాడి సాధించుకోవాలి అనే నినాదాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు నాయకులు ఉత్తరాంధ్ర సాధన సమితి అధ్యక్షులు వేమిరెడ్డి. లక్ష్మం నాయుడు రాష్ట్ర ఎన్జీఓ హెూంలో నాయకులు. హ రౌతు రామ్మూర్తి నాయుడు, రైతు నాయకులు గోపాలం గారు,ఎంచార జాతులు అభివృద్ధి మండలి గౌరవ సలహాదారులు రాముద్రి. గోవింద రావు. జై హింద్ శ్రీనివాస రావు రైతు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## 50శాతం రాయితీతో పశుదాణా పంపిణీ



**రామభద్రపురం,మే12(మేజర్ న్యూస్:** సోమవారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని సచివాలయం వద్ద పాడి రైతులకు 50శాతం రాయితీతో పశుదాణా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామక్రిష్ణ,స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పాడి రైతులను ప్రోత్సహిస్తూ అనేక పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండల పశు వైద్యాధికారి డాక్టర్ హిరణ్య మాట్లాడుతూ పాడి రైతులకు 50శాతం రాయితీతో సమీక్రుత దాణా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.భారత్ పశు ధన్ యాప్ లో రైతు పేరు నమోదు చేసుకోవాలని,పశువులకు టీకాలు వేయించాలని తెలిపారు.తెల్ల రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలని మొదట రైతుకు ఒక బేగు మాత్రమే ఇస్తారని, దీనికోసం దగ్గర్లో ఉన్న రైతు సేవా కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.50కేజీల దాణా సంచి 1100/-రూపాయిలని,రైతు 555రూపాయిలు మాత్రమే చెల్లించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా అధ్యక్షుడు కనిమెరక వెంకటి, రైతులు,పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రెండు వృత్తి విద్యా కోర్సులు మంజూరు



**పూసపాటిరేగ, మే 12, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రెండు వృత్తి విద్యా కోర్సులు మంజూరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచే ఎం ఎల్ టి విద్యా కోర్స్ తోపాటు ఎం పి హెచ్ డబ్ల్యు ( ఎఫ్) విద్య కోర్స్ కూడా అందుబాటులోకి వచ్చినట్లు స్పష్టం చేశారు. వీటికి సంబంధించిన ప్రతులను ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దృష్టికి తీసుకువెళ్లారు. దీనితో ఎమ్మెల్యే మాధవి కూడా రెండు వృత్తి విద్యా కోర్సులు అందుబాటులోకి రావడం వలన విద్యార్థులకు ద్వారా ఉపాధి మార్గాలు ఏర్పడేందుకు అవకాశాలు ఏర్పడతాయి అన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు

**– పాల్గొన్న బొబ్బిలి డీఎస్పీ భవ్యా రెడ్డి**



**బొబ్బిలి, మే 12, మేజర్‌న్యూస్:** రావు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి భవ్య రెడ్డి బుద్ధుడు గురించి ముఖ్యమైన విషయాలని యువతకు చెప్పడం జరిగింది. బౌద్ధమతంలో అత్యంత పవిత్రమైన రోజు ఒకటి వైశాఖ మాసంలో పౌర్ణమి నాడు జరుపుకునే సోమవారం గౌతమ బుద్ధుని జననం మరియు ఆయన జ్ఞానోదయాన్ని గుర్తిస్తుంది ప్రపంచవ్యాప్తంగా భక్తులు ప్రార్థన లో చేయడం మఠాలను దర్శించడం మరియు బుద్ధుని అకాల బోధనలను ప్రతిబింబించడం ద్వారా ఈ సందర్భాన్ని ఆచరిస్తారు. శాంతి కర్త మరియు ఆధ్యాత్మికత ఆత్మ పరిశీలన చేయాలి.

## అంతర్రాష్ట్ర సమన్వయంతో అక్రమ మద్యం తయారీ యూనిట్లపై పెద్ద ఎత్తున దాడి

**పార్వతీపురం, మే 12 మేజర్ న్యూస్ :**జిల్లాలో అక్రమ మద్య తయారీ యూనిట్లపై అంతర్రాష్ట్ర సమన్వయంతో పెద్ద ఎత్తున దాడి నిర్వహించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.శ్రీనాథుడు తెలిపారు. అక్రమ మద్యం తయారీకి వ్యతిరేకంగా నిరంతరం చర్యలు తీసుకుంటున్న ఎక్సైజ్ శాఖ, ఒడిశా ఎక్సైజ్ అధికారులతో కలిసి సోమవారం ఒడిషా రాష్ట్రం రాయగడ జిల్లాలోని గుణుపూర్ బ్లాక్‌లోని కొత్తగూడ, కంగమానుగూడ, సరిహద్దు వెంబడి ఉన్న చీడివలస, కర్లి గ్రామాల అటవీ ప్రాంతాల్లోని అధిక సాంద్రత కలిగిన అక్రమ మద్యం తయారీ మండలాలపై పెద్ద ఎత్తున దాడి చేసినట్లు చెప్పారు. ఈ దాడిలో 23,000 లీ. పులియబెట్టిన బెల్లం ఊట (అక్రమ మద్యం తయారీలో ముడిసరుకుగా ఉపయోగించేది)ను స్వాధీనం చేసుకొని, అక్కడికక్కడే ధ్వంసం చేసినట్లు చెప్పారు. అలాగే 440 లీటర్ల ఐడీ (ఇలిసిట్లీ డిస్టిల్డ్) మద్యాన్ని పట్టుకొని ధ్వంసం చేశామని పేర్కొన్నారు. ఇద్దరిపై రెండు కేసులు నమోదు చేశామని, పలువురు అనుమానితులను కూడా ఈ దాడిలో గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం తదుపరి విచారణ కొనసాగుతోందని వివరించారు.ఆంధ్రప్రదేశ్-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మద్యం తయారీ మరియు స్మగ్లింగ్‌ను అరికట్టడానికి ఉద్దేశించిన విజయవంతమైన ఈ ఉమ్మడి ఆపరేషన్‌లో, ఆంధ్రప్రదేశ్ఒడిశా రెండు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మరియు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో ఈ ఆపరేషన్ జరిగిందని అన్నారు.అక్రమ మద్యం వ్యవస్థపై సజాతీయ చర్యలు తీసుకోవడానికి ఈ అంతర్రాష్ట్ర ఆపరేషన్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం ఇలాంటి కఠినమైన చర్యలను కొనసాగిస్తామన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో మరింత విజిలెన్స్ పెంచి, అక్రమ మద్యం తయారీని పూర్తిగా నిర్మూలించడానికి ఇలాంటి సంయుక్త ఆపరేషన్లు కొనసాగిస్తామని చెప్పారు. ఈ సమన్వయ ఆపరేషన్ లో మన రాష్ట్రానికి చెందిన 38 మంది, ఒడి శా రాష్ట్రం నుంచి 12 మంది వెరసి 50 మంది ఎక్సైజ్ అధికారులు ఈ దాడిలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటాం

**– మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి**



**బొబ్బిలి, మే 12, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని ఆయా వార్డుల లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు.ఈ మేరకు సోమవారం కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మెస్త్రీలు, వార్డు శానిటేషన్ ఎండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో సంఘ వీధి, చాకలి వీధి, బాపూజీ స్కూల్ రోడ్డు మరియు నంబియార్ మిల్లు వెనక రోడ్డు లలో పర్యటించారు. అనంతరం సంఘ వీధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి కాలువల్లో పూడికలను తొలగించాలని ఆదేశించారు. చాకలి వీధిలో నూతనంగా వేసిన పైప్ లైన్ పనులను పరిశీలించి అక్కడ ఉన్న డేబ్రీస్ తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. చాకలి వీధిలో కాలువకు స్లోప్ వేయించాల్సినదిగా 3వ వార్డు మెంబర్ వారు కోరగా నిధుల మంజూరు బట్టి పనులు చేపట్టబడతాయని తెలియజేసారు.

## గ్రంథాలయంలో పిల్లలకు నృత్య పోటీలు



**తెర్లాం, మే 12, మేజర్‌న్యూస్:** వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో పిల్లలకు సోమవారం నృత్య పోటీలు ఏర్పాటు చేశారు. గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి నేతృత్వంలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభ పాటలను ప్రదర్శించే నిమిత్తం నృత్యాలతో పాటు వివిధ రకాల కళలు పైన పోటీలు నిర్వహించారు అదేవిధంగా చరిత్ర కారులు వారి విజయ గాథలను వివరించి వారిని ఉత్తేజపరిచారు. అలాగే పిల్లలకు పుస్తక పఠనం ద్వారా నీతి కథలు పిట్ట కథలు జానపద కళలు సాహిత్యం పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉపయోగపడే పనులు చేయండి

**పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**



**పార్వతీపురం, మే 12, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులతో ప్రజలకు ఉపయోగం కలగాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఏపీఓలకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామీ ఏపీఓలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద అనేక పనులను చేపట్టుకోవచ్చని, తద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని గుర్తుచేశారు. మొక్కుబడిగా ఉపాధి పనులు చేయకుండా ప్రజల అవసరాలను గుర్తించి, వారికి ఉపయోగపడే పనులపై దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలో ఫారం పాండ్స్ కి అత్యధిక ప్రాధాన్యత ఉందని, తద్వారా వ్యవసాయ, ఉద్యాన వన పంటలకు సాగునీటిని అందించుకునే సౌలభ్యం కలుగుతుందని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కార్యక్రమం ద్వారా కొబ్బరి మొక్కల పెంపకం చేసుకోవచ్చని, ఈ ఏడాది 5 వేల ఎకరాలు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు కలెక్టర్ వివరించారు. దీనిని డ్రైవ్ మోడ్ లో త్వరలో చేపట్టబోతున్నామని, ఇందుకోసం నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, డ్వామా ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, ఏపీఓలు సమన్వయం చేసుకొని నీటి సౌలభ్యం ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని పేర్కొన్నారు. అలాగే ఫిష్ పాండ్స్, ఇతర కార్యక్రమాలను చేసుకోవచ్చని, వీటన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి, వాటిని ఉపయోగించుకునేలా ఏపీఓలు శ్రద్ధ చూపాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు దృష్ట్యా ఉపాధి పనులు జరిగే ప్రదేశాల్లో వేతనదారులతో పాటు ఏపీఓలు, క్షేత్ర సహాయకులు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డ్వామా పీడీ కె.రామచంద్రరావు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో సవరణలపై రాజకీయ పార్టీలతో సమావేశం



**బొబ్బిలి, మే 12, మేజర్‌న్యూస్:** గౌరవ శ్రీ భారత ఎన్నికలు సంఘంకు వారి ఆదేశాలు, ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వారి ఆదేశాలు మరియు శ్రీ కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, విజయనగరం వారి ఆదేశాలు ప్రకారం సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ మేరకు సహాయ ఎన్నికల అధికారి గౌరి శంకర్రావు ఆధ్వర్యంలో బొబ్బిలి తహసీల్దార్ వారి కార్యాలయంలో శ్రీ సహాయ ఎన్నికల నమోదు అధికారి మరియు స్థానిక ఉప తహశీల్దార్ బొబ్బిలి వారి అధ్యక్షతన, బొబ్బిలి నియోజకవర్గం ఎన్నికల ఉప తహసీల్దార్ వారి ఆధ్వర్యంలో నియోజకవర్గం పరిధిలో ఉన్న అందరు జాతీయ మరియు ప్రాంతీయ రాజకీయ పార్టీల యొక్క అధ్యక్షులు మరియు వారి తరఫున హాజరయ్యారు. ఆయా ప్రతినిధులతో నెలవారీ సమావేశంలు జరిగింది. ఇందులో చర్చనీయాంశములు అవసరమైన చోట పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, ఓటరు జాబితా సరళీకరణ, నిరంతర ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, బదిలీలు ప్రక్రియ, డూప్లికేట్ ఓటర్లు,ఎపిక్ నెంబర్లను ఓటర్ల విచారణ మరియు ఓటరు కార్డుకు ఆధార్ నెంబర్ అనుసంధానం తదితర ఎన్నికల అంశములపై సమావేశం నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో డిటి సుబ్బారావు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్



**ఆరిలోవ, మే 12, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డులో స్థానిక సమస్యలపై వార్డు కార్పొరేటర్ కెల్లసునీత సత్యనారాయణ మహా విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాస్ ను మేయర్ ఛాంబర్ లో కలిసి వార్డు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని మేయర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## సీరత్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా (సుంతి)వైద్య శిబిరం



**అక్కయ్యపాలెం, మే 12, మేజర్‌న్యూస్:** ఇస్లాం మతం ఆచార ప్రకారం ఉచిత (ఖత్నా)వైద్య శిబిరం కార్యక్రమం దొండపర్తి సింకా గ్రాండ్ లో సోమవారం సిరత్ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. విజయవాడ నుంచి విచ్చేసిన ప్రముఖ డాక్టర్ ఎం డి మౌల వారి వైద్య బృందం తో ఖత్నా (సుంతి)చేశారు. విశాఖ జిల్లా లోని పలు ప్రాంతాలకు చెందిన ముస్లిం పిల్లలకు సుంతి చేపట్టారు. వారికి మందులు, సిరప్ లను నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్బంగా సిరత్ కమిటీ అధ్యక్షులు ఎస్ కే లతీఫ్, గౌరవ అధ్యక్షులు హైదరాలి సింకా మాట్లాడుతు పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా (ఖత్నా)సుంతి వైద్యం ప్రతి ఏటా సుమారు 250 పిల్లలకు నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు సుమారు 250 మంది పిల్లలకు ఉచిత (ఖత్నా)చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిరత్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మహబూబ్ అలి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం డి అలి,మహబూబ్ షరీఫ్, ముస్తాఖ్ అహమ్మద్, ఎస్ కె అహమ్మద్ వలి, ఎం డి రహమతుల్లా, శుఖీభవ డైరెక్టర్ హాజీ మీర్ అబ్బాస్ హుసేన్, మునీర్ ఖాన్ బాబా, అబ్దుల్ మునీర్ ముషాద్, తదితరులు ఖత్నా వైద్య శిబిరానికి వైద్య సేవలు అందజేశారు. ముందుగా ఉచిత ఖత్నా (సుంతి)వైద్య శిబిరాన్ని మునీర్ ఖాన్ బాబా అల్లాహ్ నామస్మరణ తో ప్రారంభించారు.

## ఆరిలోవ ఎఫ్ అర్ యు లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**ఆరిలోవ, మే 12, మేజర్‌న్యూస్:** వృత్తుల్లో నర్సింగ్ వృత్తి మహోన్నతమైనదని ఆరిలోవ ఫస్ట్ రిఫరల్ యూనిట్ ఎఫ్ ఆర్ యు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత అన్నారు.ఆరిలోవ ఎఫ్ ఆర్ యు లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత ఆధ్వర్యంలో డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ రాగసుధ పర్యవేక్షణలో అత్యంత ఘనంగా జరిగాయి. ముందుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం హాస్పిటల్ స్టాఫ్ నర్సులు ప్రమీల, ఉమా, సుమా తో కేక్ కట్ చేయించి డాక్టర్ రాగసుధ, డాక్టర్ వెంకటేశ్వరరావులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజును అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. 1854-1856 మధ్యకాలంలో క్రిమియాలో ఘోర యుద్ధం జరిగిందన్నారు. ఆ యుద్ధం కారణంగా క్షతగాత్రులైన వారికి నైటింగేల్ అందించిన సేవలు అమోఘమని కొనియాడారు. ఎటువంటి వసతులు లేని ఆనాటి రోజుల్లో నైటింగేల్ క్షతగాత్రులకు అద్భుతమైన సేవలను అందించారని చెప్పారు. ఎందరో క్షతగాత్రులు కోలుకునేలా నైటింగేల్ నర్సుగా చేసిన సేవలను ప్రశంసించారు. నేడు నర్సులుగా ఉన్నవారు నైటేంగేల్ ను ఆదర్శంగా తీసుకొని రోగులకు సేవలు అందించాలన్నారు. ఎఫ్ ఆర్ యు ద్వారా నర్సులు రోగులకు అందిస్తున్న సేవలను ఈ సందర్బంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ ఎన్ ఎం లు శ్రీదేవి,విజయకుమారి,బేబీ కుమారి, చిట్టి,సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి పరిశీలకులుగా నియమితులైన గురుమూర్తి రెడ్డికి అభినందనలు



**కూర్మన్నపాలెం, మే 12, మేజర్‌న్యూస్:** రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ వైయస్సార్సీపి పరిశీలకులుగా నియమితులైన తిప్పల గురుమూర్తి రెడ్డిని సోమవారం 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వారి స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించారు. కొత్తగా నియమితులైన పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకులుగా వారి సేవను గుర్తించి పదవి ఇచ్చారని సీనియర్ నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ గురుమూర్తి రెడ్డి మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని అలాగే మన మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి నమ్మకానికి మారుపేరని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో నిలిచిన వ్యక్తులను మర్చిపోకుండా గుర్తించి వారిని ఉన్నత స్థానంలో నిలబడతారని మరిన్ని పదవులు ఇచ్చే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి ప్రగడ వేణు బాబు, ఇల్లపు రాము, వార్డ్ ప్రధాన కార్యదర్శి ముద్దపు దామోదర్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శిదుగ్గపు దానప్పలు, సీనియర్ నాయకులు బోండా గోవిందరాజులు, సబ్బవరపు ఈశ్వరరావు, దాసరి అప్పుడు,ప్రగడ శంకర్రావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

### - పేదలకు చీరలు పంపిణీ - అన్నదాన కార్యక్రమం



**పెద గంట్యాడ, మే 12, మేజర్‌న్యూస్:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. 76 వార్డు నడుపూరు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మ దిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా 76 వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీ తో గెలిచి రికార్డు సృష్టించిన నేత పల్లా శ్రీనివాసరావు అని అన్నారు. ఆయనను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అధ్యక్షులు గా నియమించి మరింత బాధ్యతలు అప్పగించడం మన ప్రాంతానికి ఎంతో గౌరవమని అని అన్నారు. భవిషత్తు లో మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. కార్య క్రమంలో టీడీపీ నేతలు పీత రమణ, కూన వెంకట రావు, సత్యారావు, రాజ, గెడ్డం చంటి, జీలకర రమణ, సతీష్, నాగు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## నేడు జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

### - జిల్లా పరిషత్ సీఈవో పి. నారాయణమూర్తి

**విశాఖపట్నం, మే 12, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ అధ్యక్షతన ఈనెల 13న (మంగళవారం) ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో పి. నారాయణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ ఛైర్పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన ఆమె ఛాంబర్ సమీపంలోని వి.సి.హాలులో, జడ్పీ సమావేశ మందిరంలో ఒకటి నుంచి ఏడు వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు వేర్వేరుగా ఉదయం 10.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. 2, 5వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 10.00 గంటలకు, 3, 4వ స్థాయీ సంఘ సమావేశాలు 11.00 గంటలకు, 1, 6, 7వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 12.00 గంటలకు జరుగుతాయని వివరించారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, సంబంధించిన ప్రగతి నివేదికతో అధికారులు సమావేశాలకు హాజరుకావాలని ప్రకటన ద్వారా కోరారు.

## నర్సుల కొరతను అధిగమించాలి

### -అపోలో హాస్పిటల్స్ చీఫ్ నర్సింగ్ సూపరింటెండెంట్ రాఘవేణి

**విశాఖపట్నం, మే 12, మేజర్‌న్యూస్:** ఆరోగ్య సంరక్షణలో అత్యంత కీలకమైనప్పటికీ తగిన గుర్తింపు పొందని హీరోలుగా నర్సులు నిలుస్తారని అపోలో హాస్పిటల్స్ చీఫ్ నర్సింగ్ సూపరింటెండెంట్ రాఘవేణి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మనం గుర్తించినప్పటికీ, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను సమ్మిళతంగా ఉంచటంలో నిశ్శబ్దంగా తమ పని చేసుకుంటూ వెళ్లిపోయేది నర్సులు అన్నారు. రోగ నిర్ధారణకు ముందు, తరువాత కూడా నర్సులు మనతోనే ఉంటారన్నారు. ఆరోగ్య స్థితి గమనించడం, తదనుగుణంగా ప్రతిస్పందించడం, రోగికి భరోసా ఇవ్వడం చేస్తారు. వారి పని, వారి విధులకు మించి ఉంటుందన్నారు. వారు ఆరోగ్య సంరక్షణ కార్యాచరణ కు వెన్నెముక లాంటివారని,రోగి సంరక్షణలో అత్యంత కీలకం చాలా వరకూ ఆసుపత్రిలలో, రోగులు ఎక్కువగా చూసే మరియు వినే వ్యక్తి నర్సు. వారు రోగి పురోగతిని పర్యవేక్షిస్తారు, చికిత్సను నిర్వహిస్తారు , కుటుంబాలు అనిశ్చితంగా లేదా ఆందోళన చెందుతున్నప్పుడు ఏమి జరుగుతుందో వివరిస్తారని చెప్పారు. భారతీయ వార్డులలో నర్సుల గురించి తరచుగా వినిపించే పదబంధం – "అమ్మ లాంటి అమ్మ ". అది వారి గురించి వాస్తవాన్ని ప్రతిబింబిస్తుంది నర్సులు సంరక్షణను మాత్రమే కాకుండా, సౌకర్యమూ అందిస్తారన్నారు. వారి తోడ్పాటు క్లినికల్ గా మాత్రమే కాదు భావోద్వేగమైనది కూడా అని ప్రతి రోజూ వారు నిర్వర్తించే బాధ్యత నర్సింగ్‌ను రోగి సంరక్షణకు చుక్కానిగా చేస్తుందన్నారు. ఒత్తిడిలో ఉన్న సిబ్బంది 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 4.5 మిలియన్ల మంది నర్సుల కొరత ఏర్పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసిందన్నారు. ఈ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాల్సి ఉందన్నారు. రోగుల నుంచి వస్తోన్న డిమాండ్ మరియు నర్సింగ్ సామర్థ్యం మధ్య అంతరం పెరుగుతోందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రులు మరియు గ్రామీణ ప్రాంతాలలో ఇది మరింత ఎక్కువగా కనిపిస్తోందని, దీని ఫలితంగా వార్డులు రద్దీగా కనబడటంతో పాటుగా అర్థవంతమైన రీతిలో రోగితో జరిపే సంభాషణ పరంగా పరిమిత సమయం మాత్రమే కలుగుతుందన్నారు. అయినప్పటికీ, ఈ వృత్తి అచంచలమైన విధి భావనతో ప్రజలను ఆకర్షిస్తుంది. కానీ సద్భావన మాత్రమే శ్రామిక శక్తిని నిలబెట్టదు. దీనికి శిక్షణ, తగిన మద్దతు మరియు గుర్తింపు ద్వారా మద్దతు అవసరం ఉంది. మారుతున్న వాతావరణానికి సంసిద్ధత ఆధునిక ఆరోగ్య సంరక్షణ నర్సుల నుండి గతంలో కంటే ఎక్కువ ఆశిస్తుంది. వీరి విధులిప్పుడు ప్రత్యేక సంరక్షణ, డిజిటల్ ఆరోగ్య వ్యవస్థలు మరియు రోగి అనుకూలతలో విస్తరించి ఉన్నాయన్నారు. ఆ మార్పుకు సిద్ధం కావడానికి, క్రిటికల్ కేర్, ఆంకాలజీ లేదా హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఎక్కడైనా సరే నర్సులు వృద్ధి చెందడానికి నిర్మాణాత్మక మార్గాలు అవసరం అని, నిరంతర వృత్తిపరమైన విద్యకు అవకాశాలు ఇకపై ఐచ్ఛికం కాదుబీ ఇది అవసరం. సాంకేతికత కూడా ఈ సమీకరణంలో భాగం. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ వంటి సాధనాలు సామర్థ్యాన్ని సమర్థించగలవు, కానీ శిక్షణ మరియు సరైన మద్దతుతో పాటు ప్రవేశపెట్టినప్పుడు మాత్రమే. ప్రాథమిక స్థాయి నుంచి వ్యవస్థను బలోపేతం చేయడం అపోలో హాస్పిటల్స్ ఈ సవాలును గుర్తించి, దానిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుందన్నారు. దాని గ్లోబల్ వర్క్‌ఫోర్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ద్వారా, ఇది సిడ్నీ విశ్వవిద్యాలయం వంటి భాగస్వాముల సహకారంతో దేశీయ మరియు అంతర్జాతీయ విధుల కోసం నర్సులకు శిక్షణ ఇస్తోంది. సర్టిఫికేషన్ కార్యక్రమాలు, ఆచరణాత్మక అభ్యాసం మరియు ప్రభుత్వ భాగస్వామ్యాలు వంటి అన్నీ మరింత సమర్థవంతమైన, ఆత్మ విశ్వాసం కలిగిన నర్సింగ్ వర్క్‌ఫోర్స్‌ను నిర్మించడంలో భాగం చేస్తుందన్నారు. ఈ గుర్తింపు సరిపోదు నర్సులు పెద్దగా ఏమీ అడగరు, కానీ వ్యవస్థ వారిని ప్రశంసించటం కంటే ఎక్కువగా రుణపడి ఉంది. ఈ నర్సుల దినోత్సవం వేళ, వారి విలువను గుర్తించడం, వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వడం అనేది కలిసికట్టుగా సాగాలి. ఎందుకంటే బలమైన నర్సింగ్ వర్క్‌ఫోర్స్ అంటే , అందరికీ బలమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ. ఆరోగ్య సంరక్షణ పరిశ్రమ దాని నర్సింగ్ సిబ్బంది పై పెట్టుబడి పెట్టడానికి మరియు వారిని శక్తివంతం చేయడానికి కలిసి రావాలి – రోగి సంరక్షణలో వారే నిజమైన హీరోలు అని అపోలో నర్సింగ్ సూపరింటెండెంట్ రాఘు వేణి తెలిపారు.

## మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ఇద్దరు యువకుల అరెస్టు

**పాత గాజువాక, మే 12, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాలను విక్రయిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేశామని గాజువాక పోలీసులు తెలిపారు. ఆటోనగర్ ప్రాంతానికి చెందిన చింతలపూడి లావణ్య వెంకట సత్య కుమార్, కొండపల్లి తరుణ్ ఇద్దరు కలిసి బెంగళూరు నుంచి మత్తు పదార్థం ఎం డి ఎం ఏ 2.4 గ్రామస్ తీసుకొస్తుండగా టాస్కోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించి గాజువాక పోలీసులకు అప్పగించడంతో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించమని సీఐ పార్థసారథి తెలిపారు.

## 87వ వార్డులో ఘనంగా పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**- ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం**



**పాత గాజువాక, మే 12, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87 వార్డు లో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వార్డ్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికి ఒకరు కేక్ తినిపించుకున్నారు. అనంతరం పేదలకు చీరలు, ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే విజన్ ఉన్న లీడర్ పల్లా శ్రీనివాసరావు అని ఆయన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అధ్యక్షులు గా నియమించారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఉన్నత పదవులు ఎన్నో పొందాలని భగవంతుడు మంచి ఆరోగ్యం ఇచ్చి ఇలాంటి వేడుకలు ఎన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సెక్రటరీ సత్తిబాబు, సీనియర్ నాయకులు డీవీ. అప్పారావు, ప్రగడ దానయ్య, కె.శ్రీనివాస్ నాయుడు, ఆనంద్ కుమార్, మల్లా రాము, గెద్దాడ రాంబాబు, కనక సత్యం, దుగ్గపు రాజేంద్ర ప్రసాద్, జాన్ రమేష్, పోతల కృష్ణ, జోష్, ఏటియన్ మూర్తి, కళ్యాణ్ చక్రవర్తి, గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ప్రభుత్వ స్థలం కోరుతూ వినతి



**అనందపురం, మే 12, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం గంభీరం పంచాయతీలో బీసీ కాలనీ ఆర్టీవో ఆఫీస్ ఎదురుగా హైవే రోడ్డుపై భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా మీడియా కన్వీనర్ శివ దళాయి ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. శివ దళాయి మాట్లాడుతూ, "సమాజంలో అంబేద్కర్ గారి భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, ఈ విగ్రహం యువతలో స్ఫూర్తిని కలిగించేలా నిలుస్తుంది. అందుకే ఈ ప్రాంతంలోనే ప్రభుత్వ భూమిలో విగ్రహ ప్రతిష్టకు అనుమతి ఇవ్వాలి అని కోరారు.

## పేదలకు నిత్యావసరాల పంపిణీ

**- బొడ్డు నరసింహ పాత్రుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లా పుట్టినరోజు వేడుకలు**



**పాత గాజువాక, మే 12, మేజర్‌న్యూస్:** రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు జీవీఎంసీ 65 వ వార్డు కాకతీయ కూడలిలో కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పల్లాకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు నిత్యావసరాలు, చీరలు పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ సమర్ధవంతమైన నాయకత్వంతో అందరినీ కలుపుకుని వెళ్తున్న పల్లాకు తెదేపా అధిష్టానం రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు అప్పగించిందన్నారు. వార్డు అభివృద్ధిలో పల్లా మార్క్ స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలు జగదీష్, శివంగి నాగేశ్వరరావు, కర్రి కృష్ణ, బేడాడ చిన్న, సిగటాపు సుజాత, కులపాక ప్రభావతి, మంగ, ఇళ్ల శివ, జయ, సంధ్య, పద్మ, భాస్కరరావు, నరసింగరావు, కాశీ, ఆనంద్, శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రుణాలకు దరఖాస్తు గడువు పెంచాలి

**- ఈ నెల 10వ తేదీతో ముగిసిన గడువు**

**- గడువు కన్నా ముందు నుంచే పని చేయని ఆన్‌లైన్ సేవలు**

**- దరఖాస్తు చేసుకోలేకపోయిన వేలాది మంది ఎస్సీలు**

**- ఆందోళన బాట పట్టేందుకు సమాయత్తమవుతున్న ఎస్సీ నేతలు**

**విశాఖపట్నం, మే 12, మేజర్‌న్యూస్:** ఎస్సీ రుణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అందించిన ఆన్ లైన్ సేవలు ఔత్సాహిక ఎస్సీలను తీవ్ర నిరాశ పరిచింది. వేలాది మంది దరఖాస్తు చేసుకునేందుకు వీలు లేకుండా పోయింది. ఎన్ని రోజులుగా తిరిగినా ఆన్‌లైన్ సేవలు మొరాయిస్తుండడంతో దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు. గత అయిదేళ్ల కాలంగా ఎస్సీ రుణాల పేరే ప్రభుత్వం ఎత్తలేదు. దీంతో ఔత్సాహిక వ్యాపారులంతా పెట్టుబడి లేక కుదేలయ్యారు. అయిదేళ్ల తర్వాత టీడీపీ ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఔత్సాహికులంతా పెద్ద ఎత్తున ఆశ పడి దరఖాస్తు చేసుకునేందుకు పోటీపడ్డారు. ఆన్‌లైన్ కేంద్రాలు, మీసేవ కేంద్రాలు కొద్ది రోజుల పాటు కిటకిటలాడాయి. అయితే ఈ నెల 10వ తేదీ గడువు విధించింది. ఈ లోగా దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ సేవలు మొరాయించింది. దీంతో ఆదిలోనే ఆగిపోయింది. అయితే ఓసీ, బీసీలకు మాత్రం ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆన్‌లైన్ సేవలు సజావుగా సాగాయి. కానీ ఎస్సీల విషయంలో కులం, డేట్ ఆఫ్ బర్త్ వద్దకు వచ్చే సరికి దరఖాస్తు తిరస్కరించబడేదని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు. దరఖాస్తు గడువు పెంచాలని అభ్యర్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. విశాఖ కేంద్రంగా పెద్ద ఎత్తున ఎస్సీ నిరుద్యోగులున్నారు. వీరంతా స్వయం ఉపాధి కోసం గత కొన్నేళ్లుగా ప్రభుత్వ సంక్షేమ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఎట్టకేలకు కూటమి సర్కారు ఇచ్చిన ప్రకటన ప్రకారం అయినా దరఖాస్తు చేసుకుందామని వేలాది మంది ఎస్సీలు ప్రయత్నించారు. కానీ ఆన్‌లైన్‌లో ఏం జరిగిందో కానీ ఒక్కరి దరఖాస్తు కూడా చేరకుండానే కంప్యూటర్ మొరాయించడం గమనార్హం. దీనిపై ఎస్సీ నేతలు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని దరఖాస్తు గడువు పెంచాలని కోరుతున్నారు. లేదంటే ఆందోళనలు సైతం చేయాలని ఎస్సీ నేతలు అంటున్నారు.

## పదో తరగతి సప్లిమెంటరీ హాల్ టికెట్లు విడుదల

**విశాఖపట్నం, మే 12, మేజర్‌న్యూస్:** పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల హాల్ టికెట్లు విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ హాల్ టికెట్లను బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ అనే వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని విద్యార్థులకు ప్రభుత్వం సూచించింది. విద్యార్థులు.. తమ వివరాలను ఎంటర్ చేస హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రకటించింది. అలాగే మన మిత్ర యాప్ ద్వారా వాట్సాప్‌లో సైతం ఈ హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చని వివరించింది. రెగ్యులర్, ఓపెన్ స్కూల్ విద్యార్థులు ఎవరైనా వీటి ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చని పేర్కొంది. పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. దాదాపు 6 వేల మంది పరీక్షలకు హాజరుకానున్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**అక్కయ్యపాలెం, మే 12, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి విష్ణుకుమార్ రాజు లబ్ధిదారులకు అందజేశారు. ఈ మేరకు సోమవారం నార్త్ ఎక్స్టెన్షన్ లో గల బిజెపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 48 వార్డులకు సంబంధించిన లబ్ధిదారులకు అందజేశారు. సుమారు 2,51,419 రూపాయల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరు అనారోగ్యం పాలైన హాస్పిటలకు సంబంధించిన ఒరిజినల్ బిల్స్ పెట్టాలని కోరారు. బీజేపీ నార్త్ కన్వీనర్ సురేష్ బాబు, బిజెపి టిడిపి జనసేన పార్టీ అధ్యక్షులు గొర్లె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలి

**- అర్జీలు వచ్చిన 24 గంటలలోపు విచారణ చేపట్టి పునరావృతం కాని విధంగా అధికారులు పరిష్కరించాలి**

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 208 విజ్ఞప్తులు**

**- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, మే 12, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులతో సమీక్ష సమావేశం. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ల్యాండ్ సర్వే, రెవెన్యూ శాఖ మరియు జీవీఎంసీలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లాలో రీ-ఓపెన్ అర్జీలు తరచుగా రావడం పట్ల అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు మండల కార్యాలయాలలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) కార్యక్రమంలో అర్జీదారులు వారి యొక్క అర్జీ వివరాలను తెలుసుకునేందుకు 1100 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి తమ ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవచ్చని, అదేవిధంగా ఏవైనా సందేహాలు ఉంటే అడగవచ్చని కలెక్టర్ తెలిపారు. 1100 కాల్ సెంటర్ ద్వారా కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 208 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 80 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 19, జీవీఎంసీ సంబంధించి 52 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 57 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.